www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 శనివారం

# వెలుతురు

రంగారెడ్డి। 3, ఫిబ్రవరి 2024 తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 255, పేజీలు: 12, వెల: రూ.5/-

## ప్రజావాణిలో ప్రత్యేక కౌంటర్లు

హైదరాబాద్, (వెలుతురు): కొన్ని విభాగాల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్య తెలిపారు. ప్రజావాణి కు మహిళలు, నిరుద్యోగులు, ఇళ్లు లేని వారి అధికంగా సంఖ్య లో క్యూ కడుతున్నారు. దీంతో వారి కోసం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చెయ్యాలని నోడల్ ఆఫీసర్ దివ్య



నిర్ణయించారు వచ్చే వారం నుంచి మరో 10 విభాగాలకు సంబంధించిన అధికారులతో ప్రత్యేక కౌంటర్ల ను ప్రజా వాణిలో ఏర్పాటు చేయబోతున్నామని దివ్య వెల్లడించారు. భూ కబ్జా, డబల్ బెడ్ రూం ఇళ్లు, గృహ హింస,తదితర సమస్యలకు సంబంధించి అధికంగా ఫిర్యాదులు వస్తుండటంతో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## మా ప్రభుత్వాన్ని కూల్చే దమ్ముందా..?

- ఎవడైనా పడగొడతామంటే చీరి చింతకు కడతాం
- పడగొడతామన్న వారిని పండబెట్టి తొక్కుతాం
- పడగొడతామన్న వారి పళ్లు రాలగొడతాం
- అలాంటి వాళ్లను ఊళ్లో యేపచెట్టుకు కట్టి కోదండం ఎక్కిస్తాం
- అలాంటి ఆలోచన వచ్చినోళ్లను ఊర్ల నుంచి తరిమి కొట్టాలి
- ఇంద్రవెల్లి సభ వేదికగా బిఆర్ఎస్ నేతలపై రేవంత్ నిప్పులు
- ఇచ్చిన హామీల మేరకు అమలుకు కట్టుబడి ఉన్నాం
- త్వరలోనే 500 కే గ్యాస్.. ప్రియాంక చేతుల మీదుగా ప్రారంభం
- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌నే గెలిపించాలని పిలుపు



ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 2 వెలుతురు: తమ ప్రభుత్వం రెండుమూడు నెలల్లో కూలిపోతుందని.. పగడొడతామన్నోళ్లను యాపచెట్టుకు కట్టి ఏలాడదీస్తామని, ప్రభుత్వాన్ని పడగొడతామన్న వారిపై సిఎం రేవంత్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పండబెట్టి తొక్కుతామని ఇంద్రవెల్లి తెలంగాణ పునర్నిర్మాణ సభలో హెచ్చరించారు. ఆరు నెలలే ప్రభుత్వం ఉంటుందంటున్న బీఆర్ఎస్ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. మూడు నెలలకో, ఆరు నెలలకో కేసీఆర్ సీఎం అవుతారని ఎవడైనా అంటే పళ్లు రాలగోడతామని హెచ్చరించారు. ఆ ఇంటి మీద పిట్టే ఈ ఇంటి మీద వాలితే కాల్చి పడేస్తామని బీఆర్ఎస్ జంపింగ్ జిలానీలను ఉద్దేశించి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇంద్రవెల్లి సభలో బీఆర్ఎస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. మూడు, ఆరు నెలల్లో ప్రభుత్వం పడిపోతుందంటూ ప్రచారం చేస్తున్నారని.. అలాంటి వాళ్లను ఊర్లలో వేప చెట్టుకు కట్టి కోదండం వేసి కొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలనే ఆలోచన వచ్చినోళ్లను గ్రామాల్లో తరిమి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఇది ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం.. ప్రజలు ఆశీర్వదించిన ప్రభుత్వం అని..

ప్రభుత్వాన్ని పడగొడతాం అంటూ ఎవరైనా మాట్లాడితే పళ్లు రాలకొట్టండని పిలుపునిచ్చారు. తెలంగాణలో త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో సత్తా చాటి.. ప్రజలు తమవైపే ఉన్నారని చాటుకోవడానికి బీఆర్ఎస్ భగీరథ ప్రయత్నాలు చేస్తోంది. ఇక కాంగ్రెస్ మాత్రం.. 'అసెంబ్లీ మాదే.. పార్లమెంట్ కూడా మాదే..' అని నిరూపించుకోవడానికి వ్యూహ రచన చేస్తోంది. ఇందులో భాగంగా.. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి నుంచి కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల శంఖారావం మోగించింది. పార్లమెంట్ నియోజకవర్గాల పర్యటనలో తొలి సభ ఇంద్రవెల్లి నుంచే రేవంత్ ప్రారంభించారు. పోరుగడ్డ ఆదిలాబాద్ నుంచి ప్రచార హోరు మొదలు పెట్టారు. ఇంద్రవెల్లి నుంచే పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని సిఎం రేవంత్ పూరించారు. ఈ సభావేదికగా.. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల

మిగతా.. 2లో

## మనం ఒక్కటిగానే ఉంటాం

- కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు మనం ఒక్కటే
- దేశాన్ని విచ్ఛిన్నం చేసేలా మాట్లాడితే సహించేది లేదు
- ప్రత్యేక దేశం డిమాండ్‌పై మల్లికార్జున్ ఖర్గే స్పష్టం
- జార్ఖండ్, ప్రత్యేక దేశంపై లోక్‌సభలో రగడ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 2 వెలుతురు: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. ప్రారంభమైన రెండ్రోజులు సాఫీగా సాగినా శుక్రవారం మాత్రం హాట్ హాట్‌గా నడిచాయి. బుధవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగంతో సభ ప్రారంభమైంది.. గురువారం మాత్రం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

మిగతా.. 2లో

## ఆటో డ్రైవర్ల సమస్యపై స్పందించాలి

- డ్రైవర్ సోదరులను ప్రభుత్వం ఆదుకోవాలి
- సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్,ఫిబ్రవరి2వెలుతురు: సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. ఆటో డ్రైవర్ల సమస్యపై తన లేఖలో ప్రస్తావించారు. ఆటో డ్రైవర్ సోదరులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని తెలిపారు.



ఆటోడ్రైవర్ల ఆత్మహత్యలకు వెంటనే అడ్డుకట్ట వేయాలని పేర్కొన్నారు. ఆటోలకు గిరాకీ లేకపోవడంతో కుటుంబాలను ఎలా పోషించుకోవాలో తెలియక ఇటీవలి కాలంలో ఏకంగా 15 మంది ఆటోడ్రైవర్లు రాష్ట్రవ్యాప్తంగా ఆత్మహత్యలు చేసుకున్నారంటే.. పరిస్థితి ఎంత చేజారిపోయిందో అర్థమైపోతోందన్నారు. ఆటోలు ఎక్కేవాళ్లు లేకపోవడంతో తమ కుటుంబం

మిగతా.. 2లో

## నాగోబాను దర్శించుకున్న సీఎం, మంత్రులు

- రేవంత్ తదితరులకు మెస్రం వంశీయుల స్వాగతం



ఆదిలాబాద్,ఫిబ్రవరి2 వెలుతురు: గిరిజనుల ఆరాధ్య దైవం నాగోబాను సీఎం రేవంత్ రెడ్డి దర్శించు కున్నారు. శుక్రవారం (మధ్యాహ్నం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ కు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. నాగోబా దర్శనానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి మెస్రం వంశీయులు ఘనంగా

మిగతా.. 2లో



## ఇందిరమ్మ పాలనలో మహిళా సంక్షేమం

- మహిళలు ఆత్మ గౌరవంతో బతకాలనేదే మా లక్ష్యం
- త్వరలో రూ. 500 సిలిండర్, 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ స్కీం అమలు
- మహిళా సంఘాల సభ్యులతో ముఖాముఖిలో సీఎం రేవంత్ రెడ్డి

ఆదిలాబాద్, ఫిబ్రవరి2 వెలుతురు: ఇందిరమ్మ పాలనలో మహిళా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రేవంత్ రెడ్డి

మిగతా.. 2లో




## భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది

- బీజేపీ హయాంలోనే దేశం ముందుకు వెళ్తుంది
- భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో ప్రధాని

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 2 వెలుతురు: ప్రధాని నరేంద్రమోడీ ఢిల్లీలో జరుగుతున్న భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2024ని సందర్శించి, భారతదేశంలో ఆటోమొబైల్ పరిశ్రమను ఉద్దేశించి మాట్లాడారు. ఈ ఈవెంట్‌ని నిర్వహించిన ఆటోమొబైల్ పరిశ్రమను ప్రధాని అభినందించారు. ఎక్స్‌పోని పలు స్టాల్స్ తనని ఆకట్టుకున్నాయని, అయితే తాను పూర్తిగా అన్ని స్టాల్స్‌ని చూడలేకపోయానని అన్నారు. తాను ఎప్పుడూ కార్ కొనలేదని, చివరకు సైకిల్ కూడా కొనలేదని ప్రధాని అన్నారు. భారత్ 2047లో 'విక్షిత్ భారత్' కావడానికి ముందుకెళ్తోందని, భారతదేశ ఆర్థిక వ్యవస్థ విస్తరిస్తోందని, మా ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని వెల్లడించారు. భారత దేశంలో ఆశలు, ఆకాంక్షలతో ఉన్న నియో మిడిల్ క్లాస్ ఏర్పడిందని చెప్పారు. భారతదేశంలో మధ్యతరగతి పరిధి కూడా పెరిగిందని, వారి ఆదాయం వేగంగా పెరుగుతోందని ప్రధాని వెల్లడించారు. 2014కి 10 ఏళ్ల ముందు దేశంలో సుమారు 12 కోట్ల వాహనాలు విక్రయించబడితే.. 2014 నుంచి 21 కోట్ల వాహనాలు అమ్ముడయ్యాయని, 10 ఏళ్ల క్రితం దేశంలో 2000 ఎలక్ట్రిక్ వాహనాలు ఉంటే, ప్రస్తుతం 12 లక్షల ఎలక్ట్రిక్ వాహానాలు అమ్ముడయ్యాయని, గత 10 ఏళ్లలో పాసింజర్ వాహనాల్లో 60 శాతం వృద్ధి నమోదైందని ప్రధాని అన్నారు. 2014లో, భారతదేశ మూలధన వ్యయం రూ. 2 లక్షల కోట్ల కంటే తక్కువగా ఉంది. నేడు 11 లక్షల కోట్లకు పెరిగిందని వెల్లడించారు.

మిగతా.. 2లో




## ఔటర్ చుట్టూ భూములపై విచారణ ఏదీ..?

- ఫిబ్రవరి1న గ్రూప్-1 నోటిఫికేషన్ ఏమైంది
- బీఆర్ఎస్ అవినీతిపై విచారణలో కాంగ్రెస్ వెనకడుగు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,ఫిబ్రవరి2వెలుతురు: గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, కేసీఆర్ మీద ఉన్న కోపంతోనే ప్రజలు కాంగ్రెస్ గెలిపించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. వాస్తవానికి ఇది బీఆర్ ఎస్ ఓటమి తప్ప కాంగ్రెస్ గెలుపు

మిగతా.. 2లో




## హైదరాబాద్‌కు మారిన జార్ఖండ్ రాజకీయం

- హైదరాబాద్‌కు ఎమ్మెల్యేల తరలింపు
- ప్రత్యేక విమానాల్లో బేగంపేట చేరుకున్న ఎమ్మెల్యేలు

హైదరాబాద్,ఫిబ్రవరి2 వెలుతురు: ఝార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ అరెస్టుతో రాజకీయాలు మారిపోయాయి. మనీ లాండరింగ్ కేసులో హేమంత్ సోరెన్ జైలుకు వెళ్లడంతో జేఎంఎం సీనియర్ నేత చంపై సోరెన్ ను శాసనసభా పక్షనేతగా ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. ఝార్ఖండ్ సీఎంగా చంపై సోరెన్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. అయితే రాష్ట్రంలో నెల కొన్న రాజకీయ అనిశ్చితి కారణంగా.. జేఎంఎం, కాంగ్రెస్ కూటమి ఎమ్మెల్యేలను హైదరాబాద్‌కు తరలించారు. అధికార కూటమికి సంబంధించిన ఎమ్మెల్యేలను రెండు ప్రత్యేక విమానాల్లో హైదరాబాద్‌కు

మిగతా.. 2లో

## కాంగ్రెస్ కనీసం 40 సీట్లు గెలుస్తుందా.?



- మీకు దమ్ముంటే వారణాసిలో బీజేపీని ఓడించండి
- కాంగ్రెస్‌కు బెంగాల్ సీఎం, టీఎంసీ చీఫ్ మమతా సవాల్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి2 వెలుతురు: బీజేపీని గద్దె దించాలని, ప్రధాని నరేంద్రమోడీకి అధికారాన్ని దూరం చేయాలని ప్రతిపక్షాలు అన్నీ కలిసి 'ఇండియా కూటమి'ని ఏర్పాటు చేశాయి. అయితే, ఇటీవల కాలంలో కూటమిలో విబేధాలు తారాస్థాయికి చేరినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కూటమి ఏర్పాట్లలో ముఖ్య భూమిక పోషించిన బీహార్ సీఎం నితీష్ కుమార్ మరోసారి ఎన్డీయే కూటమితో జతకట్టారు. ఇక బెంగాల్ సీఎం, టీఎంసీ చీఫ్ మమతా బెనర్జీ, ఆప్ పార్టీలు కాంగ్రెస్‌తో సీట్లను పంచుకోమని తెగేసి చెప్పాయి. ఇదిలా ఉంటే, తాజాగా బెంగాల్ సీఎం, టీఎంసీ అధినేత మమతా బెనర్జీ కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌తో పొత్తు విబేధాల తర్వాత ఆమె ఆ పార్టీపై మరింత ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ 40 సీట్లు అయినా గెలుచుకుంటుందా అనే

మిగతా.. 2లో



## ఆరు గ్యారెంటీలపై చేతులెత్తేసిన కాంగ్రెస్

- ఇచ్చిన హామీల కోసం కేంద్రంవైపు చూపు
- కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది కల్ల
- ప్రాంతీయ పార్టీలతోనే దేశానికి రక్ష
- మేడ్చెల్ కృతజ్ఞత సభలో బిఆర్ఎస్ నేత కెటిఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 2 వెలుతురు: కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తాశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేంద్రంలో తాము అధికారంలోకి వస్తేనే గ్యారంటీలను అమలు చేస్తామంటున్నారని విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు, గ్యారెంటీలు అమలు చేసేది లేదని చెప్పారు. ఆ పార్టీకి గతంలో వచ్చిన సీట్లు కూడా రావన్నారు. ఇండియా కూటమిలో ముఖ్యమైన పార్టీలు వెళ్లిపోయాయని తెలిపారు. ఘట్‌కేసర్‌లో నిర్వహించిన మేడ్చల్ నియోజకవర్గ విజయోత్సవ సభకు కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి చెక్ పెట్టాలన్నారు. కేంద్రంలో బీజేపీని అడ్డుకోగలిగేది ప్రాంతీయ పార్టీలేనని స్పష్టం చేశారు. 'కృష్ణా, గోదావరి జీవ నదులు. కృష్ణా నదిలో మన వాటాను కేంద్రం ఇంకా తేల్చలేదు. మన వాటా చెప్పకుండానే ఆ బోర్డుకు మన కృష్ణా జలాలను రేవంత్ రెడ్డి తాకట్టు పెట్టారు. అందుకే బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంటులో ఉండాలి. తెలంగాణ హక్కుల కోసం కొట్లాడేది

మిగతా.. 2లో

### తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం

## కృష్ణాబోర్డుకు ప్రాజెక్టుల అప్పగింత

- ప్రభుత్వ నిర్ణయంపై హరీష్ రావు ఆగ్రహం



సిద్దిపేట,ఫిబ్రవరి2 వెలుతురు: ప్రాజెక్టుల నిర్వహణను కృష్ణా బోర్డుకు అప్పగిస్తూ తీసుకున్న నిర్ణయంపై మాజీ మంత్రి హరీష్ రావు స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తి గందరగోళంలో ఉందని విమర్శించారు. ప్రాజెక్టుల స్వాధీనం అంశానికి సంబంధించి గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పలుమార్లు ప్రస్తావించిన అంశాలనే పేర్కొంటూ 27వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందని,ఇవాళ ప్రాజెక్టుల నిర్వహణను కృష్ణా బోర్డుకు అప్పగిస్తున్నట్లు రెండు రాష్ట్రాల ఇంజనీర్ ఇన్ చీఫ్‌లు మీడియా ముందు ప్రకటించారన్నారని హరీష్ రావు తెలిపారు. ఈ సమావేశంలో అంగీకారం ప్రామాణికమా అని హరీష్

మిగతా.. 2లో

# మా ప్రభుత్వాన్ని కూల్చే దమ్ముందా..?

మొదటిపేజీ తరువాయి..
అమలుకు ప్రకటనలు చేసారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ ..మూడు నెలల్లో భారాస అధినేత కేసీఆర్ సీఎం అవుతారని కొందరు అంటున్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే దమ్ము ఎవరికీ లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అన్ని వర్గాలను నట్టేట ముంచిన కేసీఆర్‌కు ముఖ్యమంత్రి పదవి కాదు కదా.. మంత్రి పదవి కూడా రాదన్నారు. ఆదిలాబాద్ జిల్లా నుంచి లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టింది. శుక్రవారం ఇంద్రవెల్లిలో ఏర్పాటు చేసిన 'తెలంగాణ పునర్నిర్మాణ సభ'లో రేవంత్‌రెడ్డి పాల్గొని సమర శంఖం పూరించారు. 'ఇంద్రవెల్లి మట్టికి గొప్పదనం ఉంది. ఇక్కడ వేసే ప్రతి అడుగులో పోరాట పటిమ ఉంది. చరిత్ర పుటలో పౌరుషం గురించి చర్చించాలంటే రాంజీగోండ్ గురించి ప్రస్తావించాలి. ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకున్నాం. అమరవీరుల స్తూపం సాక్షిగా కేసీఆర్ పాలనను అంతం చేశాం. ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకుంటాం. గూడేలకు రోడ్లు, నాగోబా ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభించాం. ఆదివాసీ ప్రాంతాన్ని అభివృద్ధి వైపు నడిపించే బాధ్యత తీసుకుంటామని అన్నారు. 1981లో కాంగ్రెస్ వాళ్లే ఇంద్రవెల్లిలో అడవి బిడ్డలను పొట్టనపెట్టుకున్నారని కొందరు విమర్శించారు. ఇంద్రవెల్లి దారుణంపై నేను ఆనాడే క్షమాపణ చెప్పాం. సీమాంధ్ర పాలకుల హయాంలో ఆ తప్పు జరిగింది. అప్పుడు జరిగిన తప్పులు సరిచేసేందుకే సోనియా తెలంగాణ ఇచ్చారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణను విధ్వంస రాష్ట్రంగా మార్చారు. భారాస ప్రభుత్వం రూ.7లక్షల కోట్లు అప్పు తెచ్చింది. కేసీఆర్ కుటుంబం కోసమే రాష్ట్రం వచ్చిందా? పదేళ్లలో ఏనాడైనా ఇంద్రవెల్లి అడవిబిడ్డల గురించి ఆలోచించారా? సమస్యల పరిష్కారం కోసం ప్రజాగాయకుడు గద్దర్ ప్రగతి భవన్‌కు వెళ్తే గేటు బయట నిలబెట్టారు. కేసీఆర్‌కు గద్దర్ ఉసురు తగిలింది. కోటి ఎకరాలకు నీళ్లిస్తామని చెప్పి రూ.వేలకోట్లు దోచుకున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కాలేదు.. అప్పుడే భారాస నేతలు శాపనార్థాలు పెడుతున్నారు. కేసీఆర్ పదేళ్లలో ఏమీ చేయలేదు.. మేము 2 నెలల్లో ఎలా చేయగలం? 15 రోజుల్లో 15 వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేసే బాధ్యత మంత్రివర్గం తీసుకుం టుందని హామీ ఇస్తున్నా. త్వరలో రూ.500 గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రియాంక గాంధీ ప్రారంభిస్తారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్నీ అమలు చేస్తాం. రాష్ట్రంలో 2లక్షల పోస్టులు భర్తీ చేసే బాధ్యత మాది. ఇప్పటికే 7వేల ఉద్యోగాలు ఇచ్చాం. తెలంగాణ ఎవరి చేతుల్లో భద్రంగా ఉంటుందో, ఎవరు అభివృద్ధి పథంలో నడిపిస్తారో ప్రజలు ఆలోచించాలి. ఈ దేశంలో ఉన్నది రెండే కూటములు.. ఒకటి ఎన్డీఏ, రెండోది ఇండియా కూటమి. భారాస ఎంపీలు గెలిస్తే మోదీ దగ్గర తాకట్టుపెట్టి కేసీఆర్ గులాంగిరి చేస్తారు. రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే ఆదిలాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలి' అని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.
లక్ష కోట్ల దోపిడీతో.. గాలికి కొట్టుకుపోయే కాళేశ్వరం ప్రాజెక్ట్ కాదని.. ఇది ప్రజా ప్రభుత్వం అని.. ప్రజల కోసం పని చేస్తున్న ప్రభుత్వం అన్నారు.. ప్రభుత్వం కూలిపోతుందని భ్రమల్లో, కలలో కేసీఆర్ ఉన్నారని.. కేసీఆర్ ఖాందాన్ మొత్తం వచ్చినా.. పండబెట్టి కొడతాం అంటూ హెచ్చరించారు. కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారని.. ఎవడైనా చెప్పాడంటే మూతి పళ్లు రాలకొడతాం అంటూ వార్నింగ్ ఇచ్చారు రేవంత్ రెడ్డి. కేసీఆర్ అక్రమ సంపాదనతో.. తన ఫాంహౌస్ కు సీఎం అవుతాడేమో కానీ.. కేసీఆర్ ఈ జన్మలో ఇక ముఖ్యమంత్రి కాడని.. కనీసం మంత్రి కూడా కాడన్నారాయన. ప్రజలకు కేసీఆర్ చేసిన పాపాలకు అనుభవించాల్సిందే అని.. అన్ని వర్గాలను నిట్టనిలువునా మోసం చేసి.. మళ్లీ సిగ్గు లేకుండా పదవి కావాలని కోరుకోవటం ఏంటని ప్రశ్నించారు.
తెలంగాణలో ఎంపీలను ఢిల్లీలోని మోదీకి తాకట్టు పెట్టాడంటూ చురకలు అంటించారు. కాంగ్రెస్ పార్టీ గాలి కూడా కేసీఆర్ ను తాకదన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందంటూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడిన రేవంత్ రెడ్డి.. అదే స్థాయిలో రెచ్చిపోయి వార్నింగ్ ఇచ్చారు.దేశంలో రెండే రెండు కూటములు ఉంటాయని.. ఒకటి మోడీ కూటమి అని, మరొకటి ఇండియా కూటమి అని రేవంత్ వ్యాఖ్యానించారు. కానీ తమ కూటమిలోకి మాత్రం కేసీఆర్‌ను రానివ్వమని తేల్చి చెప్పారు. బీజేపీకి గానీ, బీఆర్ఎస్ గానీ 6 నుంచి 7 ఎంపీ సీట్లు వస్తే రాష్ట్రాన్ని మళ్లీ మోడీకి అమ్ముకుంటారని రేవంత్ జోస్యం చెప్పారు. మోదీ ఎవరి ఖాతాలోనైనా 15 లక్షలు వేశారా అని రేవంత్ ప్రశ్నించారు.గత ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా వెనక్కు తగ్గలేదన్నారు. అడవి బిడ్డల ప్రాంతాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తామని చెప్పారు. ఇక్కడి నుంచే కేసీఆర్ ప్రభుత్వాన్ని దించేస్తామని సమర శంఖారావాన్ని పూరించామని చెప్పారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కొందరి చేతుల్లో బందీ అయిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆదివాసీల బిడ్డలను ఆదుకుంటామని తెలిపారు. ఆదివాసీలను ఆదుకునేందుకు గత ప్రభుత్వం ప్రయత్నించింది లేదన్నారు. తన కుటుంబానికి ఉద్యోగాలు తప్ప అమరవీరులను, ఈ రాష్ట్ర యువతను కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పట్టించుకోలేదన్నారు.ఈ తెలంగాణ రాష్ట్రం ఎవరి చేతుల్లో భద్రంగా ఉంటుందో ఇప్పటికైనా ఆలోచించమని రేవంత్ రెడ్డి కోరారు.
పదిహేను రోజుల్లో పదిహేను వేల కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడు వేల స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేశామని చెప్పారు. ఆదిలాబాద్‌ను దత్తత తీసుకుని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. హెలికాప్టర్ నుంచి చూస్తే ఎడారిలా కనిపిస్తుందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు కట్టే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించాలన్నారు.10 సంవత్సరాలుగా స్టాఫ్ నర్సు పోస్టులనే భర్తీ చేశారా. బిల్లా రంగాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా 15 రోజుల్లో 15 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేస్తాం. కవిత ఎంపీగా ఓడిపోతే ఎమ్మెల్సీని చేసినప్పుడు అశోక్ నగర్, ఆర్టీసీ క్రాస్ రోడ్డులో విద్యార్థులు గుర్తురాలేదా అని మండిపడ్డారు. త్వరలోనే లక్ష మంది మహిళలకు రూ. 500 కే గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ప్రారంభిస్తాం. ఇది ప్రజలకోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వం. గద్దర్ ఉసురుతగిలి పోయారు. 'దళిత గిరిజన దండోరా సభ'ను ఇక్కడే నిర్వహించుకున్నామని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క, కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ పాలనలో మహిళా సంక్షేమం

మొదటిపేజీ తరువాయి..
అన్నారు. మహిళలు ఆత్మ గౌరవంతో బతకాలనేదే మా ప్రభుత్వ ఉద్దేశ మని చెప్పారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం నిర్ణయాలు తీసుకోబో తున్నామని వివరించారు. త్వరలో రూ. 500 సిలిండర్, 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ స్కీ అమలు చేస్తామని చెప్పారు. మహిళా సంఘాలకు రూ. 60 కోట్ల బ్యాంక్ లింకేజ్ నిధులు కేటాయించారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు భూములు, ఇండ్లు దక్కాయని అన్నారు.ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్ దర్బార్ హాల్ లో మహిళా సంఘాల సభ్యులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సీఎం రేవంత్ రెడ్డితో మహిళల కష్టాలు, విజయాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు సీతక్క, కొండా సురేఖ, కోమటిరెడ్డి పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ స్కూల్ యూనిఫామ్‌లు కుట్టే ఆర్డర్లు మహిళా సంఘాలకు ఇస్తామన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. మహిళలకు ఉచిత బస్సు రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు చెప్తున్నారని మండిపడ్డారు. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తే బీఆర్ఎస్ నేతలకు కడుపునొప్పి ఎందుకని ప్రశ్నించారు. . అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి నాగోబాను దర్శించుకున్నారు. స్వయం సహాయక సంఘాలకు పూర్వ వైభవం తీసుకొస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. స్వయం సహాయక సంఘాలకు రూ.60కోట్ల విలువైన బ్యాంకు లింకేజీ చెక్కులను సీఎం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడారు... మహిళలకు అండగా నిలిచేందుకే ప్రభుత్వం.. ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిందని తెలిపారు. త్వరలోనే ప్రియాంక గాంధీని పిలిచి రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాన్ని లాంఛనంగా ప్రారంభిస్తామని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో బతకాలనేదే తమ ఆకాంక్ష అని చెప్పారు. త్వరలోనే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని అన్నారు. స్కూళ్లు, హాస్టల్ విద్యార్థుల యూనిఫామ్ కుట్టపని స్వయం సహాయక సంఘాలకే ఇచ్చేలా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అడ్డుకోవాలని కొందరు కుట్ర చేస్తున్నారని... అలాంటి వారు ఊర్లల్లోకి వస్తే తగిన బుద్ధి చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం మధ్యాహ్నం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ కు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. నాగోబా దర్శనానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి మెస్రం వంశీయులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక దర్బార్ లో పాల్గొన్నారు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు. నాగోబా జాతర నిర్వహణకు ఇప్పటికే నిధులు కేటాయించింది రాష్ట్ర ప్రభుత్వం. రూ. 6 కోట్లతో నాగోబా ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు సీఎం రేవంత్ రెడ్డి.
అనంతరం రూ. 5 కోట్లతో నిర్మించిన ఆలయ గోపురానికి ప్రారంభోత్సవం చేశారు. కాగా.. ఇంద్రవెల్లి స్మారక స్థూపం వద్ద సీఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. ఇంద్రవెల్లి అమరుల స్మృతి వనం అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. ఇంద్రవెల్లి జనసంద్రంగా మారింది. తెలంగాణ పునర్ నిర్మాణ సభకు ప్రజలు భారీగా తరలి వచ్చారు. ఆదిలాబాద్ - మంచిర్యాల రూట్‌లో కిలోమీటర్ల మేర వాహనాలు బారులు దీరాయి. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఔటర్ చుట్టూ భూములపై విచారణ ఏదీ..?

మొదటిపేజీ తరువాయి..
కాదని చెప్పారు. బీఆర్ఎస్ పోయి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏదో మార్పు వస్తుందని నేను అనుకోవడం లేదన్నారు. ఎన్నికల టైంలో రేవంత్ రెడ్డి గ్రామగ్రామాన తిరుగుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేల మీద ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విచారణ చేస్తాం అని చెప్పారు.. ఇప్పుడు డూప్ ఫైటింగ్ చేస్తున్నారని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హైదరాబాద్ రింగ్ రోడ్డు చుట్టూ జరిగిన భూలావాదేవీలపై విచారణ జరిపించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. అయితే కాంగ్రెస్ విచారణ చేస్తుందని తాను అనుకోవడం లేదని సందేహం వ్యక్తం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలను బీజేపీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు. ఎక్కడికి వెళ్లినా.. మోదీ మోదీ అని అంటున్నారని.. అత్యధిక స్థానాలు తెలంగాణ నుంచే గెలుస్తామని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దేశం కోసం గ్రామ స్థాయి నుంచి యువత , రైతులు, రైతు కూలీలు బీజేపీలో చేరాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం బీఆర్ఎస్ తో పని లేదు..
రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ కు ఓటు వేయాల్సిన అవసరం లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు.ప్రజలను మోసం చేయడంలో ఘనమైన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ మరోసారి తన నిజస్వరూపం బయటపడిందని కేంద్రం మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. గ్రూప్-1 పేరుతో తెలంగాణ యువతను మోసం చేసిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల వాగ్దానంలో భాగంగా.. ఫిబ్రవరి 1న నిరుద్యోగ యువతకోసం కోసం గ్రూప్-1 నోటిఫికేషన్ వేస్తామని.. అట్టహాసంగా వార్తాపత్రికల మొదటి పేజీలో కాంగ్రెస్ ప్రకటనలు ఇచ్చిందన్నారు.
మరి ఒకటో తేదీ గడచిపోయిందని, ఇది ఫిబ్రవరి నెలేనన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సమయం దాటిపోయింద ని చెప్పారు. గ్రూప్-1కు సంబంధించి ఇంతవరకైతే నోటిఫికేషన్ రాలేదని విమర్శించారు.హామీలు ఇచ్చి మోసం చేసే ఘనచరిత్ర కలిగిన.. కాంగ్రెస్ పార్టీ మరోసారి తన నిజ స్వరూపాన్ని బయటపెట్టింది. నమ్మి ఓటేసిన తెలంగాణ యువతను నిట్టనిలువునా మోసం చేసింది. యువతను మోసం చేసినట్లే.. ఇతర వాగ్దానాలనూ వ్యూహాత్మకంగా దాటవేసే ప్రయత్నం జరుగుతున్నదని కిషన్ రెడ్డి అన్నారు.

## తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం
# కృష్ణాబోర్డుకు ప్రాజెక్టుల అప్పగింత

మొదటిపేజీ తరువాయి..
ప్రశ్నించారు. ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా తప్పుదోవ పట్టిస్తోందని హరీష్ రావు తెలిపారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల ఆపరేషన్ కృష్ణా బోర్డుకు ఇక నుంచి చుక్క నీరు తీసుకోవాలన్నా కృష్ణా బోర్డు అనుమతి తప్పనిసరి అవుతుందని హరీష్ అన్నారు. వేసవిలో నీరు అవసరం పడినపుడు తాగునీటి కోసం నీరు తీసుకునే అధికారం రాష్ట్రానికి ఉంటుందా.? అని హరీష్ ప్రశ్నించారు. జలవిద్యుత్ హౌస్‌ల గురించి చర్చ లేదని చెప్తున్నారు కానీ, నీరు లేకుండా విద్యుత్ ఎలా వస్తుందన్నారు. బోర్డు అనుమతి లేకుండా విద్యుత్ ఉత్పత్తి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించిన హరీష్ రావు.. బోర్డు అనుమతి లేనిది రాష్ట్ర ఇంజనీర్లు, అధికారులు కనీసం ప్రాజెక్టుల వద్దకు వెళ్ళే పరిస్థితి ఉండదన్నారు. మార్పు అంటే ఇదేనా, తెలంగాణ ప్రయోజనాలు, హక్కులు కేంద్రం, ఏపీ చేతిలో పెట్టడమా? అంటూ హరీష్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ సీట్లు కట్టబెట్టిన పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం తో పాటు రాష్ట్ర ప్రజలకు ఇచ్చే బహుమానం ఇదేనా అని హరీష్ ప్రశ్నించారు. అందరితో చర్చిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇవాళ ఎలా అంగీకరించిందన్నారు. ఓ వైపు ప్రాజెక్టులు అప్పగించబోమని చెబుతూనే మరోవైపు సమావేశంలో అధికారులు అంగీకరించి వచ్చారు. ఈఎన్సీ కృష్ణా బోర్డు మీటింగ్ కు వెళ్లి ప్రాజెక్టుల నిర్వహణ బోర్డుకు అప్పగించేందుకు అంగీకరించి వచ్చారు. 2021లో కేంద్రం గెజిట్ ఇచ్చి ఒత్తిడి తీసుకొచ్చినా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులు ఇచ్చేందుకు అంగీకరించలేదని హరీష్ రావు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు నెలలు కూడా కాకముందే ప్రాజెక్టులు ఇచ్చేందుకు అంగీకరించారు? తెలంగాణ ప్రయోజనాలు కాపాడేది ఎవరో? దీంతోనే స్పష్టం అవుతోందన్నారు. తెలంగాణ ప్రజలు అన్ని విషయాలు అర్థం చేసుకోవాలని, రాజకీయాల కోసం కాకుండా.. రాష్ట్ర ప్రయోజ నాలు కాపాడుకోవాలని, ఈ విషయమై మేధావులు మౌనం వీడాలని హరీష్ అన్నారు.

## భారత్ మూడో అతిపెద్ద
# ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది

మొదటిపేజీ తరువాయి.. అటల్ టన్నెల్ నుంచి అటల్ సేతు వరకు అనేక ఇంజనీరింగ్ అద్భుతాలను, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నామని, సముద్రాలు, పర్వతాలను సవాల్ చేస్తున్నామని ప్రధాని అన్నారు. గత 10 ఏళ్లలో 75 కోట్ల విమానాశ్రయాలు నిర్మించబడ్డాయని, దాదాపుగా 4 లక్షల గ్రామీణ రోడ్లను నిర్మించామని వెల్లడించారు. ట్రక్కులు మరియు టాక్సీలు నడిపే డ్రైవర్లు మన సామాజిక మరియు ఆర్థిక వ్యవస్థలో అంతర్భాగం. తరచుగా ఈ డ్రైవర్లు గంటలు కొద్దీ నిరంతరంగా ట్రక్కులను నడుపుతారు, వారికి విశ్రాంతి తీసుకోవడానికి సమయం ఉండదు. వారి కోసం కేంద్ర ప్రభుత్వం కొత్త పథకాన్ని తీసుకురాబోతోందని, ఈ పథకం కింద అన్ని జాతీయ రహదారులపై డ్రైవర్ల కోసం కొత్త సౌకర్యాలతో, ఆధునిక భవనాలను నిర్మిస్తామని ప్రధాని చెప్పారు.

# కాంగ్రెస్ కనీసం 40 సీట్లు గెలుస్తుందా..?

మొదటిపేజీ తరువాయి..
సందేహాన్ని వ్యక్తం చేశారు. బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన బహిరంగ సభలో బెనర్జీ మాట్లాడుతూ.." కాంగ్రెస్ 300 సీట్లలో 40 సీట్లు గెలుస్తారో లేదో నాకు తెలియదు. ఎందుకు అంత అహంకారం.? మీరు బెంగాల్ వచ్చారు. మనం ఇండియా కూటమిలో ఉన్నాము, కనీసం నాకు చెప్పండి. మీకు దమ్ముంటే వారణాసిలో బీజేపీని ఓడించండి. మీరు గతంలో గెలిచిన చోట్ల ఓడిపోతారు." అని అన్నారు. ఉత్తర ప్రదేశ్‌లో ఒక్క స్థానం లేదు, రాజస్థాన్‌లో మీరు గెలవలేదు, వెళ్లి ఆ సీట్లు గెలవండి, మీకు ఎంత ధైర్యం ఉందో చూస్తాను, వారణాసి, అలహాబాద్‌లో గెలవాలని, మీకు ఎంత ధైర్యం ఉందో చూస్తాను అని ఆమె సవాల్ విసిరారు. మరోవైపు లోక్‌సభ ఎన్నికలు దగ్గర వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో రాజకీయం తీవ్ర కలకలం రేపుతుంది. ఇప్పటికే జార?ండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ అరెస్ట్ కాగా, బీహార్‌లో మహాకూటమి ప్రభుత్వం పోయి ఇప్పుడు అక్కడ ఎన్డీయే ప్రభుత్వం వచ్చింది. ఇక, ఢిల్లీలోనూ సీఎం అరవింద్ కేజ్రీవాల్, ఈడీ మధ్య వార్ నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర కొనసాగుతోంది. అలాగే, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇప్పుడు కోల్‌కతాలో నిరసన చేస్తారు.రాష్ట్ర బకాయిలను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసినందుకు నిరసనగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిరసన చేపట్టనున్నారు. ముఖ్యంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద కేంద్రం బకాయిలను నిలుపుదల చేసింది. దీంతో కేంద్ర సర్కార్ కు వ్యతిరేకంగా ఇవాళ మమతా బెనర్జీ ఆందోళనకు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాట్లాడుతూ.. రెడ్ రోడ్ ప్రాంతంలోని మైదానంలో మధ్యాహ్నం 1 గంటలకు నిరసన ప్రారంభమవుతుంది అని చెప్పుకొచ్చారు. మా పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ ఈ నిరసనకు నాయకత్వం వహిస్తారు.. అలాగే, ఇతర పార్టీ సీనియర్ నేతలు కూడా హాజరు కానున్నారు అని వెల్లడించారు. అయితే, అంతకుముందు తృణమూల్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీతో పాటు పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ఎంఎన్ఆర్ఈజీఏ కార్యకర్తల బృందంతో కలిసి న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర నిరసన ప్రదర్శన చేశారు. గత ఏడాది మార్చిలో మమతా బెనర్జీ నేతృత్వంలో ఇదే విధంగా రెండు రోజుల ధర్నా నిర్వహించారు. ఇక, పశ్చిమ బెంగాల్ లో బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 5 నుంచి ప్రారంభమవుతాయి.. అప్పటి వరకు ఈ నిరసన కొనసాగే అవకాశం ఉందని టీఎంసీ నేతలు తెలిపారు.

# ఆరు గ్యారెంటీలపై చేతులెత్తేసిన కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..
బీఆర్ఎస్ ఎంపీలే. మాయమాటలు చెప్పి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారు. 420 హామిలిచ్చిన రేవంత్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి. అప్పు తెచ్చుకోండి రూ.2 లక్షల వరకు మాఫీ చేస్తామన్నారు. ఇప్పుడ ఆ హామీ ఎటుపోయిందని అన్నారు. ఆడబిడ్డలకు నెలకు రూ.2500 ఇస్తామన్నారు. వాటికోసం కోటి 57 లక్షల మంది ఆడబిడ్డలు వేచి చూస్తున్నారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఆడబిడ్డలు జుట్లు పట్టుకుంటున్నారు. ఆరున్నర లక్షల మంది ఆటో డ్రైవర్లు రోడ్డునపడ్డారు. కడుపు కాలిన ఆటోడ్రైవర్ ప్రజాభవన్ ముందు ఆటో కాలబెట్టాడు. బీఆర్ఎస్‌ను పాతిపెడతానని రేవంత్ ప్రగల్భాలు పలుకు తున్నారు. రేవంత్ లాంటి బుడ్డర్ ఖాన్‌లను కేసీఆర్ ఎంతో మందని చూశారు. ఎంతో మంది తీస్మార్ ఖాన్‌లను మాయం చేసి తెలంగాణ తెచ్చారు. పార్టీ కార్యకర్తలు ఎవరికి అన్యాయం జరిగినా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరం వస్తాం. మన బాస్‌లు ఢిల్లీలోనో, గుజరాత్‌లోనో లేరు. లంకె బిందెల కోసం వెతికే వారు అధికారంలోకి వచ్చారు. సెక్రటేరియట్‌లో కంప్యూటర్లు, జీవోలు ఉంటాయి.. లంకె బిందెలు ఉండవు. లంకె బిందెల కోసం వెదికేది ఎవరో ప్రజలకు తెలుసు. ప్రతి హామీని నెరవేర్చే వరకు ప్రజల తరపున పోరాడుతాం. కాంగ్రెస్ ఇచ్చింది ఆరు గ్యారంటీలు కాదు.. 420 హామీలు. కాంగ్రెస్ అబద్ధాలపై అసెంబ్లీ వేదికగా ఎండగట్టినం. బీఆర్ఎస్ ఎంపీలుంటేనే పార్లమెంటులో మన వాణి వినిపిస్తరు. కేసీఆర్ సీఎం కాలేదని జనం బాధపడుతున్నరు' అని కేటీఆర్ అన్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మనం ఒక్కటిగానే ఉంటాం

మొదటిపేజీ తరువాయి..
బడ్జెట్ ప్రసంగంతో ప్రశాంతంగా ముగిసింది. శుక్రవారం మాత్రం ఉభయ సభలు ప్రారంభం కాగానే ఇండియా కూటమి సభ్యులు ఝార?ండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ అరెస్ట్ అంశాన్ని లేవనెత్తారు. దీంతో ఉభయ సభలు గందరగోళం చోటుచేసుకుంది.ఎంపీ డీకే సురేశ్ చేసిన ప్రత్యేక దేశం వ్యాఖ్యలను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఖండించారు. 'దేశాన్ని విచ్ఛిన్నం చేసేలా మాట్లాడే వారెవరైనా.. ఏ పార్టీకి చెందిన వారైనా సరే.. సహించేదీ లేదన్నారు మల్లికార్జున్ ఖర్గే. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు మనం ఒక్కటేనని, మనం ఒక్కటిగానే ఉంటామని స్పష్టం చేశారు. డికె సురేష్ ప్రత్యేక దేశం డిమాండ్‌పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శుక్రవారం రాజ్యసభలో ప్రకటన చేశారు. డీకే సురేశ్ వ్యాఖ్యలపై భారతీ జనతా పార్టీ ఎంపీలు తీవ్రస్థాయిలో అభ్యంతరం చెప్పారు. కాంగ్రెస్ నాయకులు క్షమాపణలు చెప్పాలని బీజేపీ డిమాండ్ చేసింది. %ణఖ% సురేష్ భారత రాజ్యాంగంపై దాడి అని, దేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను అవమానించేలా మాట్లాడారని, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి మండిపడ్డారు. తమ పార్టీ ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని లోక్‌సభ ఎథిక్స్ కమిటీకి సూచించాలని డిమాండ్ చేశారు జోషి. మరోవైపు బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యతో మాటల యుద్ధానికి దిగిన డీకే సురేష్ తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. ఈమేరకు తన %శ% హ్యాండిల్‌లో సమాధానం ఇచ్చారు. 'రాష్ట్రకవి కువెంపు, మన నాద గీతంలో, 'జయ భారత జననీయ తనుజాతే, జయ హే కర్ణాటక మాథే' అని పోస్ట్ చేశారు. కాంగ్రెస్ విభజన రాజకీయాలు చేస్తోందని ఆరోపిస్తూ, 'కాంగ్రెస్ పార్టీకి 'విభజించు - పాలించు' చరిత్ర ఉందని ఆరోపించారు. దాని ఎంపీ డీకే సురేష్ ఇప్పుడు ఉత్తర - దక్షిణాదిని విభజించాలని కోరుతూ మళ్లీ ట్రిక్ ప్లే చేస్తున్నారు' అని బిజెపి ఎంపి విమర్శించారు. యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటి కంటే ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో పన్నుల విభజన చాలా ఎక్కువైందని ఆయన అన్నారు. '2009-14 నుండి %ఖూా%-2 సమయంలో కర్ణాటకకు పన్నుల పంపిణీ రూ. 53,396 కోట్లుగా ఉండగా, 2014-19లో నరేంద్ర మోదీ ప్రభుత్వ హయాంలో రూ.1.35 లక్షల కోట్లు దాటింది' అని సూర్య పేర్కొన్నారు. కాగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌పై విపక్షాలు అసహనం వ్యక్తం చేశాయి. సామాన్యులకు ఊరటనిచ్చే అంశం బడ్జెట్‌లో లేదని విమర్శించారు. అయితే, కర్ణాటక కాంగ్రెస్ నేత, లోక్‌సభ ఎంపీ డీకే సురేశ్ దక్షిణ భారతాన్ని ప్రత్యేక దేశంగా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ సోదరుడు డీకే సురేశ్ పార్లమెంటు వేదికగా చేసి ప్రకటన దేశవ్యాప్తంగా పెద్ద దుమారమే రేగుతోంది. మధ్యంతర బడ్జెట్‌పై బెంగళూరుకు చెందిన కాంగ్రెస్ ఎంపీ డీకే సురేష్ మాట్లాడుతూ.. ఇది ఎన్నికల బడ్జెట్ అని అన్నారు. పథకాలకు కొన్ని సంస్కృత పేర్లు, హిందీ పేర్లు ప్రవేశపెట్టారన్నారు. కేంద్రం దక్షిణ భారత రాష్ట్రాలకు జీఎస్టీ, ప్రత్యక్ష పన్నుల్లో వాటా ఇవ్వడం లేదని ఆరోపించారు. దక్షిణ భారత రాష్ట్రాలు అన్యాయానికి గురవుతున్నాయని, దక్షిణాది రాష్ట్రాల నుంచి వసూలు చేసిన సొమ్మును ఉత్తర భారత రాష్ట్రాలకు ఇస్తున్నారని మండిపడ్డారు. ఇది ఇలాగే కొనసాగితే ప్రత్యేక దేశం కోసం డిమాండ్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు డీకే సురేశ్. కేంద్రం రాష్ట్రాల నుంచి రూ.4 లక్షల కోట్లకు పైగా వసూలు చేస్తోందని, దానికి ప్రతిఫలంగా అందుతున్నదీ స్వల్పం అన్నారు. దీన్ని సరిదిద్దుకోకుంటే దక్షిణాది రాష్ట్రాలన్నీ ప్రత్యేక దేశాన్ని డిమాండ్ చేస్తూ గళం విప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.

# ఆటో డ్రైవర్ల సమస్యపై స్పందించాలి

మొదటిపేజీ తరువాయి..
గడవని పరిస్థితిని వారు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 15 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నా స్పందించరా ? అని ప్రశ్నించారు. గురువారం ఒక గిరిజన ఆటోడ్రైవర్ సోదరుడు ఏకంగా బేగంపేటలోని ప్రజాభవన్ ముందు తనకు ఇంతకాలం బువ్వపెట్టిన ఆటోను చేతులారా తగలబెట్టుకున్న సంఘటన చూసి రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి గుండె బరువెక్కిందన్నారు. ఉపాధి లేక ప్రజాభవన్ ముందే ఆటోను తగలబెట్టుకున్నా కనికరించరా? అని మండిపడ్డారు. అన్నం పెట్టిన ఆటో ఆకలి మంటల్లో కాలిపోయిన ఉదంతాన్ని చూసిన తరు వాతైనా.. పరిస్థితి తీవ్రతను రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకోవాలని, రాష్ట్రంలోని 6.50 లక్షల మంది ఆటోడ్రైవర్ల పక్షాన కోరుతున్నానని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఉన్న ఆరున్నర లక్షల మంది డ్రైవర్లకు ప్రతి నెలా 10 వేల చొప్పున ప్రభుత్వం ఆర్థికసాయం అందించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని లేఖలో పేర్కొ న్నారు. 15 మంది ఆటోడ్రైవర్ల ఆత్మహత్యలకు కారణమైన ప్రభుత్వం వెంటనే వారి కుటుంబాలను ఆదుకునేందుకు ఒక్కో కుటుం బానికి 10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరుతున్నా మన్నారు.

# నాగోబాను దర్శించుకున్న సీఎం, మంత్రులు

మొదటిపేజీ తరువాయి..
స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక దర్బార్‌లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పాల్గొన్నారు. నాగోబా జాతర నిర్వహణకు ఇప్పటికే నిధులు కేటాయించింది రాష్ట్ర ప్రభుత్వం. రూ. 6 కోట్లతో నాగోబా ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు సీఎం రేవంత్ రెడ్డి. అనంతరం రూ. 5 కోట్లతో నిర్మించిన ఆలయ గోపురానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ ఏడాది నాగోబా జాతర ఫిబ్రవరి 9న ప్రారంభం అవుతుంది. పుష్యమాస పౌర్ణమి నుంచి జాతర సందడి మొదలవుతుంది. ప్రతి యేటా పుష్యమాస అమావాస్య అర్థరాత్రి నాగదేవతకు పవిత్ర గోదావరి నదీ జలాభిషేకతంతో జాతర ప్రారంభం అవుతుంది. మెస్రం వంశీయులు కేస్లాపూర్ నుంచి కలమడుగు వరకు పాదయాత్రగా వెళ్లి గోదావరి నీళ్లు తీసుకొచ్చి నాగదేవతకు అభిషేకం చేస్తారు. ఐదు రోజులు వైభవంగా జరిగే ఈ జాతరలో మూడో రోజు నిర్వహించే దర్బార్ చాలా ప్రత్యేకమైనది.

## హైదరాబాద్‌కు మారిన
# జార్ఖండ్ రాజకీయం

మొదటిపేజీ తరువాయి..
తరలించారు. నగరంలోని బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఝార్ఖండ్ ఎమ్మెల్యేలకు తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేతలు స్వాగతం పలికారు. ఎయిర్ పోర్ట్ నుంచి ఝార్ఖండ్ ఎమ్మెల్యేలను రిసార్ట్ కు తరలిస్తుంచారు. జార్ఖండ్ నూతన సీఎంగా చంపై సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. రాంచీలోని రాజ్ భవన్ లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆయనతో ప్రమాణం చేయించారు. 10 రోజుల్లోగా బల నిరూపణ చేసుకోవాలని గవర్నర్ గడువు ఇచ్చారు. చంపై సోరెన్‌తో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యే అలంగీర్ ఆలం, ఆర్జేడీ ఎమ్మెల్యే సత్యానంద్ భోక్తా కూడా మంత్రులుగా ప్రమాణం చేశారు. కాగా, భూ కుంభకోణంలో మనీ లాండరింగ్ ఆరోపణలతో హేమంత్ సోరెన్ సీఎం పదవికి రాజీనామా చేయడం తెలిసిందే. మరోవైపు హేమంత్ సోరెన్‌ను ఈడీ అధికారులు ఈ కేసుకు సంబంధించి ప్రశ్నిస్తున్నారు. హేమంత్ సోరెన్ రాజీనామాతో సంకీర్ణ కూటమి తమ శాసనసభపక్ష నేతగా చంపై సోరెన్ ను ఎన్నుకుంది. దాంతో హేమంత్ సోరెన్ కుటుంబసభ్యులకు సీఎం కుర్చీ దక్కలేదు. సీనియర్ నేత, ఝార్ఖండ్ టైగర్ గా పేరుగాంచిన చంపై సోరెన్ సీఎంగా ప్రమాణం స్వీకారం చేశాక మాట్లాడుతూ.. ఎప్పటికీ హేమంత్ సోరెన్ తమ నాయకుడు అని స్పష్టం చేశారు. ఆయన ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని, ఆయన అడుగుజాడల్లో నడుచుకుంటా మన్నారు. హేమంత్ సోరెన్ కు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని చెప్పారు. రాజకీయ పరిణామాలతో ఆపరేషన్ ఝార్ఖండ్ బాధ్యతలను మంత్రి పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ కు టీపీసీసీ అప్పగించింది. అధిష్టానం ఆదేశాలతో కాంగ్రెస్ నేతలు ఝార్ఖండ్ ఎమ్మెల్యేలను హైదరాబాద్‌కు రప్పించారు.



## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్

**జహీరాబాద్, 02 ఫిబ్రవరి, వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరసంగం మండల కేంద్రంలో మాజీ శాసనసభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ ఆధ్వర్యంలో మ్యాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు కార్యక్రమంలో మాజీ మంత్రి జహీరాబాద్ చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ చంద్రశేఖర్ పాల్గొని వైద్య సేవలను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.గిరిజాషెట్కార్ వివిధ మండలలా అధ్య క్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి సహకరించాలి

### గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి మోహన్ మురళి


**జహీరాబాద్, 02 ఫిబ్రవరి, వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం మొగుడంపల్లీ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారికంగా నియామకమై మోహన్ మురళి డిప్యూటీ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుక్రవారం గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లేష్ గౌడ్



సన్మానించి పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మోహన్ మురళి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అందరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లేష్ గౌడ్, ఆంగన్ వాడి టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ భేష్

### బీజేపీ మండల ఉపాధ్యక్షులు ముక్క అనిల్



**నంగునూర్ మండలం వెలుతురు జనవరి02:**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆత్మ నిర్బర బడ్జెట్ అని బీజేపీ మండల ఉపాధ్యక్షులు ముక్క అనిల్ అన్నారు శుక్రవారం నంగునూర్ లో ముక్క అనిల్ మీడియా తో మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ గురువారం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ దేశంలోని ప్రజలందరినీ సంతోషపరచిందని బడ్జెట్ లో మహిళలకు రెతులకు పెద్దపిట వేసిందని అనవసరమైన ఉచితాలు పక్కకు పెట్టి ప్రజలు ఆర్థిక పరివృష్టి పొందటానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు.

### ఉపసర్పంచ్ పదవికి మాత్రమే విరమణ

## ప్రజాసేవకు కాదు

### - గుండేళ్ళ లత లింగం యాదవ్



**నంగునూర్ మండలం వెలుతురు ఫిబ్రవరి02:**
ఐదేళ్ల కాలం ముంద్రాయి గ్రామానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహాయ సహకారం అందించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కి ధన్యవాదాలు తెలిపారు ఐదెళ్ళ పాటు ప్రజానీకానికి సేవచేసే అదృష్టాన్ని కల్పించిన ముంద్రాయి ప్రజలకు శిరస్సు వంచి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు నాతో పాటు పదవీ విరమణ చేస్తున్న సహచర వార్డు సభ్యులకు సర్పంచ్‌కి కృతజ్ఞతాభివందనాలు తెలియ జేశారు. కెసిఆర్ నాయకత్వంలో గ్రామాల్లో నర్సరీలు పల్లె ప్రకృతివనాలు వైకుంఠ ధామాలు నెలకొల్పడంలో దేశానికి ఆదర్శంగా నిలవడం సంతోషకరం ఎల్లప్పుడు ప్రజా శ్రేయస్సు కు మందుంట అని తెలిపారు.

## సింగారం గ్రామ సర్పంచ్ గుర్రాల పరమేష్‌కు సన్మానం చేసిన మునుగోడు ఎంపీడీఓ

**మునుగోడు వెలుతురు ఫిబ్రవరి 02:**
తేది 02-02-2024 శుక్రవారం రోజు వరకు సింగారం గ్రామ సర్పంచిగా 5 సంగాలు పూర్తి చేసుకున్న గుర్రాల పరమేష్ కు మునుగోడు ఎంపీడీఓ ఆఫీసు లో సన్మానము చేయనైయింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎంపీపీ కర్నాటి స్వామి, ఎంపీడీఓ బాస్కర్, ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఎంపీవో కే. సుమలత, సింగారం గ్రామా కార్యదర్శి వై. వేణు, మండలంలోని సర్పంచలందరికి ఎంపీడీఓ ఆఫీస్ లో సన్మానము చేసిన్నారు.



# ప్రభుత్వాలను కూల్చే చరిత్ర కాంగ్రెస్‌దే....

## మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి - నమ్మించి అధికారంలోకి వచ్చారు : ఎంపీ బండి సంజయ్ కుమార్

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 02:**
బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ శుక్రవారం రోజున పార్టీ రాష్ట్ర కార్యాలయం ఆవరణలో మీడియాతో మాట్లాడారు. సీఎం గారూ కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల మేనిఫెస్టో భగవద్గీత, ఖురాన్, బైబిల్ వంటిదని మీరే అన్నారు. అందులో ఉన్న ప్రతి హామీని ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తామని ఎన్నికల్లో మీరు, మీ పార్టీ నేతలు వందల సార్లు చెప్పి ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చారు..

సీఎం అయ్యాక మీరు మాట తప్పుతున్నారు. అందుకు సాక్ష్యం మీ మేనిఫెస్టోనే. ఇదిగో మీరే చూడండి (మేనిఫెస్టో కాపీని చూపిస్తూ) అధికారంలోకి రాగానే 2024 ఫిబ్రవరి 1వ తేదీన గ్రూప్ -1 నియామకాలను చేపడతామని హామీ ఇచ్చారు. అందులో డిప్యూటీ కలెక్టర్, డీఎస్పీ, కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్లు మొదలుకుని 24 రకాల పోస్టులను భర్తీ చేస్తామని పేర్కొన్నారు. ఇయాళ ఫిబ్రవరి 2. కానీ ఇప్పటి వరకు ఆ ఊసే లేదు.. కనీసం నోటిఫికేషన్ కూడా వేయలేదు. మీరు పవిత్రంగా భావించే భగవద్గీత, ఖురాన్, బైబిల్ వంటి మేనిఫెస్టోను మీరే అమలు చేయకుంటే ఎట్లా సీఎం గారు? పవిత్ర గ్రంథమంటే మీకు అంత చులకనా? ఎలక్షన్ వరకే మేనిఫెస్టో మీకు పవిత్ర గ్రంథమా? ఎన్నికలయ్యాక అది మీ ద్రుష్టిలో చిత్తు కాగితమా?

ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మంది నిరుద్యోగులు పదేళ్లుగా ఉద్యోగాల్లేక అల్లాడుతున్నరు. వెంటనే గ్రూప్-1 నియామకాలకు నోటిఫకేషన్ చేపట్టాలి. అట్లాగే మీ మేనిఫెస్టోలోనే ఏప్రిల్ 1 నాటికి గ్రూప్ -2 నోటిఫికేషన్ ను విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల సంవత్సరంలో ఉన్నాం.. ఎప్పుడైనా ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశముంది. మార్చి, ఏప్రిల్ లో ఎన్నికలుండే అవకాశముంది. కాబట్టి గ్రూప్ -1 తోపాటు గ్రూప్ -2 నియమకాలకు కూడా వెంటనే నోటిఫికేషన్ ను విడుదల చేయాలి.

అట్లాగే వంద రోజుల్లో 6 గ్యారంటీ హామీలను అమలు చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చి రెండు నెలలైంది. ఎప్పుడైనా ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశముంది. ఏప్రిల్ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండే అవకాశముంది. కాబట్టి 6 హామీలను కూడా తక్షణమే అమలు చేయాలి. అందుకు సంబంధించి నిధులను పూర్తిగా సమీకరించుకోవాలి. యాసంగి సీజన్ మొదలై రెండు నెలలైంది. ఇప్పటి దాకా రైతు బంధు వేయలేదు. ఎకరాకు 15 వేల రూపాయలు వేస్తామన్నారు. రైతులు అల్లాడుతున్నారు%రా% దయచేసి రైతు బంధు డబ్బులను వెంటనే జమ చేయాలని



కోరుతున్నా...

ఆర్టీసీ మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చాలా మంచి స్కీం అయినప్పటికీ దానివల్ల ఆటో డ్రైవర్లు గిరాకీ లేక అల్లాడు తున్నరు.. నిన్ననే ప్రగతి భవన్ గిరాకీ లేక ఇల్లు గడవక ఉన్న ఆటోను ఓ ఆటో డ్రైవర్ తగలబెట్టడం బాధాకరం. ఆటో డ్రైవర్ల ఆర్థిక పరిస్థితి మీకు తెలియంది కాదు.. రెక్కాడితే డొక్కాడని బతుకులు. వాళ్లను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తక్షణమే వాళ్లకు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా.

6 గ్యారంటీ హామీలను అమలు చేయని కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలి?


ఈ దేశానికి, ప్రజలకు గ్యారంటీ మోదీ మాత్రమే. ఇచ్చిన మాట ప్రకారం 370 ఆర్టికల్ రద్దు చేశారు. రామ మందిరం నిర్మించారు...పేదలకు ఇల్లు కట్టించారు. 80 కోట్ల మందికి ఉచిత బియ్యం అందించారు.

ప్రభుత్వాలను కూల్చే చరిత్ర కాంగ్రెస్‌దే.... రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి దినదిన గండం. ఎప్పుడు ఏమవుతుందో అర్థం కాని స్థితిలో కాంగ్రెస్ నేతలు వున్నారు

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

### - తపస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య

**భువనగిరి వెలుతురు ఫిబ్రవరి 02:**
భువనగిరి పట్టణం వివేకానంద నిలయంలో శుక్రవారం తపస్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తపస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీ తెల్కలపల్లి పెంటయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో 317 సమస్య పరిష్కారానికి తపస్ ఎల్లప్పుడు ముందుంటుందని, సిపియస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పీఈటీల, పండిట్ల సమస్య పరిష్కరించాలని, పదోన్నతులకు టెట్ సంబంధించిన విషయమై ఉపాధ్యాయులకు నష్టం జరగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలని, బదిలీలకు సంబంధించిన కేసులకు ప్రభుత్వం త్వరితగతిన పరిష్కారం చూపాలని, ప్రభుత్వ పాఠశాల మౌలిక వసతులు కల్పించాలని స్కావెంజర్లను నియమించాలని అన్నారు. పెండింగ్ బకాయిలు మరియు డిఎ లు చెల్లించాలని, ప్రభుత్వ




పాఠశాలలో పారిశుధ్య కార్మికులను నియమించాలని , విద్యుత్ చార్జీలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేపాక ఉమా, కొమిరెల్లి భాస్కర్ రెడ్డి రాష్ట్ర బాధ్యులు. సి వి శ్రీనివాస్, కొత్తకొండ శ్రీధర్ తపస్ జిల్లా బాధ్యులు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్‌పై


# అవిశ్వాస తీర్మానం నెగ్గిన కాంగ్రెస్

**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 02:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసం నెగ్గింది. టిఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్మన్ రూబీ నా బేగం పై అవిశ్వాసం పెట్టిన కాంగ్రెస్ కౌన్సిలర్లు శుక్రవారం నాడు నారాయణఖేడ్ ఆర్ డి ఓ వెంకటేశం ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి. కాంగ్రెస్ పార్టీ 11 మంది కౌన్సిలర్లు ఇద్దరు ఎక్స్ అఫీషియో సభ్యులతో కలిసి మొత్తం 13 మంది సభ్యులు సమావేశం నిర్వహించి అవిశ్వాసం నెగ్గడం జరిగింది ఈ సందర్భంగా ఈ సందర్భంగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి. తెలంగాణ శాసనమండలి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాజీ ఎంపీ సురేష్ షెట్కార్. మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేసి తీరుతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి. నారాయణఖేడ్ మాజీ సర్పంచ్ అప్పారావు షెట్కార్. నారాయణఖేడ్ మున్సిపల్ కౌన్సిలర్లు ఆనంద్ స్వరూప్ షెట్కార్ .





దారం శంకర్ సెట్ . వివేకానంద. మాజీ ద్. రామకృష్ణ. నర్సింలు రాజేష్ చౌహాన్. సద్దాం. హనుమాన్లు. ఈ అవిశ్వాస తీర్మానం సందర్భంగా నారాయణఖేడ్ డిఎస్పి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించడం జరిగింది. నారాయణఖేడ్ మున్సిపల్‌పై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం జరిగింది.



# సంపాదకీయం..

## అభివృద్ధి అన్నది..ఓ అందమైన అబద్ధం!

గతంలో భారత్ వెలిగి పోతోతందంటూ బిజెపి నేతృత్వంలోని అటల్ ప్రధానిగా ఎన్‌డిఎ ప్రభుత్వం ఊదర గొట్టింది. ఆ తరవాత ఎన్నికల్లో బిజెపి ఓటమి పాలయ్యింది. తరవాత పదేళ్ల పాటు యూపిఎ పాలన అంతా కుంభకోణాలమయంగా మారింది. వారూ ఓటమి చెందారు. తరవాత 2014లో మరోమారు బిజెపి అధికారం లోకి వచ్చింది. ఇప్పుడు పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావిగానే గుర్తించాలి. భారత్ వెలిగిపోలేదు..దేశం అభివృద్ధిలో ముందుకు సాగడం లేదు. సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నామన్న మాటలన్నీ డొల్లగా చూడాల్సిందే. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని నిర్మలా సీతారామన్ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజస్ట్రేషన్‌కు ఓ పది లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉండేదని,కానీ, మేం దాన్ని అమలు చేసి చూపుతున్నాం.

సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. పీఎం ఫసల్ బీమా యోజన కింద నాలుగు కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోందని బడ్జెట్‌లో చెప్పారు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతున్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధం లోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించడం జరిగిందన్న విషయంలో అబద్ధాలను అందంగా చెప్పారు. 2014కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొందన్న ఆర్థిక మంత్రి.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని చెప్పడం మోసం చేయడం తప్ప మరోటి కాదు. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్‌లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి.

# పెరుగుతున్న పోషకాహార లోపం

ఆధునిక ప్రపంచం వివిధ రంగాల్లో శరవేగంగా ప్రగతి పథంలో దూసుకుపోతోంది. ఒకవైపు అంతరిక్ష ప్రయోగాలు విజయవంతంగా సాగుతున్నా, మరోవైపు ఆకలి కేకలు వినిపిస్తూనే ఉన్నాయి. జనాభాలో చాలా మంది తగిన పోషకాహారానికి నోచుకోలేకపోతున్నారు. కొందరు అర్ధాకలితో అలమటిస్తున్నారు. ఇప్పటికీ అక్కడక్కడా ఆకలి చావులు నమోదవుతూనే ఉన్నాయి. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం రోజుకు 1.25 డాలర్లు (సుమారు రూ.89) లేదా అంతకంటే తక్కువ మొత్తం సంపాదన ఉన్నవారిని పేదలుగా పరిగణిస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచ జనాభా దాదాపు 750 కోట్లకు పైగా ఉంటే, సుమారు 140 కోట్ల మంది రోజుకు కనీసం రూ.89 సంపాదనైనా లేని పేదరికంలో మగ్గుతున్నారని ప్రపంచ బ్యాంకు చెబుతోంది. వీరిలో ఎక్కువ మంది అభివృద్ధి చెందుతున్న దేశాలు, వెనుకబడిన దేశాల్లోనే ఉన్నారు. పేదరికంలో మగ్గుతున్న వారిలో అత్యధికులు అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని సన్నకారు రైతులేనని కూడా ప్రపంచబ్యాంకు లెక్కలు చెబుతున్నాయి.

ఇక ఉద్యోగాల్లోని అస్థిర పరిస్థితుల వల్ల అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం చాలా మంది ఆకలితో అలమటిస్తున్నారు. ఆహార ధాన్యాలను భవిష్యత్తు అవసరాల కోసం నిల్వ చేసుకునేందుకు తగిన సౌకర్యాలు లేకపోవడం వల్ల చాలా దేశాల్లో దాదాపు 40% మేరకు తిండి గింజలు వినియోగానికి పనికి రాకుండా నాశనమైపోతున్నాయి. ఈ పరిస్థితి ఆకలి సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. యుద్ధ పరిస్థితులు, సంఘర్షణలతో అతలాకుతలమవుతున్న దేశాల్లోనూ జనం ఆకలితో అలమటిస్తున్నారు. మరోవైపు మార్కెట్లలో అస్థిరతల వల్ల ఆహార ధాన్యాలు, ప్రధానమైన పంటల ధరలు ఒక్కోసారి విపరీతంగా పెరగడం, ఒక్కోసారి విపరీతంగా పడిపోవడం వల్ల కూడా తాత్కాలికంగా చాలా మంది ఆకలితో అలమటించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

### దేశ వ్యాప్తంగా పిల్లల్లో పోషకాహార లోపం

దేశ వ్యాప్తంగా పిల్లల్లో పోషకాహార లోపం పెరుగుతోందని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. నీతిఆయోగ్ విడుదల చేసిన మల్టీ డైమెన్షియల్ పావర్టీ ఇండెక్స్ ప్రకారం గుజరాత్‌లో 38.09% కుటుంబాలు పోషకాహార లోపంతో బాధపడుతున్నాయి. చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ లాంటి వెనుకబడిన రాష్ట్రాలు గుజరాత్ కంటే మెరుగ్గా ఉన్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం పౌష్టికాహార లోపం ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో గుజరాత్ నాలుగో స్థానంలో ఉంది. 39% పిల్లలు వయసుకు తగ్గ బరువు లేరని నివేదిక బయట పెట్టింది. 2021లో పశ్చిమబెంగాల్‌లో 27.3%, గుజరాత్‌లో 38.9% కుటుంబాలు పోషకార లోపంతో బాధ పడుతున్నాయి. గుజరాత్‌లో ప్రతి 100 మందిలో ముగ్గురు పోషకార లోపంతో బాధపడుతున్నారు. గృహ నిర్మాణంలో కూడా గుజరాత్ వెనుకబడి ఉందని నీతిఆయోగ్ తెలిపింది. గుజరాత్‌లో 23.30% జనాభాకు గృహ వసతి లేదని వెల్లడించింది. హర్యానా, పంజాబ్, కేరళ కంటే గుజరాత్ వెనుకబడి ఉందని తెలిపింది.

ఐదేళ్ల క్రితం కంటే ఇప్పుడు పిల్లలు ఎక్కువ పోషకాహార లోపంతో బాధపడుతున్నారని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్) తాజా గణాంకాలు చెబుతున్నాయి. 2019- 20లో సేకరించిన డేటా ఆధారంగా తాజా నివేదికను తయారు చేశారు. కోవిడ్ మహమ్మారి వ్యాప్తికి ముందు 22 రాష్ట్రాల్లో మాత్రమే ఈ సర్వే జరిపారు. మిగతా రాష్ట్రాల్లో లాక్‌డౌన్ ముగిసిన తరువాత సర్వే చేశారు. కాబట్టి ఆ రాష్ట్రాల్లో ఫలితాలు మరింత ఘోరంగా ఉండొచ్చని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే దాహోద్‌లాంటి మారుమూల ప్రాంతాల్లో పోషకాహార సమస్య అంతకుముందు నుంచే ప్రారంభమైందని విశ్లేషకులు అంటున్నారు. 2015- 16 సర్వేతో పోలిస్తే ఈ జిల్లాల్లో పిల్లల్లో పోషకాహార సమస్య



బాగా పెరిగింది. ఐదేళ్లకన్నా చిన్న పిల్లల్లో పోషకాహార లోపం 44% నుంచీ 55 శాతానికి పెరిగింది. బరువు తక్కువ పిల్లల శాతం 7.8 నుంచి 13.4కు పెరిగింది.

### పెరుగుతున్న ఆకలి రాజ్యాలు

ప్రపంచ వ్యాప్తంగా ఆకలి రాజ్యాలు పెరుగుతున్నాయి. సుమారు 828 మిలియన్ల ప్రజలు అంటే జనాభాలో 10% మంది తిండి కోసం అలమటిస్తున్నారు. ప్రతి రాత్రి ఖాళీ కడుపుతో నిద్రకు ఉపక్రమిస్తున్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఆకలి బాధితుల సంఖ్య 46 మిలియన్లు ఎగబాకినట్లు యునైటెడ్ నేషన్స్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ లెక్కలు చెబుతున్నాయి. ఇందులో ఆందోళనకరమైన విషయం ఏమిటంటే ఆకలితో బాధపడుతున్న వారిలో మూడింట రెండవ వంతు మంది మహిళలు. సుమారు 80% మంది వాతావరణ మార్పులకు గురయ్యే ప్రాంతాల్లో నివసిస్తున్నారు. అందుకే ప్రపంచ ఆకలి స్థాయిల గురించి అవగాహన కల్పించేందుకు 'ది హంగర్ ప్రాజెక్ట్' అనే లాభరహిత సంస్థ మే 28ని 'ప్రపంచ ఆకలి దినోత్సవం' గా ప్రకటించింది. ఆకలి అనేది పేదరికంతో ముడిపడి ఉన్న సమస్య.

చాలా మంది ప్రజలు ఆకలితో మగ్గిపోవడానికి పలు కారణాలున్నాయి. ప్రకృతి విపత్తులు, వాతావరణ మార్పులు, సంఘర్షణలు, పేదరికం, పోషకాహారం లేకపోవడం ఇలాంటివన్నీ ఆ కోవలోకి వస్తాయి. ఎక్కువ కాలం ఆకలితో జీవించడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా చిన్నారుల్లో శారీరక, మేధోపరమైన లోపాలు ఉత్పన్నమవుతాయి. రోజువారీ ఆహారంలో తీసుకోవాల్సిన ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్ తక్కువ క్యాలరీల్లో తీసుకోవడాన్ని పోషకాహార లోపంగా పరిగణిస్తారు. 2018 వరకు ఆకలి సూచీలో తగ్గుదల కనిపించింది. అయితే 2019- 2021 మధ్య కాలంలో పోషకాహార లోపంతో బాధపడే వారి సంఖ్య 150 మిలియన్లు పెరిగింది. సంఘర్షణలు, వాతావరణ మార్పులు, ఆర్థిక మందగమనం సహా కోవిడ్ మహమ్మారి ప్రబలడం కూడా ఈ పెరుగుదలకు కారణమని తెలుస్తోంది.

### 'ఆకలి' బాధలకు ప్రధాన కారణాలు

ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ఆహార ధరల సూచీ ప్రకారం 2019- 2022 మధ్య కాలంలో ఆహార ధరలు విపరీతంగా పెరిగాయి. 95.1 పాయింట్లుగా ఉన్న సూచీ 143.7 పాయింట్లకు చేరింది. ఇది వివిధ ఆహార ఉత్పత్తులను పరిగణనలోకి తీసుకొని నిర్ణయిస్తారు. వాటిలో చక్కెర, మాంసం, ధాన్యాలు, పాల ఉత్పత్తులు, వెజిటబుల్ ఆయిల్స్ ఉంటాయి. ప్రపంచ వ్యాప్తంగా ఆహార వస్తువుల ధరలు కూడా పెరిగాయి. అయితే వీటి పెరుగుదల ఒక్కో దేశంలో ఒక్కో రకంగా ఉంది. కొన్ని దేశాలు ఉత్పత్తులపై వినియోగదారులకు సబ్సిడీలు ఇస్తుంటాయి. ప్రపంచ మార్కెట్ ఆధారంగా ఆ సబ్సిడీల హెచ్చుతగ్గులను నిర్ణయిస్తాయి.

తాజా యుఎన్ స్టేట్ ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రీషియన్ ఇన్ ది వరల్డ్ నివేదిక ప్రకారం 2021లో 425 మిలియన్ల ఆసియా జనాభా పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. ఆఫ్రికాలో 278 మిలియన్ల జనాభా పోషకాహార లోపానికి గురయ్యారు. ఒక వ్యక్తికి తగినంత ఆహారం లభించకపోవడం వల్ల వారి జీవితం, జీవనోపాధి తక్షణమే ప్రమాదంలో పడుతుంది. ఇలాంటి స్థితి 2022లో గణనీయంగా పెరిగింది.

ఆహార సంక్షోభంపై 2023లో ప్రచురించిన గ్లోబల్ రిపోర్ట్‌లో 258 మిలియన్ల ప్రజలు తీవ్రమైన ఆకలితో బాధపడుతున్నట్లు వెల్లడైంది. 2022లో రష్యా- ఉక్రెయిన్ మధ్య తలెత్తిన యుద్ధం ఆహార ధాన్యాలు, నూనెగింజలు, ఎరువుల పెరుగుదలకు కారణమైంది. అంతర్జాతీయ సరఫరా గొలుసులో తేడా రావడం వల్ల వీటి ధరలు విపరీతంగా పెరిగాయి.

# యుద్ధాలకు కారణం అగ్రరాజ్యాలే!

వర్ధమాన దేశాల వనరులను కొల్లగొట్టేందుకు పోటీ పడుతుంటాయి సామ్రాజ్యవాద దేశాలు! తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్లు, పెట్టుబడిదారీ దేశాలు ముదిరి సామ్రాజ్యవాద దేశాలుగా విస్తరిస్తున్నాయి. అవి ఆయా దేశాల్లో తమ అనుకూల ప్రభుత్వాలను బలపరుస్తూ అడ్డం తిరిగిన వాటిని కూల్చేస్తుంటాయి. ఈ విద్యలో ప్రపంచాగ్ర రాజ్యంగా ఆరితేరింది అమెరికా! "ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, పౌర హక్కులను, పవిత్ర ఆశయాలుగా" తమ రాజ్యాంగంలో పొందుపరచుకొన్న అమెరికా, కారుచవకగా చమురును కొల్లగొట్టేందుకు అరబ్బు దేశాల్లో మాత్రం తమ చెప్పుచేతల్లో వుండే నియంతలను ప్రోత్సహిస్తూ, అక్కడి ప్రజాస్వామ్య ఉద్యమాల అణచివేతకు తోడ్పడుతుంది. తాను పెంచి పోషించిన నియంతలు, ఉగ్రవాదులైనా సరే తమకడ్డం తిరిగినప్పుడు తన మీడియా ద్వారా వాళ్ళను భయంకర నియంతలుగా, లోకకంటకులుగా దప్పువేయించి మరీ హతమార్చుతుంది అమెరికా!

1. ఉదా? గతంలో అఫ్ఘానిస్తాన్‌నుండి రష్యాను వెళ్ళగొట్టేందుకు బిన్ లాడెన్ నేతృత్వంలోని ఆల్‌ఖైదాను పోషించిన అమెరికా, అది బూమరాంగై తన 'ట్విన్ టవర్స్'ను కూల్చాక, వేటాడి మరీ బిన్‌లాడెన్‌ను హతమార్చింది! అలాగే ఆయా దేశాల్లో తమ వ్యతిరేక ప్రభుత్వాలను కూల్చడానికైనా సదరు నేతలను హతమార్చడానికైనా వెనుకాడదు అమెరికా!

అందుకు తననడ్డుకునే ఐరాస తీర్మానాలనైనా, మెజారిటీ దేశాల అభ్యంతరాలనైనా, అంతర్జాతీయ న్యాయ స్థానాల తీర్పులనైనా, తన 'వీటో' పవర్‌తో జాన్‌దేవ్ అంటుంది అమెరికా! 2. ఉదా? ఒక దేశంపై బలప్రయోగానికి, మరో దేశం సొంత నిర్ణయంతోనే కాదు. ఆ దేశపు ప్రతిపక్ష పార్టీ సహాయాన్ని అర్థించినా సరే ఆ దేశంపై సైనిక జోక్యానికి పూనుకోరాదుగాక, పూనుకోరాదు" అని నికరాగువా కేసులో 1986లో తీర్పు నిచ్చింది అంతర్జాతీయ న్యాయస్థానం! 3. ఉదా? 'రక్షించవలసిన బాధ్యత' అన్న అమెరికా లేదా మిత్రదేశాల సిద్ధాంతాన్ని, సుదీర్ఘ చర్చల అనంతరం ఐరాస జనరల్ అసెంబ్లీ 14 సెప్టెంబర్ 2009 న తిరస్కరించింది! 3. ఉదా? 'మానవ జోక్యపు హక్కు' అను అమెరికా కూటమి వాదన ఐరాస చట్టాలకు విరుద్ధమంటూ జి 77 దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం 29- సెప్టెంబర్ 2009 న తిరస్కరించింది! 4). అలాగే 8 నవంబర్ 2002 న ఇరాక్‌లో అమెరికా జోక్యాన్ని 5). 17 మార్చి 2011న లిబియాలో అమెరికా జోక్యాన్ని తిరస్కరించింది ఐరాస! అయినా సరే తన చమురు దోపిడీని అడ్డుకొంటున్న ఇరాక్ నేత సద్దాం హుస్సేన్‌ను, లిబియా నేత గడాఫీని కిరాతకంగా హతమార్చింది అమెరికా! క్యూబా నేత ఫెడరల్ కాస్ట్రో వగైరా నేతలపై పలు హత్యా ప్రయత్నాలు



చేయించింది. "నియంతృత్వ ప్రభుత్వాలు తమ ప్రజలపై దమనకాండను చేస్తుంటే, అంతర్జాతీయ సమాజానికి నివారించే బాధ్యత లేదా" అని దబాయిస్తూ సిరియాలో కొరుకుడు పడని 'బషర్ అసద్' ప్రభుత్వ కూల్చివేతకూ సిద్ధమైంది. అమెరికా అరాచకాలలో కొన్ని మాత్రమే ఇవి!

ప్రపంచ చమురు నిక్షేపాల్లో 66% మధ్యధరా ప్రాంతంలోనే వున్నాయి. పాలస్తీనాతో సహా అక్కడున్నవన్నీ అరబ్ దేశాలే! రెండో ప్రపంచ యుద్ధంలో హిట్లర్ మారణకాండ, ఐరోపా దేశాల దాడులతో తల్లడిల్లిన యూదులు, తమ పూర్వుల నివాసమంటూ పాలస్తీనాకు చేరి, అరబ్బుల ఆశ్రయం పొందారు. బ్రిటన్ సహకారంతో పాలస్తీనాలోనే ఒక ప్రక్కన యూదు రాజ్యాన్ని (ఇజ్రాయెల్‌ను) నెలకొల్పుకున్నారు. దేశ దేశాలలో సంపాదించిన ధనరాసులతో అరబ్బుల వేలాది సాగు భూములను కారుచవకగా కొన్నారు. క్రమంగా ఐరాస నిర్దేశించిన సరిహద్దులను కూడా అతిక్రమించి ఐరాస పరిధిలోని జెరూసలేంతో సహా 78% పాలస్తీనాను దురాక్రమించింది ఇజ్రాయెల్. తమకు ఆశ్రయమిచ్చిన లక్షలాది అరబ్బులను పారద్రోలి, చంపి, మిగిలిన వాళ్ళను గాజా, వెస్ట్‌బ్యాక్ పట్టణాలలో కుక్కి, వాళ్ళు బయటకు రాకుండా 'ఐరన్ డోమ్' అను స్మార్ట్ కంచెను నిర్మించింది ఇజ్రాయెల్! హమాస్ ఉగ్రవాదులను హతమార్చడమే మా లక్ష్యమంటూ గాజాపై నిర్విరామంగా బాంబుల వర్షం కురిపిస్తున్నది ఇజ్రాయెల్. నాడు హిట్లర్ మారణకాండకు బలైన యూదుల వారసులు నేడు అంతకన్నా కిరాతకంగా అరబ్బులను హతమార్చడం శోచనీయం! ఇప్పటికి 25 వేల మంది చనిపోగా, 65 వేల మంది క్షతగాత్రులయ్యారు.

ఐరాసలో ఇజ్రాయెల్ అమానవీయ మారణకాండను, అమెరికా, దాని మిత్రులు 40 దేశాల వారు సమర్థించినా 153 దేశాలు తీవ్రంగా ఖండించాయి. గాజాపై ఇజ్రాయెల్ దారుణ మారణకాండను, మధ్యంతర ఉత్తర్వుల ద్వారానైనా ఆపించవలసిందిగా దక్షిణాఫ్రికా అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఆశ్రయించడం అభినందనీయం! అయినా సరే ఉగ్రవాదుల నిర్మూలన కోసమే ఇజ్రాయెల్‌ను సమర్థిస్తున్నామంటూ సమర్థించుకొంటున్నది అమెరికా! అదే నిజమైతే 1990లోనే ఐక్యరాజ్య సమితి 'టెర్రరిస్టు స్టేట్' గా ప్రకటించిన ఇజ్రాయెల్‌కు ఆర్థిక, ఆయుధ సహాయం ఎందుకు చేస్తున్నది అమెరికా? పైకి ఏం చెప్పినా అరబ్ దేశాల మధ్యలో తమ మిత్రు దేశం ఇజ్రాయెల్ బలపడితే, అది తమ చమురు దోపిడీకి రహదారిగా తోడ్పడుతుందన్నదే అమెరికా ఆంతర్యం!హమాస్ ఉగ్రవాదులను హతమార్చడానికే మా దాడులు అంటున్నా గాజా, వెస్ట్ బ్యాంకులలోని అరబ్బులను హతమార్చి, పారద్రోలి, పాలస్తీనాను సంపూర్ణ యూదు రాజ్యంగా రూపొందించుకోవాలన్నదే ఇజ్రాయెల్ ఆంతర్యం! అమెరికా, ఇజ్రాయెల్ అరాచకాలే ఈ వాస్తవాన్ని వెల్లడిస్తున్నాయి.


యాసర్ ఆరాఫత్ వగైరాల శాంతియుత పోరాటాలను కూడా అణచివేసింది ఇజ్రాయెల్. ఐరాస, అంతర్జాతీయ న్యాయ స్థానాలు సైతం అసహాయులుగా మారిన నేపథ్యంలోనే తలుపులన్నీ మూసికొట్టబోతే పిల్లే, పులిలా తిరగబడిన విధంగా, పాలస్తీనా విముక్తి కోసం తిరగబడ్డ గెరిల్లా యోధుల బృందమే హమాస్. అట్టి హమాస్ మిలిటెంట్లు 5 వేల మందిని బంధించి చిత్రహింసలకు గురి చేస్తున్నది ఇజ్రాయెల్. వాళ్ళను విడిపించుకునే లక్ష్యంతోనే గత అక్టోబర్‌లో ఇజ్రాయెల్‌పై మెరుపు దాడికి దిగింది హమాస్! 253 మంది ఇజ్రాయెల్ ఉన్నతాధికారులను బందీలుగా గాజాకు తీసుకెళ్ళి మా మిలిటెంట్లను వదలండి, మీ అధికారులను వదుల్తామని బేరంపెట్టింది హమాస్! అందుకు విభేదించిన ఇజ్రాయెల్ అమెరికా అండతో గాజాపై బాంబుల వర్షం కురిపిస్తూనే వుంది!ఇప్పటి దాకా 'ఇది పాలస్తీనా సమస్య గదా, మనకెందుకనుకొంటున్న తక్కిన అరబ్ దేశాలకూ జ్ఞానోదయమవుతున్న సంకేతాలు వెలువడుతున్నయ్. 1) ఇజ్రాయెల్ మారణ కాండకు తాళలేక, గాజా, వెస్ట్‌బ్యాంకుల అరబ్బులు కూడా తమ దేశాల నాశ్రయిస్తే,

అది తమకు మరింత భారమవుతుందనీ 2) పాలస్తీనీయులను పారగొడుతున్నా సరే మిన్నకుంటే రేపు తమ దేశాలపై కూడా ఇజ్రాయెల్ దాడికి ఊతమిచ్చినట్లు కాగలదనీ 3) అరబ్ దేశాల మధ్య గల షియా, సున్నీ జాతి వైరాలను కూడా అమెరికా సొమ్ము చేసుకుంటుందని 4) ఇజ్రాయెల్ దూకుడు ఇలాగే కొనసాగనిస్తే అది అరబ్ దేశాలన్నింటికీ ప్రమాదమని 5) టెర్రరిస్ట్ ఇజ్రాయెల్‌ను టెర్రరిజంతోనైనా అడ్డుకట్ట వేయాలన్న ఆలోచనలు తలెత్తాయి అరబ్బులలో. అందుకే 1) ఎర్ర సముద్రం గుండా వెళ్ళే అమెరికా, దాని మిత్ర దేశాల రవాణా నౌకలపై యెమెన్‌కు చెందిన హౌతీలు నేరుగా ఇజ్రాయెల్ పైన, లెబనాన్‌కు చెందిన హిబ్బుల్లాలు క్షిపణి దాడులకు పూనుకొన్నాయి. 2) సౌదీ, ఇరాన్‌లు తరతరాల జాతి వైరాలను విస్మరించి సత్సంబంధాలను నెలకొల్పుకున్నయి. 3) ఇరాన్ కూడా ఇజ్రాయెల్ నిఘా కేంద్రాల మీద తదనుకూల ఉగ్రవాద శిబిరాల మీద సర్జికల్ దాడులు చేసింది! ప్రతిగా అమెరికా, బ్రిటన్‌లు హౌతీల మీద విమాన దాడులు చేశాయి. ఈ పరిస్థితులు మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీస్తాయా అన్న భయాన్ని కలిగిస్తున్నాయి.

పై సంఘటనలన్నీ 'యుద్ధాలకైనా, ఉగ్రవాదులకైనా జన్మస్థలం అగ్ర రాజ్యాల అత్యాశ. అణచివేతలేనని స్పష్టీకరిస్తున్నాయి! అందుకే "మెజారిటీ మతతత్వం, మైనారిటీ మతోన్మాదానికీ మెజారిటీ జాతితత్వం, మైనారిటీ జాతీయ ఉద్యమానికీ బీజం వేస్తాయి!' అన్నారు దార్శనిక నేత నెహ్రూ. ఈ వాస్తవాన్ని ప్రపంచ దేశాలతో పాటు ప్రధాని నరేంద్ర మోడీతో సహా భారతీయులంతా సదా గుర్తుంచుకోవాలి. అలాగే "నిరంతర అణచివేత బాధితుల్లో చావు తెగింపుకి బీజం వేస్తుంది! రోజూ చస్తూ బతకడం కన్నా బతకడం కోసం చద్దాం! అన్న తెగింపు బాధిత హృదయాలలో జ్వలిస్తే తద్వారా జరిగే దారుణాలను ఊహించలేము, నిరోధించలేము!" అన్నారు మరో దార్శనిక నేత కెన్నడీ! అది అక్షర సత్యమనటానికి నిదర్శనాలివే! ప్రపంచంలో కెల్లా మిక్కిలి సమర్థవంతమైన నిఘా వ్యవస్థలను అత్యంత శక్తివంతమైన రక్షణ వలయాలను కలిగి వున్న అమెరికా, నాడు 'ట్విన్ టవర్స్‌పై' ఆల్‌ఖైదా దాడిని ఊహించగలిగిందా? నిరోధించగలిగిందా? 2). లక్షల కోట్ల వ్యయంతో నిర్మించిన క్షిపణి నిరోధక ఐరన్ డోమ్‌ను సునిశిత రాడార్ వ్యవస్థను,

అమెరికాకు దీటైన నిఘా వర్గాలను కలిగియున్న ఇజ్రాయెల్, తమ దేశంపై హమాస్ మెరుపు దాడికి దిగుతుందని ఊహించగలిగిందా? నిరోధించగలిగిందా? ప్రపంచంలో అత్యధికులు ఆకలి, అవిద్య, అనారోగ్యాలతో అలమటిస్తున్నారు. అందుకు మూలమైన ఆర్థిక అసమానతలు, వాటిని కొనసాగించడానికి అణచివేతలూ కొనసాగినంత కాలం, యుద్ధాల మారణకాండ, ఉగ్రవాదుల విధ్వంసకాండ కొనసాగుతూనే వుంటాయి" అన్నారు కారల్ మార్క్స్! కావున అగ్రరాజ్యాధినేతలతో సహా ప్రపంచ దేశాధి నేతలంతా ఆలోచించాల్సింది యుద్ధాల గురించి కాదు,

తక్షణం పాలస్తీనాకు విముక్తిని కలిగించే దిశగా ఆలోచించండి! ఆర్థిక అసమానతలను తగ్గించి, ప్రజలందరికీ కూడు, గూడు, గుడ్డ, విద్య, వైద్యాలకు భరోసా కలిగించేందుకు ఆలోచించండి! ఆచరించండి! తద్వారానే ప్రపంచ శాంతి ప్రవర్థిల్లుతుంది!



## పాపిరెడ్డి నగర్‌లో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలంటూ ఏఈకి వినతి

**కూకట్‌పల్లి వెలుతురు:** కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డినగర్ బస్తీలోని పలు విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఆల్విన్ కాలనీ సబ్ స్టేషన్ ఏఈ శరత్ బాబును శుక్రవారం బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి కలిసి వినతి పత్రాన్ని అందిస్తూ సమస్యలను వివరించారు. అందులో ప్రధానంగా రోడ్ నెంబర్ 14 సి పార్క్ సమీపంలోని గ్రీన్ బెల్ట్ ట్రాన్స్ఫార్మర్ నుంచి సరఫరా లో ఏర్పడుతున్న విద్యుత్ అంతరాయంతో స్థానికులు ఉదయం, సాయంత్రం ఎదురుకుంటున్న సమస్యను , అదే విధంగా బస్తీ లోని రోడ్డు నెం.14, 17,19 తదితర గల్లీ లోని విద్యుత్ స్తంభాలు ధ్వంసమై ప్రమాదకరంగా మారాయని వెంటనే వాటిని తొలగించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని చంద్రారెడ్డి ఏఈకి వివరించారు. వెంటనే స్పందించిన ఏఈ త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని హామీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తీ ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ సైనికులుగా.. కొమురం భీముని సాక్షిగా.. రేవంత్ రెడ్డి సారథిగా

## ఇంద్రవెల్లి తెలంగాణ పునర్నిర్మాణ సభ

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...**

**కూకట్‌పల్లి, వెలుతురు:** టీపీసీసీ అధ్యక్షుడిగా ఇంద్రవెల్లిలో ప్రజా యాత్ర మొదలుపెట్టిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పునర్నిర్మాణ భారీ బహిరంగ సభను శుక్రవారం ఇంద్రవెల్లిలో ప్రారంభించారు. ఈ సభ కు పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం




శ్రీరంగం,కూకట్ పల్లి కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణాన్ని యజ్ఞంగా చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ఇంద్రవెల్లిలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. గత పది సంవత్సరాలుగా కెసిఆర్ అరాచక దోపిడీ నిరంకుషత్వ పాలనకు ప్రజలు ముగింపు పలకగా ఆ మలినాలన్నీ శుద్ధి చేయుటకు జరిగిన ఇంద్రవెల్లి తెలంగాణ పునర్నిర్మాణ సభ అన్నారు.




### గ్రామ స్పెషల్ ఆఫీసర్స్‌తో

## అవగాహన సదస్సు


**శంకర్‌పల్లి, పిబ్రవరి 2 (వెలుతురు):** శంకర్ పల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్స్ తో శుక్రవారం రోజున ఎంపీడీవో వెంకయ్య గౌడ్ తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.నూతనంగా ఎంపికైన గ్రామ స్పెషల్ ఆఫీసర్స్‌కి అవగాహన సదస్సు నిర్వహిం



చడం జరిగింది. గ్రామ స్పెషల్ ఆఫీసర్స్‌కు సుచనలిస్తూ...ప్రతి గ్రామంలో స్ట్రీట్ లైట్లు, తాగునీరు మరియు పన్ను వసూలు విషయాలలో ప్రత్యేక చొరవ తీసుకొని,గ్రామాలలో మంచి పాలన అందించాలని సూచించారు. స్పెషల్ ఆఫీసర్స్‌గా నియమితులైన వారు గ్రామల స్థితిగతులను పరిశీలించి, ఆయా గ్రామాల అభివృద్ధికి తమ తమ వంతు కృషి చేయాలని తెలిపారు. అలాగే గ్రామ కార్యదర్శిలు స్పెషల్ ఆఫీసర్స్ కి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు.

## కోమ్మాయిగూడెం పరిసర ప్రాంతాలలో పులి సంచారం

**వెలుతురు న్యూస్, యాదాద్రి డిస్టిక్ భువనగిరి:**
రామన్నపేట చిట్యాల రైల్వే ట్రాక్ మీద నుంచి పెద్దపులి పట్టాలు దాటి కొమ్మాయిగూడెం గ్రామానికి పోయినట్లు సమాచారం. రైల్వే గూడ్స్ గార్డు చూసి రామన్నపేట స్టేషన్ మాష్టర్‌కి సమాచారం ఇవ్వడం జరిగింది. వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించడం జరిగింది. కోమ్మాయి గూడెం గ్రామ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు చెప్పడం జరిగింది.



### లోక్ సభ ఎన్నికల ప్రచారం కోసమే

# కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రసంగం...

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్‌పల్లి, వెలుతురు:**
బడ్జెట్ ఆద్యంతం రాజకీయ ఉపన్యాసాన్ని తలపించిందని వోట్ ఆన్ బడ్జెట్ కాదు ఓట్ల బడ్జెట్ నీ అని టీపీసీసీ అధికార ప్రతినిధి, టిపిసిసి సభ్యులు డా.సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణలోని పెండింగ్ అంశాల గురించి, పారిశ్రామిక పార్కుల కేటాయింపు, సింగరేణి ఐఐటీ హైదరాబాద్, మణుగూరు ప్లాంట్లకు నిధుల కేటాయింపు గురించి ఏ మాత్రం ప్రస్తావన లేనేలేదని అసలు తెలంగాణ ఊసే లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై మరోసారి వివక్షతను చాటుకుందని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ తెలంగాణకు ఎప్పటిలాగే మొండి చేయి చూపించిందని కేవలం లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ప్రచారం కోసం మాత్రమే బడ్జెట్ ప్రసంగాన్ని వాడుకున్నారని ఆరోపించారు.



కేంద్ర బడ్జెట్ నిరాశ, నిస్పృహలతో కూడుకున్నదని, బడ్జెట్ లో సామాన్యుడికి మొండి చెయ్యి చూపారన్నారు. బడ్జెట్ ప్రసంగం సొంత డబ్బాలా ఉందని, పదేళ్లలో అది చేసాం ఇది చేసాం అని లేనిపోని గొప్పలు చెప్పుకునే ప్రయత్నం తప్ప ఏమి లేదన్నారు.

ఆద్యంతం రాజకీయ ఉపన్యాసాన్ని తలపించిందన్నారు. దేశంలో ద్రవ్యోల్బణం నిరుద్యోగం పతాక స్థాయికి చేరుకున్నాయని, నియంత్రణ చేసే దిశగా బడ్జెట్లో ఎలాంటి ప్రస్తావన లేదన్నారు. రైతులకు, వ్యవసాయానికి ఉపయోగపడే విషయాలు లేవన్నారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పాలనలో పేదల సొంతింటి కల నెరవేరలేదని దేశంలోని పేదలందరికీ ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని బీజేపీ 2014 ,2019 ఎన్నికల మానిఫెస్టోలో ప్రకటించిందని, పదేళ్లు గడిచిన పూర్తి చేయలేదని ఇప్పుడు ఎన్నికల లబ్ది కోసమే వోట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ లో సొంతింటి కళను నెరవేరుస్తామని ఆర్థిక మంత్రి ప్రకటించడం ఆశ్చర్యంగా ఉందని సత్యం శ్రీరంగం విమర్శించారు.

### శంకర్పల్లి ప్రధాన చౌరస్తాలో

## ట్రాఫిక్ అవేర్నెస్ మరియు ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్

**శంకర్‌పల్లి ఫిబ్రవరి 2 (వెలుతురు):**
ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే రోడ్డు ప్రమాదంలో నివారించవచ్చునని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ సైదులు అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాస ఉత్సవాలలో భాగంగా శంకర్పల్లి ప్రధాన చౌరస్తాలో ట్రాఫిక్ అవేర్నెస్ మరియు ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా ఈ క్రింది సూచనలు చేయడం జరిగింది. సీట్ బెల్ట్ వాయిలేషన్ మీద స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఫోర్ వీలర్ వాహనాలు నడిపే వారు ఖచ్చితంగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రాణం నష్టం కాకుండా సీట్ బెల్ట్ కాపాడుతుంది. అదేవిధంగా ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా షాపింగ్ మాల్స్ వద్ద అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా షాప్ యజమానులు కస్టమర్స్ కొరకు కచ్చితంగా పార్కింగ్ స్థలము కేటాయించవలెను,

కస్టమర్స్ అందరు కూడా వారి కేటాయించిన పార్కింగ్ స్థలాలలో మాత్రమే వారి వాహనాలను పార్కింగ్ చేయవలెను ఎవరు కూడా మెయిన్ రోడ్డు పైన పార్కింగ్ చేయకూడదు మెయిన్ రోడ్డు పైన పార్కింగ్ చేయడం వలన రెగ్యులర్ గా ప్రయాణించే వాహనదారులకు ఇబ్బంది కలుగుతుంది మరియు ట్రాఫిక్ జామ్ అవుతుంది అని మరియు షాపు యజమానులు కూడా దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించి కస్టమర్స్ పార్కింగ్ కొరకు తగు స్థలాలను




కేటాయించి దానిలోనే పార్కింగ్ చేసుకునే విధంగా చూడవలెను అని వివరించడం జరిగింది. ఇట్టి ప్రోగ్రాంలో శ్రీనివాస్ హెడ్ కానిస్టేబుల్ మరియు ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## మల్లారెడ్డికి కాలం దగ్గర పడ్డది.. జైలుకు వెళ్లడం ఖాయం

**- వజ్రేష్ యాదవ్**

**మేడిపల్లి, వెలుతురు:** మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అవసరాన్ని బట్టి ఊసర వెళ్లిలా రంగులు మారుస్తాడని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యాక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ.. మల్లారెడ్డి చేసిన భూ కబ్జాలు, అవినీతి నుండి తప్పించుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిస్తే తప్పేముందని దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు.. జిల్లా ప్రజలను తప్పుదోవ పట్టించడానికే రాజకీయ రంగులు మారుస్తున్నాడని విమర్శలు గుప్పించారు. వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి, పేదల భూములు ఆక్రమించుకొని కాలేజీలు, యూనివర్సిటీలు, బంగ్లాలు నిర్మించుకుంటూ అవినీతికి పాల్పడ్డ చరిత్ర మల్లారెడ్డిదన్నారు. సరైన విద్యాప్రమాణాలు పాటించకుండా, ఎంతో మంది విద్యార్థుల ఆత్మహత్యలు, మరణాలకు



కారకుడైన రియల్ ఎస్టేట్, విద్యా నేరగాడు మల్లారెడ్డి అని ఆరోపించారు. ఇప్పటికే తనూ, తన అల్లుడు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఇద్దరు పదవులలో ఉన్నప్పటికీ.. తన కొడుకును మల్కాజిగిరి ఎంపీగా పోటీ చేయించాలని చూస్తున్నారని.. పదవుల వ్యామోహంతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. తన కుటుంబం కూడా కేసీఆర్ కుటుంబంలా కావాలని కలలు కంటున్నారని ఆరోపించారు. మల్కాజిగిరి ఎంపీ నియోజకవర్గ ప్రజలు చాలా చైతన్యవంతులని మల్లారెడ్డి దిగుజారుడు మాటలు నమ్మే స్థితిలో లేరన్నారు వజ్రేష్ యాదవ్. ఈ ఎన్నికల్లో మల్లారెడ్డికి చావు దెబ్బ తప్పదని హెచ్చరించారు. కీసర గుట్ట దేవస్థాన ఉత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది తప్ప ఎమ్మెల్యే కాదని, అతను కూడా ఒక అతిథి మాత్రమే అని గుర్తు చేశారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెప్పు పొందేందుకే మల్లారెడ్డి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని వజ్రేష్ యాదవ్ విమర్శల రాగం ఎత్తుకున్నారు. ఎప్పటికైనా మల్లారెడ్డి, ఆయన కుంటంబం జైలుకు వెళ్లడం ఖాయమన్నారు వజ్రేష్ యాదవ్.

### స్టాఫ్‌నర్స్ ఉద్యోగానికి

## ఎంపికైన చిల్పకుంట్ల మహిళా

**అభినందనలు తెలిపిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు**

**కూకట్‌పల్లి, వెలుతురు, ఫిబ్రవరి 20:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన స్టాఫ్ నర్స్ ఫలితాల్లో సూర్యాపేట జిల్లా నుతనకల్ మండలం చిల్పకుంట్ల గ్రామానికి చెందిన పులుసు శోభ ఎంపికైంది. హైదరాబాద్ లోని ఎల్బి స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శోభకు స్టాఫ్ నర్స్ ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేశారు. పస్తాల గ్రామానికి చెందిన పుల్సు సోమలింగయ్య, సుగుణమ్మ దంపతులకు నలుగురు కుమార్తెలు దంపతులిద్దరూ సాధారణ రైతు పిల్లలని కష్టపడి చదివించారు. చిన్న కూతురు శోభ చిన్నతనం నుండి చదువుల్లో చురుకుగా ఉండేది, ప్రాథమిక మరియు ఉన్నత విద్యాభ్యాసం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పూర్తి చేసింది. అనంతరం సూర్యాపేట లోని చందన నర్సింగ్ ఇన్స్టిట్యూట్ లో జిఎన్ ఎమ్ పూర్తి చేసింది. ప్రస్తుతం హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిరాలుగా గత 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తుంది. ఇప్పుడు స్టాఫ్ నర్స్ ఉద్యోగం రావడం చాలా సంతోషం కలిగించిందని తన నాన్న కోరుకున్న ఆశయం నేటికీ నెరవేరిందని హర్షం వ్యక్తం చేసింది. సాధారణ రైతు కుటుంబం నుండి ఎంతో కష్టపడి ప్రభుత్వ ఉద్యోగం సాధించిన శోభకు కుటుంబ సభ్యులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

అండగా నిలిచిన కుటుంబం..

శోభకు మొదటి నుంచి ఆమె కుటుంబ సభ్యులు అండగా నిలిచారు. ఈమె తోడ ముగ్గురు అక్కలు అండగా నిలిచారు. వీరితోపాటు ఆమె పెద్దమ్మ పెదనాన్న కూడా అన్ని రకాలుగా చేయూతను అందించారు. చిన్నతనంలోనే వివాహమైన చేసుకున్న భర్త అండగా నిలిచాడు. తన చదువుల దగ్గర నుంచి పిల్లల సంరక్షణ వరకు తానున్నానంటూ భరోసా ఇచ్చాడు. స్టాఫ్ నర్స్ గా ఉద్యోగం పొందేందుకు అహర్నిశలు శ్రమించిన ఆమెకు ఆమె భర్త పూర్తి సహాయ సహకారాలు అందించారు. అందుకే తాను అనుకున్న లక్ష్యాలను చేరుకున్నానని శోభ గర్వంగా చెబుతుంది. తన పెదనాన్న పుల్సా వీరాస్వామి,పెద్దమ్మ సత్తమ్మ అక్కలు మంజుల, ఉమా, వినిత,తన భర్త పరమేశ్ సహకారం జీవితంలో మరువలేనిదని కన్నీటి పర్యంతమయ్యారు.





## ఫీజు నియంత్రణ చట్టం తేవాలి

**ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్**

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 02:**
అధిక ఫీజులు వసూలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టం తేవాలని ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చంటి ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా స్కూల్స్ లో అధిక ఫీజులు పేద పిల్లల దగ్గర వసూలు చేయడమే కాకుండా ఫీజులు కట్టకుంటే హాల్ టికెట్స్, సర్టిఫికెట్ లు ఇవ్వడం లేదన్నారు. కనీసం ఇప్పుడు ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ఫీజులు వసూలు చేసే స్కూల్స్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొన్ని కార్పొరేట్ స్కూల్స్ లో లక్షల లక్షలు వసూలు చేస్తున్నారని, వాటి పైన నిఘా పెట్టి ఫీజు నియంత్రణ చట్టం ఏర్పాటు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పిల్లల ఫీజులలో రాయితీ కల్పించాలన్నారు. అలాగే జర్నలిస్ట్ పిల్లలకు స్కూల్స్, కాలేజీ లలో ఉచిత విద్య ను అందించాలని కోరారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో...!

**మేడిపల్లి వెలుతురు:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్ జక్కవెంకట్ రెడ్డి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నట్లు.. అందుకు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ హెచ్చరించారు. కార్పొరేషన్ పరిధిలో మున్సిపల్ నిధుల నుంచి కేటాయించిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం కార్యక్రమాలకు అన్ని తానే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఈ విషయంలో కమీషనర్ సైతం నోరు మెదపకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు.. డిప్యూటీ మేయర్ అయిన తనకు అభివృద్ధి కార్యక్రమాలకు సమాచారం కాని ఆహ్వానం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే కార్పోరేషన్ లో నిధులు లేకుండా వ్యవస్థను నిర్వీర్యం చేసిన మహానుభావుడు మేయర్ గారు తన ఏకపక్ష వైఖరి కారణంగా పార్టీ లోను తప్పడం లేదన్నారు. తన వర్గం కార్పోరేట్లకు ఒకలా మరోకరికి మరోలా ప్రవర్తించడం విచారకరమన్నారు... ఈ ప్రోటోకాల్ విషయాన్ని జిల్లా అధికారులు, పార్టీ అధిష్టానం తీసుకవేళ్తమని...



అవసరమైతే కాంట్రాక్టర్లకు చెల్లింపులపై సమగ్ర విచారణ అధికారులతో పాటు రానున్న కౌన్సిల్ లో ప్రతి చెల్లింపులు,నిధుల దుర్వినియోగంపై కార్పొరేటర్లతో కలసి నిలదిస్తామని హామీ ఇచ్చారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

## విద్యార్థులకు భోజన సదుపాయాలు పంపిణీ..

## స్ఫూర్తి కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
పదవ తరగతి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఇప్పటి నుండి మీ ప్రయాణం మొదలవుతుందని స్ఫూర్తి కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ అన్నారు.. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు భోజన సదుపాయా




లను 30,000 వేల విలువగల సామాగ్రిని పాఠశాలకు అందజేశారు...అనంతరం ఆయన మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో టెన్త్ గ్రేడ్ సాధించిన విద్యార్థులకు 5000 రూపాయలు చొప్పున బహుమతులు అందజేశానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఎస్ఎంసి చైర్మన్ సోమనబోయిన కృష్ణకుమార్,రాచకొండ రాజప్ప సమితి ప్రధాన కార్యదర్శి సూరపల్లి వెంకటేశం, విడమ్ సాయి కిషోర్,ప్రవీణ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిర్లా కంటి సుధీర్ కుమార్ జన్మదిన వేడుకలు

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:** ప్రముఖ వ్యాపార వేత్త బిర్లా కంటి సుధీర్ కుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదిన వేడుకల సందర్భంగా కంట మహేశ్వర స్వామి దేవాలయం అధ్యక్షులు రాపర్తి కరుణాకర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కట్కూరి కిరణ్, వెంకటేష్, మున్న, భాస్కర్ ,సామ్రాట్, చందు తదితరులు పాల్గొన్నారు.



## వికలాంగుల పాఠశాలలో

# ఆట వస్తువుల పంపిణీ...

**కరీంనగర్, వెలుతురు, ఫిబ్రవరి 20:** శాతవాహన విశ్వవిద్యాలయం సమీపంలో గల వికలాంగుల పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు తాసిల్దార్ తూము రవీందర్, మనవరాలు చిన్నారి నైరుతి



జన్మదిన వేడుకలలో భాగంగా విద్యార్థులకు శుక్రవారం స్పోర్ట్స్ కిడ్స్ కిట్, చెస్ కిట్, టెన్నికాయిట్ సెట్‌లు, చైనీస్ చెకర్స్ మొదలైన వాటితో కూడిన ప్లేయింగ్ మెటీరియల్ వాలీ బాల్స్, వివిధ రకాల ఆట వస్తువులను తూము రవీందర్ గ్రాండ్ డాటర్ చిరంజీవి నైరుతి, తూముసాయి చరణ్, దివ్య, యూఎస్ఏ ,ల కూతురైన చిరంజీవి నైరుతి పుట్టినరోజు సందర్భంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తూము రవీందర్, పాఠశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, అధ్యాపకులు కమల, తూము సాయిచరణ్, దివ్య, మాస్టర్ రుద్రాంశ్, రుద్రక్షిణి, రెసిడెన్షియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వలలో కోతి

ఒక ఊరిలో రాము, రాజు అనే ఇద్దరు స్నేహితులు ఉండేవారు. వారిద్దరూ బడికి వెళ్ళుతుంటే ఒక వలలో కోతి చిక్కుకొని ఉంది. వారిద్దరూ అతి కష్టం మీద వలలో చిక్కుకున్న కోతిని బయటకు తీశారు. కానీ వల లోపల కోతికి దారాలు తట్టుకోవడం మూలంగా కాలుకు గాయమైంది. వారిద్దరూ కోతి దగ్గరకు వెళ్ళాలంటే భయపడుతూనే నెమ్మదిగా నెమురుతూ కోతి గాయానికి మందు పసరు పోశారు. కొద్ది రోజులకు కోతి గాయం నయం అయింది. తరువాత కోతి మాత్రం వారిద్దరితో ఉంటూ తిరగసాగింది

ఒకరోజు రాజు, రాము బడికి వెళ్తుంటే దొంగలు వచ్చి, వారిద్దరిని ఎత్తుకొని పోవాలనుకున్నారు. కానీ కోతి దొంగలను గమనించి, దొంగల ఒళ్ళంతా గాయపరిచి రాజు, రాములను రక్షించింది. ఇలా దొంగల బారి నుంచి రక్షించిన విషయం తెలుసుకున్న ప్రజలు అప్పటి నుంచి జంతువులను కూడా మంచిగా చూసుకోసాగారు. జంతువులు కూడా ప్రజలతో కలిసి ఉండసాగాయి.



- సహస్ర, ఆరవ తరగతి

ZPHS హవేలీ ఘనపూర్, మెదక్ జిల్లా, 9603435144

# ఉపాధి కూలీలకు మరణ శాసనంగా కేంద్ర బడ్జెట్

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్

**కరీంనగర్, వెలుతురు, ఫిబ్రవరి 20:**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో బీజేపీ నరేంద్రమోదీ ప్రభుత్వం ఉపాధిహామీ కూలీలకు మరణ శాసనం విధించిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ ఆరోపించారు.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ప్రతి సంవత్సరం బడ్జెట్లో కోత విధించి నట్టుగానే గురువారం రోజున జరిగిన బడ్జెట్ సమావేశాల్లో కేటాయింపులు తక్కువ చేశారని అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కేటాయించి 87 వేల కోట్లతో పాటు మరో 15 వేల కోట్ల రూపాయల వరకు చేసిన పనులకు బకాయిలు ఉన్నాయని తెలిపారు.

గత ఏడాది కంటే తక్కువ కేటాయింపులు చేసి ఎక్కువ బడ్జెట్ కేటాయింపులు చేశామని అబద్దపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. దేశంలో ఉపాధి కూలీలందరికి పని కల్పించడానికి 2 లక్షల కోట్ల బడ్జెట్ అవసరమవుతుందని



నిపుణులు చెప్పిన కేంద్రం బెకారతు చేస్తోందని ఆరోపించారు.

కేంద్ర ప్రభుత్వ తప్పుడు నిర్ణయాల వల్ల ఈ ఏడాది 1/3 వంతు ఉపాధి కూలీలు పనికి దూరం అయ్యే ప్రమాదం ఏర్పడిందని,కేంద్ర ప్రభుత్వం పని కట్టుకొని బడ్జెట్లో నిధుల కేటాయింపులలో కోత పెడుతూ ఉపాధిహామీ పథకాన్ని ఎత్తివేయడానికి కుట్ర చేస్తోందని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీల వేతనాలు పెంచాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కూలీల సంక్షేమం పట్ల శ్రద్ధ చూపకుండా కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తోందని అన్నారు..ప్రజా పంపిణీ, విద్యా, వైద్యం, గృహ నిర్మాణం,ఉపాధిహామీ తదితర పథకాలకు బడ్జెట్లో సరైన నిధులు కేటాయించకుండా తాను కార్పొరేట్ పక్షపాతినని నరేంద్రమోదీ మరొక సారి రుజువు చేసుకున్నారని సృజన్ కుమార్ విమర్శించారు.

# ప్రతిభ కనబరచిన అచీవర్స్ విద్యార్థులు...

## - జాతీయస్థాయి లీడ్ ఐఐటి నీట్ ఫౌండేషన్‌లో ప్రతిభ కనబరచిన అచీవర్స్ విద్యార్థులు పతకాల పంట

**కరీంనగర్, వెలుతురు, ఫిబ్రవరి 02:**
కోతి రాంపూర్ లోని అచీవర్స్ ఆక్టివ్ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు జాతీయస్థాయిలో జరిగినటువంటి లీడ్ ఐ.ఐ.టీ., నీట్ ఫౌండేషన్ ఎం .ఓ .వై . పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించి జాతీయస్థాయిలో బంగారు పతకాలు, జ్ఞాపికలు సాధించడం జరిగింది. బంగారు పతకాలు సాధించిన విద్యార్థిని విద్యార్థుల పాఠశాల డైరెక్టర్ సి.హెచ్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సి.హెచ్. పల్లవి మెడల్స్ బహుకరించి అభినందించారు. పతకాలు సాధించిన వారిలో ఎస్. మేఘన ప్రదీప్తి (తొమ్మిదవ తరగతి), ఎం. ఐశ్వర్య( ఎనిమిదవ తరగతి), ఎస్.ప్రణీత్ సిద్ధార్థ్ ( ఏడవ తరగతి), పి. శ్రీనిధి (ఆరవ తరగతి), మరియు కె .అవినాష్ ఆరవ తరగతి) ఉన్నారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఐ.ఐ.టీ., నీట్ ఫౌండేషన్ లో ఉన్నత ప్రమాణాలతో విద్యను నేర్పించడానికి గత సంవత్సరం నుండి లీడ్ వారి భాగస్వామ్యంతో తరగతులు ఆన్లైన్, ఆఫ్లైన్ ద్వారా నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా జరిగినటువంటి పరీక్షల్లో విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో పతకాలు సాధించడం




ఎంతో హర్షించదగినదని తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. పల్లవి మాట్లాడుతూ ఉన్నత ప్రమాణాలలో జాతీయ స్థాయిలో పోటీని అనుసరించి నాణ్యమైన ఐ.ఐ.టి.,నీట్ ఫౌండేషన్ విద్యను అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సి.హెచ్. పల్లవి, విద్యార్థిని విద్యార్థులు, అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# పొట్పల్లిలో పండగలా 24వ పాత పంటల జాతర

**జహీరాబాద్, 02 ఫిబ్రవరి, వెలుతురు :**
24వ పాత పంటల జాతరలో భాగంగా శుక్రవారం సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని పొట్పల్లి గ్రామంలో జరిగింది. ఈ జాతరలో పొట్పల్లి గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు బండ్లకు పూజ చేసి జాతర ప్రారంభించినారు. సంఘం మెంబర్లు మరియు గ్రామ పెద్దలు, రైతులు ఆట పాటలతో జాతర ఊరేగింపులో సుమారు 2500 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్, జాతర కోఆర్డినేటర్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా పాత పంటల జాతరను జరుపుకుంటున్నాము. ఈ జాతర ముఖ్య ఉద్దేశ్యం చిరుధాన్యాల పంటలు ఊర్లల్లో కనుమరుగైపోతున్నాయి, ఊర్లల్లో రైతులు ప్రతి ఒకరు ఒక ఎకరా చొప్పున చిరుధాన్యాల పంటలు తప్పకుండా పండించుకోని ఆ తిండి తిని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి, అదే విధంగా ఈ వంటల ద్వారా ఈ పశువులకు మంచి మేత దొరుకుతుంది, వాతావరణాన్ని కాపాడినవారమౌతాము. ప్రస్తుతం చిన్న చిన్న వయస్సు వారికి కూడా షుగర్, బి.పి, లాంటి వ్యాధులు వస్తున్నాయి. ఇట్లాంటి పరిస్థితుల్లో చిరుధాన్యాల తిండే అన్నింటికి ప్రత్యామ్నాయం అని డాక్టర్లు చెబుతున్నారు. డాక్టర్లు చిరుధాన్యాల తిండిని తినాలని సూచిస్తున్నారు. చిరుధాన్యాలు పండిస్తున్న పంటలకు పంట భీమా కల్పించాలి. అదే విధంగా చిరుధాన్యా పంటలకు కొనుగోలు కేంద్రాలు ఎర్పాటు చేయాలి. చిరుధాన్యాలు పండిస్తున్నా రైతులకు బోనస్ కూడా ఇవ్వాలి. ప్రభుత్వం రైతులకు సహకరించినప్పుడు ఈ పంటలు ఎక్కువ పెట్టే అవకాశం ఉంటుందని అన్నారు. మాణిక్ పటేల్ మాట్లాడుతూ డిడియస్ వారు చేస్తున్నా ఈ జాతర చాలా మంచిది. రైతులందరికి అవగాహన కల్పిస్తున్నారు. ఈ సంవత్సరం మా ఊరిలో కొందరు రైతులు పచ్చజొన్నలు పండిస్తున్నారు. వారికి అవసరమైన విత్తనాలు డిడియస్ వారు అందించాలి అని అన్నారు.

శివ ప్రసాద్ మాట్లాడుతూ చిరుధాన్యాల పంటల వలన మంచి తిండి దొరుకుతుంది. ఆకు కూరలు కూడా వస్తాయి, నేను అద్ద ఎకరంలో జొన్న పంట పెట్టినాను అన్నారు. మల్లికార్జున్ మాట్లాడుతూ డిడియస్ ఈ పంటల జాతర ప్రతి సంవత్సరం మా ఊరిలో జరుపుతున్నారు. చాలా సంతోషం, డిడియస్ వారికి కృతజ్ఞతలు. రైతులందరు కనీసం ఒక ఎకరంలో చిరుధాన్యాల పంటలు పెట్టుకోవాలి, నేను కూడా ఈ సంవత్సరం చిరుధాన్యాలు పండిస్తాను అన్నారు.

బాల్ రాజ్ మాట్లాడుతూ డిడియస్ వారు 24 సంవత్సరాల నుండి 75 గ్రామాల్లో ఈ జాతర్లు చేస్తున్నారు. ఇది చాలా గొప్ప విషయం. చిరుధాన్యాల తిండి వలన మనుషుల ఆరోగ్యం చాలా బాగుంటుంది. సజ్జలు, సామలు, తైదలు, పచ్చజొన్నలు అందరు పండించాలి. అందరు ఆరోగ్యంగా ఉండాలి అని మాట్లాడినారు.

పొట్పల్లి గ్రామ అంగన్వాడి టీచర్ మాట్లాడుతు ఈ చిరుధాన్యాల తిండి ఆరోగ్యానికి చాలా మంచిది, మంచి పోషకాలు అందిస్తాయి, నేను కూడా చిరుధాన్యాల పంటలను పండిస్తున్నాను అని తెలిపినారు. కె. మొగులమ్మ, పొట్పల్లి మాట్లాడుతూ పాత పంటల జాతర ప్రారంభానికి ఊరి పెద్దలు, సర్పంచ్, వచ్చినందుకు మాకు చాలా సంతోషం, ఈ సంవత్సరం 30 ఎకరాల్లో చిరుధాన్యాల పంటలు పండిస్తున్నాము.

కాకులు, పిట్టలు, నెమ్మలిలు, కుందేళ్ళు, ఈ పంటలను తింటునప్పటికి కూడా మేము వెనకడుగు వేయకుండా చిరుధాన్యాల పంటలే పండిస్తున్నాము. ఊర్లో ఎవరికైన చిరుధాన్యాల విత్తనాలు కావాలి అంటే అందిస్తాము అన్నారు. నేను చదువు రాని మహిళను అయిన డిడియస్ సతీష్ సార్ ద్వారా అమేరికా వెళ్ళి అవార్డు తీసుకోవడం జరిగింది అన్నారు. గ్రామ సర్పంచ్ రాందాస్ మాట్లాడుతూ ఈ జాతర వలన మా ఊరి రైతులకు చిరుధాన్యాల గురించి అవగాహన కల్పించినారు. నేను కూడా ఈ సంవత్సరం చిరుధాన్యాల పంటలు పండిస్తాను. మన ఊరిలో రైతులు అద్ద ఎకరం నుండి ఎకరం వరకు చిరుధాన్యాల పంటలు అందరు రైతులు పండించుకుంటే చాలా మంచిది అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సూపర్వైజర్ బి. బాలయ్య, డిడియస్ సిబ్బంది మంజుల, పూలమ్మ, విజయలక్ష్మి, లక్ష్మమ్మ, చంద్రమ్మ, జనరల్ నర్సమ్మ, కమలమ్మ, మొగులమ్మ, చిన్న నర్సమ్మ, చిన్న చంద్రమ్మ, అల్గోల్ నర్సమ్మ, వినయ్ కుమార్ మరియు వివిధ గ్రామాలకు చెందిన మహిళా రైతులు, డిడియస్ మహిళా సంఘం మెంబర్లు, తదితరులు పాల్గోన్నారు.

## ఎనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా

# అల్గోల్ మైనారిటీ బాలుర గురుకులంలో వైద్య పరీక్షలు

**విద్యార్థులందరు మంచి ఆరోగ్యంతో ఉన్నట్లు నిర్ధారించిన డాక్టర్లు**

**విద్యార్థులు నిత్యం వ్యాయామం, యోగ ధ్యానం, మెడిటేషన్ చేయడం ద్వారా చక్కని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు**


**డాక్టర్ జి .నరేంద్రబాబు**

**జహీరాబాద్, 02 ఫిబ్రవరి, వెలుతురు :**
ఎనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం అల్గోల్ గ్రామంలో గల తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులకు సాధారణ వైద్య ఆరోగ్య పరీక్షలు రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం( ఆర్ బి ఎస్ కే ) కోహీర్ వైద్య బృందం డాక్టర్ జి. నరేంద్రబాబు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సర్ఫరాజ్, ఆధ్వర్య%శ్%లో 8,9 మరియు10 తరగతి విద్యార్థులకు హిమోగ్లోబిన్ స్క్రీనింగ్ వైద్య పరీక్షలు చేపట్టినట్లు ప్రిన్సిపాల్ కే.ఎస్.జమీల్ మరియు జే. రాములు తెలిపారు. విద్యార్థులందరు మంచి ఆరోగ్యంతో ఉన్నట్లు వీరు నిర్ధారించారు. విద్యార్థుల కు ప్రస్తుత మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా మంచి ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు సూచనలు ఇచ్చారు. విద్యార్థులు నిత్యం వ్యాయామం, యోగ ధ్యానం, మెడిటేషన్ చేయడం ద్వారా చక్కని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు అని డాక్టర్ జి .నరేంద్రబాబు వివరించారు. అంతే కాకుండా విద్యార్థులు మంచి ఆహార అలవాట్లు అలవర్చుకోవడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు అని సూచించారు . ఈ




కార్యక్రమంలో ఏ.ఎన్.ఎమ్ లు మేరీ,ఫార్మసిస్ట్ అఖిల స్టాఫ్ నర్స్ లు సోలమన్ రాజ్ ఇమ్రాన్ , స్కూల్ కోఆర్డినేటర్ రహీం పాషా ,జూనియర్ అసిస్టెంట్ సాగర్, ఇర్ఫాన్ డిప్యూటీ వార్డెన్ సమీయుద్దీన్ పి.ఈ.టీ అనిల్ మరియు ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# 1,00,000 మందికి సేఫ్ హార్ట్




## సంగారెడ్డి అవగాహన ప్రచారం : హెూప్ కార్డియాక్ హాస్పిటల్

## గ్రామీణ ప్రాంతాలలో మరియు యువకులలో పెరుగుతున్న గుండె జబ్బులు

**సంగారెడ్డి వెలుతురు ఫిబ్రవరి 02:** ఇటీవలి సంవత్సరాలలో యువతలో గుండెపోటు సంభవించడం ఆందోళన కలిగించే ధోరణి. ప్రపంచవ్యాప్తంగా మరణాలకు గుండె జబ్బులు ఒక ముఖ్యమైన కారణం మరియు గత ఐదేళ్లుగా భారతదేశంలో దాని ప్రాబల్యం పెరిగింది. ఈ కార్డియాక్ అరెస్ట్ మరియు సంబంధిత సమస్యల పెరుగుదల మన వేగవంతమైన జీవనశైలి మరియు అలవాట్లలో మార్పులకు కారణమని చెప్పవచ్చు. గుండెపోటు అనేది మునుపు వృద్ధులను మాత్రమే ప్రభావితం చేస్తుందని నమ్మేవారు, కానీ ఇప్పుడు అవి 30 మరియు 40 సంవత్సరాల మధ్య ఉన్న ప్రతి ఇతర యువకుని ప్రభావితం చేస్తున్నాయి. నిష్క్రియాత్మకత, ఒత్తిడి, నిద్రలేమి,ఊబకాయం, ధూమపానం, మద్యపానం, మధుమేహం, రక్తపోటు వంటి అనేక అంశాలు ఈ ఆరోగ్య ప్రమాదానికి దోహదం చేస్తాయి.

ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%) అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 17.9 మిలియన్ల హృదయ సంబంధ వ్యాధుల సంబంధిత మరణాలలో, ముఖ్యంగా యువకులలో కనీసం ఐదవ వంతు భారత్‌దేనని అంచనా వేసింది. సామాన్యులకే కాక గాయకులు, హాస్యనటులు మరియు క్రీడాకారులు లోను గుండెపోటు కేసుల సంఖ్య పెరుగుతున్నాయి. ఇటీవలి పరిశోధనలు హృదయ సంబంధ రుగ్మతల పట్ల భారతీయుల జాగ్రత వహించవలసిన ఆగత్యాన్ని తెలియజేసినాయి.

ప్రభుత్వ గణాంకాల ప్రకారం, హృదయ సంబంధ వ్యాధులు ప్రతి సంవత్సరం 25-69 సంవత్సరాల వయస్సు గల భారతీయులలో 24.8 శాతం మరణాలకు కారణమవుతున్నాయి.ఏ ఇతర అనారోగ్యం కంటే ఇది ఎక్కువ.



### గుండె జబ్బులు మరియు జాగ్రత్తల పట్ల అవగాహన ఎందుకు ముఖ్యం !!

గుండె జబ్బులకు సంబంధించిన ప్రమాద కారకాలపై అవగాహన కలిగి ఉండటం వలన సమస్య ప్రారంభమవకముందే నివారించవచ్చు. దాదాపు ? భారతీయులు గుండె జబ్బులకు కనీసం 1 ప్రమాద కారకాలను కలిగి ఉన్నారు: అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్ మరియు ధూమపానం. పేలవమైన ఆహారం, ముఖ్యంగా ఉప్పు మరియు ట్రాన్స్ ఫ్యాట్స్ అధికంగా ఉన్న ఆహారం మరియు వ్యాయామం లేకపోవడం గుండె జబ్బులకు ఇతర సాధారణ ప్రమాద కారకాలు. కుటుంబ చరిత్రలో గుండె జబ్బులు ఉన్నవారు, మధుమేహం లేదా ఊబకాయం ఉన్నవారు కూడా ప్రమాదంలో ఉన్నారు.

### సేఫ్ హార్ట్-సంగారెడ్డి : గుండె జబ్బులపై అవగాహన కార్యక్రమం

హెూప్ కార్డియాక్ హాస్పిటల్ "మన గుండె-సురక్షిత హృదయ కార్యక్రమాన్ని" ప్రారంభించింది, ఇది గుండె జబ్బుల గురించి అవగాహన పెంచుతుంది మరియు గుండె-ఆరోగ్యకరమైన జీవనశైలిని గడపడానికి ప్రజలను ప్రోత్సహిస్తుంది.

వైద్యులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు, విధాన రూపకర్తలు, రోగులు మరియు వారి కుటుంబ సభ్యులు మరియు స్నేహితులు ఈ ప్రచారంలో భాగస్వాములుగా ఉన్నారు.

డా.అనిల్ కుమార్ ఒక ప్రఖ్యాత ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్. ఆయన మార్గదర్శకత్వంలో 2024లో సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 1,00,000 మందికి సేఫ్ హార్ట్-సంగారెడ్డి అవగాహన ప్రచారం ద్వార గుండెను జాగ్రతగా కాపాడుకోవాల్సిన అవసరం మరియు పద్ధతుల గురించి తెలియ జేస్తారు.

వీడియోల ద్వార మరియు ప్రచార పత్రాల ద్వారా సేఫ్ హార్ట్-సంగారెడ్డి అవగాహన కార్యక్రమాలు ప్రజలలోకి తీసుకెళ్తారు.పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు మరియు గ్రామాల్లో, అవగాహన కార్యక్రమంలో నిర్వహించబడతాయి.

ఫిబ్రవరి 4వ తేదిన, ఆదివారం , ఉదయం 11 గంటలకు సంగారెడ్డి జెడ్పీ హాల్‌లో కార్యక్రమ ఆవిష్కరణ జరగనుంది.గుండె ఆరోగ్యం పాట్ల సేఫ్ హార్ట్-సంగారెడ్డి అవగాహన కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా డా.అనిల్ కుమార్ విన్నవించారు.

ఈ కార్యక్రమ ప్రారంభోత్సవం ఫిబ్రవరి నెల 4 వ తారీకున ఉదయము 11 గంటలకు జడ్పీ హాలులో నిర్వహించబడును. ఇట్టి కార్యక్రమం నకు పోలీస్ సూపరింటెండెంట్ సంగారెడ్డి, శ్రీ రూపేష్ ముఖ్య అతిథిగా రానున్నారు మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా. ఉషా కిరణ్ ,కార్యదర్శి డా. చక్రపాణి అతిథులుగా వస్తున్నారు.









నర్సింగ్ ఆఫీసర్లుగా నియమాక పత్రాలను అందించిన

# ప్రభుత్వానికి కృతజ్ఞతలు

## కల్పనా దత్త RNOA వర్కింగ్ ప్రెసిడెంట్



హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 02: కొత్త ప్రభుత్వంలో మొదటి మెగా జాబ్ మేళాలో కరోనా వారియర్స్ ఐనా మమ్మల్నీ గుర్తించి ఎల్ బి స్టేడియంలో ఘనంగా 6956 మంది నర్సింగ్ ఆఫీసర్లుగా నియమాక పత్రాలను అందించిన ప్రియతమ ముఖ్య మంత్రి రేవంతన్న గారికి, ఆరోగ్య శాఖమాత్యులు దామోదర రాజనర్సింహ గారికి ధన్యవాదాలు తెలియ తెలియజేస్తున్నాను. నర్సింగ్ ఆఫీసర్ అందరికీ అభినందనలు తెలియజేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు వృత్తి ద్వారా ఆరోగ్య తెలంగాణ సాధించడం ద్వారా తెలియజేయాలని కోరుకుంటున్నాను.

# బాక్సర్‌కి రెండు లక్షల చెక్ అందజేసిన ముజీబ్

హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 02: తెలంగాణ రాష్ట్ర, నిజామాబాద్ ముద్దుబిడ్డ బాక్సర్‌గా నుంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న మొహమ్మద్ హుసముద్దీన్ గారికి డెస్టినీ గ్రూప్స్ ప్రకటించిన రెండు లక్షల



చెక్ ఈరోజు టిఎన్జిఓస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్. ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) చేతుల మీదుగా శ్రీ మొహమ్మద్ ఎత్తేషాముద్దీన్ మరియు రతన్ కుమార్ గారికి జిల్లా కార్యాలయం గృహకల్పలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో భారతదేశానికి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని మనసారా భగవంతుని వేడుకున్నారు.

# గవర్నర్‌ను కలిసిన నక్క సోదరులు

హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 02: తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిలి సై ను శ్రీ నక్క వెంకటమ్మ యాదవ్ శ్రీ నక్క యాదగిరి స్వామి యాదవ్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ నిర్వాహకులైన నక్క సోదరులు నక్క శ్రీనివాస్ యాదవ్, నక్క ఉమేష్ కుమార్ యాదవ్, గుండాల గోవర్ధన్ లు మర్యాదపూర్వకంగా కలిసి భగవద్గీతను అందజేశారు. ఈ సందర్భంగా నక్క సోదరులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని దానికి అనుగుణంగా వచ్చే బడ్జెట్ సమావేశాలలో అత్యధిక నిధులు కేటాయించి ప్రోత్సహించాలని కోరారు. అన్ని ప్రభుత్వ



పాటశాలలో పూర్తి స్థాయి మౌలిక వసతులతో పాటు, సబ్జెక్ట్ కు ఒక టీచర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తండా తండాకు బడులు తెరవాలన్న ఆశయం గొప్పదని, ఆ ఆశయం నెరవేరుటలో ఆచరణాత్మకంగా అడుగులు వేయాలని దీనికి మీ సూచన అవసరమన్నారు. మా ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తగు ప్రోత్సాహం అందించడమే కాకుండా మౌలిక సదుపాయాలు కూడా కల్పిస్తున్నామని గుర్తు చేశారు.

# నాసిక్‌లోని ఓ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం

## పెద్ద ఎత్తున ఎగిసిపడ్డ మంటలు

నాసిక్,ఫిబ్రవరి2, వెలుతురు: మహారాష్ట్రలోని నాసిక్‌లో ఓ ప్రైవేటు ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో కార్మికులు భయంతో పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేస్తున్నారు. ముసల్గావ్ సిన్నార్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఉన్న ఆదిమా ఆర్గానిక్స్ ఫ్యాక్టరీలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో మొత్తం 12 మంది ఉద్యోగులు పనిలో ఉన్నారు. అదృష్టవశాత్తు ఫ్యాక్టరీలోని కార్మికులకు ఎటువంటి గాయాలు లేకుండా సురక్షితంగా బయటపడినట్లు తెలుస్తోంది. పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడడంతో ఐదు ఫైరింజన్లు మంటలను అదుపు చేస్తున్నాయి. మంటలు ఎగిసిపడడంతో పెద్ద ఎత్తున పేలుళ్లు జరిగినట్లు సమాచారం. దీంతో సమీప ప్రాంత ప్రజలు భయాందోళనతో పరుగులు తీశారు. సంఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





# జిహెచ్ఎంసి ఎంటమాలజీ అవుట్సోర్సింగ్ కార్మికుల సమావేశం

హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 02: శుక్రవారం రోజున జిహెచ్ఎంసి ఎంటమాలజీ అవుట్సోర్సింగ్ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆకుల శ్రీనివాస్ రైల్వే మరియు పిఎస్యుల ఔట్సోర్సింగ్ కార్మిక సంఘం జాతీయ అ దీక్షిత వహించగా ఈ సమావేశానికి గౌరవనీ యులు ఆచార్య కోదండరాం గారు హాజరై కార్మికుల యొక్క ఆకాంక్షల ప్రభుత్వాన్ని ఏర్పరచుకున్న మనం చట్టాలను అమలు చేసే విధంగా యాజమాన్యులతో కలిసి పనిచేసి ప్రభుత్వం ద్వారా అందవలసినటువంటి, మరియు ప్రభుత్వం ద్వారా పొందవలసినటువంటి లబ్ధి నీ సాధించుకుందామని పిలుపునిచ్చారు కార్యక్రమం అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ కోదండరాం సార్ వెంట నడుస్తూ సారు చెప్పిన ప్రణాళిక అమలు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెద్దామని ప్రకటిస్తూ తీర్మానాలను ఆమోదింప చేశారు.

# ఇండియా కూటమి 2024 ఎన్నికల వరకే...

## అసెంబ్లీ ఎన్నికలకు దీంతో సంబంధం లేదు

## కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ వెల్లడి

కోల్‌కతా,ఫిబ్రవరి2వెలుతురు: 'ఇండియా' కూటమి 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి ఉద్దేశించినది మాత్రమేనని, ఆయా రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు వర్తించదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ తెలిపారు. 27 పార్టీలతో ఏర్పడిన 'ఇండియా' కూటమి పూర్తి మనుగడలో ఉందని, కలిసికట్టుగానే లోక్‌సభ ఎన్నికలకు వెళ్తుందని చెప్పారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్ర రాజకీయ కార్యక్రమం కానప్పటికీ పార్టీకి కచ్చితంగా ప్రయోజనం చేకూరుతుందని ధీమా వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్, ఎన్‌సీపీ, శివసేన యూబీటీ కలిసే అసెంబ్లీ ఎన్నికలకు వెళ్తాయని, ఇతర రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం 'ఇండియా' కూటమి పార్టీల మధ్యం



ఎలాంటి పొత్తు ఉండదని పశ్చిమబెంగాల్ లోని బిర్భూమ్ జిల్లా రామ్‌పుర్‌హాట్‌లో శుక్రవారంనాడు జరిగిన మీడియా సమావేశంలో జైరామ్ రమేష్ తెలిపారు. బీజేపీకి ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ ఎన్నడూ సహకరించని దేశంలోని ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్యానికి ముప్పు పొంచి ఉందని, వాటిని పరిరక్షించేందుకు బీజేపీని ఓడించాల్సిన అవసరం ఉందని చెప్పారు. భారత్ జోడో యాత్ర ఎన్నికల ప్రచార దృష్టితో చేపట్టినది కాదని రాహుల్ గాంధీ మొదట్నించి చెబుతున్నారని, అయితే రాహుల్ యాత్ర కాంగ్రెస్‌కు కొత్త శక్తి, పార్టీ పటిష్టకు దోహదమవుతుందని అన్నారు. రాహుల్ యాత్రను సిద్ధాంతాల మధ్య పోరుగా ఆయన అభివర్ణించారు. మణిపూర్ నుంచి ప్రారంభించిన యాత్ర పలు రాష్ట్రాల మీదుగా మార్చి 20న మహారాష్ట్రకు చేరుకుని అక్కడే ముగుస్తుందని, సమాజంలోని అన్ని వర్గాల నుంచి న్యాయ్ యాత్రకు భారీ స్పందన వస్తోందని చెప్పారు.

# బిజెపికి ఇదే చివరి బడ్జెట్

## ఇక మళ్లీ ఆ పార్టీ అధికారంలోకి రావడం కల్ల

## కాంగ్రెస్‌కు కూడా అధికారంలోకి రాదు

## మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు

కోల్‌కతా,ఫిబ్రవరి, వెలుతురు: లోక్‌సభలో కేంద్రం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ భాజపా సర్కార్ అంతిమ బడ్జెట్ గా పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ పేర్కొన్నారు. తమ రాష్ట్రానికి రావాల్సిన బకాయిలను కేంద్రం నిలిపివేసిందని ఆరోపిస్తూ కోల్‌కతాలో నిర్వహించిన నిరసన ప్రదర్శనలో దీదీ పాల్గొన్నారు. వివిధ సామాజిక సంక్షేమ పథకాల కోసం కేంద్రం నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2011లో తమ ప్రభుత్వం తొలిసారి అధికారం చేపట్టినప్పటినుంచి.. కేంద్రం నిధులు ఎలా వినియోగించిందన్న పత్రాలను సమర్పించామని మమత చెప్పారు. 'మేం అధికారంలోకి రాకముందు.. వామపక్ష ప్రభుత్వ పాలనలో జరిగిన దానికి మేం ఎందుకు బాధ్యత వహించాలి?' అని ఆమె ప్రశ్నించారు.

అంతకుముందు డా. బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన దీదీ.. తన పార్టీ నేతలతో కలిసి మైదాన్ ప్రాంతంలో నిరసన కొనసాగించారు. ఇదిలావుంటే పశ్చిమబెంగాల్‌లో ఒంటరిగానే పోటీ చేస్తామంటూ ప్రకటించిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ తాజాగా లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచే స్థానాలపై కూడా అనుమానాలు వ్యక్తం చేశారు. 300 సీట్లలో కనీసం 40 స్థానాలు కూడా గెలుస్తారో లేదో కూడా



అనుమానమేనంటూ వ్యాఖ్యానించారు. బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో శుక్రవారంనాడు జరిగిన బహిరంగ సభలో మమత ఈ వ్యాఖ్యలు చేశారు. 300 సీట్లలో పోటీ చేయమని కాంగ్రెస్‌కు చెప్పా. వాళ్లు వినలేదు. ఇప్పుడు ముస్లిం ఓటర్ల కోసం రాష్ట్రానికి (బెంగాల్) రెక్కలు కట్టుకుని వచ్చారు. 300 సీట్లలో కాంగ్రెస్ పోటీ చేస్తే కనీసం 40 స్థానాలైనా గెలుచుకుంటుందో లేదో అనుమానమే. ఇక్కడ రెండు సీట్లు (లోక్‌సభ) ఇస్తామని ఆఫర్ చేశాను. కానీ వాళ్లు మరిన్ని కావాలని అడిగారు. అప్పుడు ఒకే మాట చెప్పాను. 42 సీట్లలో పోటీ చేయమని అన్నాను. తోసిపుచ్చారు. అప్పట్నించి వాళ్లతో మాటలు జరిపిందే లేదు' అని మమత తెలిపారు. భారత్ జోడో న్యాయ్ యాత్ర' కోసం పశ్చిమబెంగాల్‌లోకి కాంగ్రెస్ అడుగుపెట్టినా 'ఇండియా' కూటమి భాగస్వామిగా తనకు కనీస సమచారం ఇవ్వలేదని, ప్రభుత్వ యంత్రాంగం నుంచే తనకు ఆ విషయం తెలిసిన మమత చెప్పారు. ర్యాలీ సజావుగా సాగేలా చూడాలని డెరిక్ ఒబ్రెయిన్‌ను కోరారని, అలాంటప్పుడు బెంగాల్ రావాల్సిన అవసరం ఏముందని నిలదీశారు.

ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో బీజేపీని గెలవాలని కాంగ్రెస్‌కు మమతా బెనర్జీ సవాలు విసిరారు. చేతనైతే గతంలో కోల్పోయిన వారణాసి నియోజకవర్గంలో బీజేపీని ఓడించాలన్నారు. 'మణిపూర్ మంటల్లో తగులబడుతున్నప్పుడు మీరెక్కడున్నారు? మేము ఒక టీమ్‌ను పంపాం. అక్కడ మహిళను వివస్త్రగా నడిపించారు. 200 చర్చిలు తగులబెట్టారు. ఇప్పుడు వాళ్లు టీ దుకాణాల దగ్గర ఫొటోషూట్స్‌లో పాల్గొంటున్నారు. వాళ్లు వలస పక్షులు' అంటూ కాంగ్రెస్‌పై మమత నిప్పులు చెరిగారు.

# విదేశీ విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట : కేంద్రమంత్రి జైశంకర్ వెల్లడి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి2, వెలుతురు: విదేశాల్లో చదువుకునే భారత విద్యార్థుల సంక్షేమానికే ప్రాధాన్యతనిస్తామని కేంద్రం స్పష్టం చేసింది. విదేశీ యూనివర్సిటీల్లో చదువుకునే భారత విద్యార్థులను సమీప భారత ఎంబసీలు, కాన్సులేట్లలో రిజిస్టర్ చేసుకోవాలని కోరుతున్నామని కేంద్రం వెల్లడించింది. రిజిస్టర్ చేసుకున్న విద్యార్థులతో నిత్యం భారత రాయబార కార్యాలయం సంప్రదింపులు జరుపుతోంది. యూనివర్సిటీలను, అక్కడి భారతీయ సమూహాలను ఏంబసీ ఉన్నతాధికారులు తరచుగా కలుస్తున్నారని కేంద్రం తెలిపింది.

పార్లమెంటులో తెలుగుదేశం పార్టీ ఎంపీ గల్లా జయదేవ్ ప్రశ్నకు విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డా.సుబ్రహ్మణ్యం జైశంకర్ సమాధానమిస్తూ.. విదేశాల్లో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను వీలైనంత వేగంగా పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని కేంద్రం వెల్లడించింది. వివిధ మార్గాల్లో తమ సమస్యలు చెప్పుకునేందుకు ఎంఏడీఏడీ పోర్టర్ ఏర్పాటు చేశామని తెలిపింది. ఫోన్ కాల్, ఈ-మెయిల్, సోషల్ మీడియా, నేరుగా వాక్-ఇన్ విధానాల్లో విద్యార్థులు సంప్రదించే వెసులుబాటు ఉంటుందని వెల్లడించింది.

విద్యార్థులు చదువుకుంటున్న దేశాల్లో సంక్షోభాలు, విపత్తులు, యుద్ధాలు సంభవించినప్పుడు వారిని భారత్‌కు తీసుకొచ్చేందుకు ఎయిర్‌లిఫ్ట్ రెస్క్యూ ఆపరేషన్లు చేపట్టామని వెల్లడించింది. ఆపరేషన్ గంగ, ఆపరేషన్ అజయ్ వంటివి కొన్ని ఉదాహరణలు అని కేంద్రం తెలిపింది. గత మూడేళ్లలో 23,906 మంది విద్యార్థులను వెనక్కి తీసుకొచ్చామని పేర్కొంది. 2018 నుంచి ఇప్పటి వరకూ విదేశాల్లో చదువుకుంటున్న 403 మంది భారత విద్యార్థులు మృతి చెందినట్టు తమ వద్ద గణాంకాలు చెబుతున్నాయని తెలిపింది. అత్యధిక మరణాలు కెనడా (91), యూకే (48), రష్యా (40), యుఎస్ఏ (36), ఆస్ట్రేలియా (35) దేశాల్లో సంభవించాయని వెల్లడించింది

సెల్ : 9391990991
వరికుప్పల గణేష్
దస్తావేజు లేఖరి
స్థిరాస్థుల రిజిస్ట్రేషన్ సలహా కేంద్రం
ధరణి పోర్టల్, టి- యాప్ ఫోలియో, ప్రాక్లిన్ చలాన్ ఆన్‌లైన్ చేయబడును.
అన్ని రకముల అగ్రిమెంట్స్ చేయబడును
సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ దగ్గర, సూర్యాపేట - 508213
ఇండ్లు, ప్లాట్స్, వ్యవసాయ భూములు అమ్మిపెట్టబడును & కొనిపెట్టబడును.

ICONIC INFRA GROUP లో
మార్కెటింగ్ సిబ్బంది కావలను
CMM, MM, AGM, DGM, GM
Opportunity for Everyone
You Work, We Support
విజయవాడ,నాగార్జున సాగర్,శ్రీశైలం హైవే మార్కెటింగ్ చేయుటకు
రిటైర్డ్ ఉద్యోగులు,LIC ఏజెంట్లు, నిరుద్యోగ యువతి యువకులు,ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
S.వీరస్వామి గౌడ్: 9032698211

# కాంగ్రెస్ సిద్ధాంతాలను విభేదించేవారు వెళ్లినా ఫర్వాలేదు

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ వ్యాఖ్యలు

**కోల్‌కతా,ఫిబ్రవరి2వెలుతురు:** కాంగ్రెస్ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఉండేవారు తమ పార్టీలో నుంచి వెళ్లిపోయినా తమకు ఎటువంటి ఇబ్బంది లేదని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. శుక్రవారం రాహుల్ గాంధీ తాను చేపట్టిన 'భారత్ జోడో న్యాయ యాత్ర'లో భాగంగా పశ్చిమ బెంగాల్‌లో 'డిజిటల్ మీడియా వారియర్స్' కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అస్సాంలో కాంగ్రెస్ పార్టీ పతనం, ఆ రాష్ట్ర సీఎం హిమంత బిశ్వ శర్మ



గురించి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ.. హిమంత, మిలింద్ దేవరా వంటి వ్యక్తులు కాంగ్రెస్‌కు విడిచిపెట్టాలకున్నానని తెలిపారు. వారు పార్టీ నుంచి వెళ్లిపోవటం వల్ల ఇబ్బంది ఏం లేదన్నారు. వారి పార్టీ మార్పు సరైందేనని తెలిపారు. హిమంత విచిత్రమైన రాజకీయనాయుడని.. అతని వంటి వ్యక్తి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు సరిపోడని అన్నారు. అతను ముస్లింలపై చేసిన వ్యాఖ్యలు అందుకు నిదర్శనమని తెలిపారు. తాను రక్షించాలనుకుంటున్న విలువలకు అతని వ్యాఖ్యలు చాలా వ్యతిరేకమని చెప్పారు. ఇటీవల అస్సాం సీఎం హిమంత, రాహుల్ గాంధీ.. తీవ్రమైన విమర్శ, ప్రతివిమర్శలకు దిగిన విషయం తెలిసిందే. రాహుల్ 'భారత్ జోడో న్యాయ యాత్ర' ద్వారా అస్సాంలో అలజడి సృష్టించాలని చూశారని విమర్శించారు. దీంతో అత్యంత అవినీతిపరుడైన సీఎం.. హిమంత అని రాహుల్ గాంధీ మండిపడ్డ విషయం తెలిసిందే. ఇటీవల మహారాష్ట్రలో కీలక నేత అయిన మిలింద్ దేవరా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనలో చేరిన విషయం తెలిసిందే. ముంబై సౌత్ నియోజకవర్గానికి సంబంధించి.. ఇండియా కూటమి సీట్ల పంపకాల్లో అసంతృప్తికి గురై పార్టీ మారిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన విలువలు లేని అటువంటి నేతలు వెళ్లిపోవటం అనేది ప్రతిపక్ష ఇండియా కూటమిపై కూడా ఎటువంటి ప్రభావం పడదని రాహుల్ గాంధీ తెలిపారు.

# ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

**హైదరాబాద్,ఫిబ్రవరి2, వెలుతురు:** ప్రియుడితో కలిసి భర్తను హత మార్చింది భార్య. హైదరాబాద్ లోని జవహర్ నగర్ లో గత కొంతకాలంగా భర్త స్వామి, భార్య కావ్య నివాసముంటున్నారు. ఈ క్రమంలోనే ఓ కారు డ్రైవర్ తో అక్రమసంబంధం పెట్టుకున్న కావ్య.. ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసింది. అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని.. భర్తను కిరాతకంగా చంపింది. పథకం ప్రకారం భర్తను ప్రియుడితో కలిసి కిడ్నాప్ చేసి నిజామబాద్ లో చంపింది భార్య. అనంతరం భర్త మృతదేహంను జవహర్ నగర్ తీసుకువచ్చి అటవీ ప్రాంతంలో కాల్చివేశారు.గత కొంతకాలం నుంచి లావిష్ లైఫ్ కు అలవాటు పడ్డ కావ్య.. కారు డ్రైవర్ ప్రణయ్ తో అక్రమసంబంధం పెట్టుకుంది. అంతేకాకుండా.. లోన్ యాప్ ద్వారా రూ.8 లక్షలు తీసుకొని ప్రియుడుకి ఇచ్చింది. అయితే.. ప్రియుడితో కలిసి చెట్టపట్టాలు వేసుకొని తిరుగుతున్న భార్యను చూసి భర్త స్వామి వార్నింగ్ ఇచ్చాడు. అయితే.. వారు అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను చంపేందుకు ప్లాన్ చేసుకున్నారు.పథకం ప్రకారమే భర్తను ప్రియుడితోపాటు నిజామాబాద్ కు పంపించింది భార్య కావ్య. అయితే కారులో ప్రయాణిస్తుండగా.. భర్త స్వామి నిద్రపోతున్న సమయంలో ప్రియుడు కత్తితో పొడిచి చంపాడు. అనంతరం మృతదేహాన్ని కారు డిక్కీలో పెట్టుకొని ఒకరోజు పాటు తిరిగాడు ప్రియుడు. ఆ తర్వాత.. స్వామి మృతదేహాన్ని జవహర్ నగర్ దగ్గరకు తీసుకువచ్చి కాల్చివేశాడు. కాగా.. వారం రోజుల క్రితం గుర్తుతెలియని మృతదేహంను పోలీసులు రికవరీ చేసుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఢిల్లీలో బీజేపీ- ఆప్ పార్టీల ధర్నాలు..


## రోడ్లపై భారీగా ట్రాఫిక్ జామ్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి2 వెలుతురు:** దేశ రాజధాని ఢిల్లీలో ఒక వైపు అధికార పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీ, మరో వైపు బీజేపీ శ్రేణులు ఆందోళనలు చేయడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పాడింది. చండీగఢ్‌లో జరిగిన మేయర్ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ బీజేపీ ప్రధాన కార్యాలయం వెలుపల ఆప్ నిరసన తెలుపుతుంది. అదే సమయంలో అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వ అవినీతికి వ్యతిరేకంగా ఆప్ ప్రధాన కార్యాలయం దగ్గర భారతీయ జనతా పార్టీ శ్రేణులు నిరసన తెలియజేస్తున్నారు. రెండు పార్టీల ప్రధాన కార్యాలయం పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మార్గ్‌లో ఉంది. ఈ రెండు పార్టీ ఆఫీసుల దగ్గర పటిష్ట ఏర్పాట్లు చేశామని పోలీసు అధికారులు తెలిపారు.దీంతో ఢిల్లీలో ఆప్, బీజేపీల ప్రదర్శన కారణంగా సెంట్రల్ ఢిల్లీతో పాటు రాజధానిలోని పలు ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఈ నిరసనలను దృష్టిలో ఉంచుకుని ఢిల్లీ పోలీసులు బారికేడ్లు వేసి పలు రహదారులను మూసి వేశారు. దీంతో ప్రత్యామ్నాయ మార్గాల్లో వాహనాల రద్దీ పెరగడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. డీఎన్‌డిలో కూడా భారీ ట్రాఫిక్ జామ్ కావడంతో రింగురోడ్డుపై వాహనాలు బారులు తీరుతున్నాయి. ఇక, రింగ్ రోడ్డులో రెండు చోట్ల పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసినట్లు ట్రాఫిక్ సౌత్ వెస్ట్ ఏసీపీ తెలిపారు. ట్రాఫిక్ కు నియంత్రించేందుకు తగిన భద్రతా ఏర్పాట్లు చేశామని పోలీసులు తెలిపారు. ఇప్పటికే అదనపు సిబ్బందిని నియమించారు.అయితే, మంగళవారం నాడు చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. ఈ విజయంతో ఆమ్ ఆద్మీ, కాంగ్రెస్ పార్టీలకు గట్టి షాక్ తగిలింది. దీంతో కేజ్రీవాల్ ప్రభుత్వ అవినీతికి వ్యతిరేకంగా బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా, ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత రాంవీర్ సింగ్ బిధూరి తదితరులు నిరసన తెలియజేస్తున్నారు.

# ఎన్నికల బరిలో బండ్ల గణేశ్..!

## మల్కాజ్‌గిరి ఎంపీ టిక్కెట్ కోసం దరఖాస్తు..

**హైదరాబాద్,ఫిబ్రవరి2 వెలుతురు:** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు సినీ నిర్మాత బండ్ల గణేష్ సిద్ధమయ్యారు. కాంగ్రెస్ నుంచి ఎంపీగా పోటీ చేయాలని భావిస్తున్నారు. మల్కాజిగిరి టిక్కెట్ కోసం బండ్ల గణేశ్ దరఖాస్తు చేసుకున్నారు. అయితే మల్కాజిగిరి స్థానం కోసం మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్ కూడా దరఖాస్తు చేసుకున్నారు.అలాగే కాంగ్రెస్ నుంచి చాలామంది ఎంపీ టిక్కెట్ కోసం దరఖాస్తులు చేసుకున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని ఖమ్మం నుంచి పోటీ చేయాలని యోచనలో ఉన్నారు. ఆమె తరఫున అనుచరులు గాంధీ భవన్‌లో ఎంపీ టిక్కెట్ కు దరఖాస్తు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ అదే స్థానాన్ని



ఆశిస్తున్నారు. ఖమ్మం ఎంపీ సీటు కోసం వీహెచ్ దరఖాస్తు చేశారు. భువనగిరి ఎంపీ స్థానానికి పీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్‌రెడ్డి దరఖాస్తు చేశారు. పీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్, కె.నగేశ్ కూడా ఎంపీ టిక్కెట్ల కోసం దరఖాస్తు చేశారు. నాగర్ కర్నూల్ స్థానాన్ని మాజీ ఎంపీ మంద జగన్నాథం ఆశిస్తున్నారు. నిజామాబాద్ ఎంపీ సీటు కోసం మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, వరంగల్ టిక్కెట్ కోసం న్యాయవాది చల్లూరి మధు దరఖాస్తు చేసుకున్నారు.

# హేమంత్‌కో న్యాయం..జగన్‌కో న్యాయమా?

## జగన్ అవినీతి ముందు సోరెన్ అవినీతి
## ఇన్ని అవినీతి కేసులు ఉన్నా జగన్‌పై చర్య తీసుకోరా
## ఇడి జగన్ కేసులపై ఎందుకు దృష్టి సారించడం లేదు
## ఘాటుగా ప్రశ్నించిన టిడిపి నేత వర్ల రామయ్య

**అమరావతి,ఫిబ్రవరి2 వెలుతురు:** జార్ఖండ్ సిఎం విషయంలో వ్యవహరించినంతగా ఎపి సిఎం జగన్ విషయంలో ఎందుకు ఇడి చర్యలు తీసుకోవడం లేదని టిడిపి ప్రశ్నించింది. ఒక్కొక్కరికి ఒక్కో న్యాయమా అని ప్రశ్నించింది. 8 ఎకరాల పొలం అన్యాక్రాంతం చేశాడని ఝార్ఖండ్ సీఎంను అరెస్టు చేసినప్పుడు అంతకుమించి అవినీతికి పాల్పడ్డ జగన్‌పై చర్యలు ఉండవా అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్‌ను ప్రశ్నించారు. 11సీబీఐ ఛార్జిషీట్లు, 5 ఈడీ కేసులు, రూ. 43 వేల కోట్లు అవినీతికి పాల్పడినట్లు సాక్ష్యాలున్న సీఎం జగన్ ను ఎందుకు అరెస్టు చేయరని ఆయన నిలదీశారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో వర్ల రామయ్య మీడియాతో మాట్లాడారు. ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ చూపు ఎందుకు జగన్మోహన్ రెడ్డి వైపు పడడంలేదని వర్ల రామయ్య ప్రశ్నించారు. జగన్ ది విపరీతమైన, విచిత్రమైన మనస్తత్వం. ప్రతిపక్షాలు, పత్రికలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, హేతువాదులు అడిగిన ప్రశ్నలకు జగన్ ఏనాడూ సమాధానం చెప్పలేదు. మేం ఏదైనా అడిగితే కాదు అని ఆయన గాని, ఆయన అనుయాయులు గానీ చెప్పరు. జగన్ తన తండ్రి ముఖ్యమంత్రిత్వాన్ని అడ్డు పెట్టుకొని రూ.43 వేల కోట్లు దోచుకున్నారని సీబీఐ జగన్ పై 11 ఛార్జిషీట్లు వేసింది. ఈ ఛార్జిషీట్లు రికార్డు పరంగా నమోదయ్యాయి. కోర్టు వీటిని పరిగణనలోకి తీసుకొంది. అన్నింటికి కేలెండర్ నెంబర్ ఇచ్చారు. విచారణ జరగబోయే సమయంలో 31.03.2012న ఛార్జిషీట్లు వేశారు. జగన్ పై ఛార్జిషీట్లు వేసి 11 సంవత్సరాలైంది. ఆయన పై ఉన్న కేసుల విచారణ ఎందుకో ఆగిపోయింది. ఎందుకు ఆగిపోయిందో ప్రస్తుతం సుప్రీం కోర్టులో విచారణ జరుగుతోందన్నారు. జగన్మోహన్ రెడ్డి తన తండ్రి ముఖ్యమంత్రిత్వాన్ని అడ్డం పెట్టుకొని రూ.43 వేల కోట్లు కొట్టేసినట్లు సీబీఐ చెప్పకనే చెప్పింది. అదే సమయంలో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ 5 కేసులు నమోదు చేసి ఛార్జిషీట్లు వేశారు రూ.2 వేల కోట్ల పైచిలుకు ఆస్తులు స్వాధీన పరచుకున్నారు. 8 ఎకరాల పొలం బిట్లు బిట్లుగా 10, 15 సెంట్లు చేసి అన్యాక్రాంతం చేశాడని ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ ను ముఖ్యమంత్రి పదవిలో ఉండగానే ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ అరెస్టు చేశారు. అప్పటికప్పుడు ఆయన చేత సీఎం పదవికి రాజీనామా చేయించారు. సెంట్రల్ జైలుకు పంపారు. ఈ విషయంలో ఎన్ ఫోర్స్ మెంట్ శాఖను నేను అభినందిస్తున్నాను. ఇందులో భాగంగానే మ సీఎం జగన్ వైపు కూడా ఒక సారి చూడాలి. నేరం చేసినవాడు ఎంతటివారైనా చట్టం వదలదని దీని ద్వారా అవగతమైంది. 11సీబీఐ ఛార్జిషీట్లు, 5 ఈడీ కేసులు, రూ. 43 వేల కోట్లు అవినీతికి పాల్పడ్డారు, 2 వేల కోట్ల పైచిలుకు సాక్ష్యాలున్న సీఎం జగన్ ను ఎందుకు వదిలేశారు? 4 సంవత్సరాల 10 నెలలుగా జగన్ సీఎంగా ఉన్నారు, అంతకు



ముందు ప్రతిపక్ష నేతగా ఉన్నారు. ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ చూపు ఎందుకు జగన్మోహన్ రెడ్డి వైపు పడడంలేదు? ఎన్ ఫోర్స్ మెంట్ చూపు పడని సేఫ్ ప్లేస్ లో జగన్ ఉన్నారా? దీనికి ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2004లో తండ్రి ముఖ్యమంత్రి కాకముందు జగన్ ఆస్తులు 2.12 కోట్లు అన్నారు. 2009 ఎన్నికల అఫిడెవిట్ లో తన ఆస్తి రూ.77 కోట్ల 40 లక్షలకు ఎలా ఎగబాకింది? నాలుగు సంవత్సరాల్లో ఇది అనితర సాధ్యమా? ఏ ప్రశ్నలకు జగన్ సమాధానం చెప్పరు. గతంలో హైదరాబాద్ లో ఉన్నప్పుడు టీడీపీ కార్యాలయం నుండి రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శిగా కూడా ఇదే ప్రశ్నలు పలు దఫాలుగా అడగడం జరిగింది. వ్యాపారం చేసినట్లుగానో, కాయా కష్టం చేసినట్లుగానో, కంపెనీలు నడిపినట్లుగానో చెప్పాలిగదా! రూ. 77 కోట్లు ఎలా వచ్చిందో చప్పడట.. ఆస్తులొచ్చాయట.. ఎలా వచ్చాయో చెప్పరట.. ఇది పద్ధతేనా? మౌనం అర్ధాంగికారమా? మీ మౌనం శిక్షార్హం కాదా? అవినీతి చేసి సంపాదించిన డబ్బు అని నేనంటే అది అంగీకరించినట్లు కాదా? మీరు శిక్షకు అర్హులేకదా? ఇటువంటి ముఖ్యమంత్రి మనకు అవరమా? నేనడిగిన ప్రశ్నలకు సమాధానం ప్పకపోతే ప్రజా క్షేత్రంలో జగన్ తప్పుడు మనిషేగా? అతి కొద్ది కాలంలోనే జగన్ దేశంలోనే అత్యంత ధనవంతుడిగా ఎలా రూపాంతరం చెందారని ప్రశ్నించారు. 29 ఎకరాల్లో అమెరికా శ్వేత తలదన్నే సౌధం బెంగళూరులో ఎలా నిర్మించ గలిగారు? జగనన్న విడిచిన బాణం నేడు ఏమైంది? ఎందుకు ఎదురుతిరిగిందో చెప్పగలరా? బాబాయి హత్య కేసులో సీబీఐ విచారణ అడిగిన మీరు, తర్వాత హైకోర్టు నుండి దానిని ఎందుకు వెనక్కి తీసుకున్నారు? కోడికత్తి శీను ను మీ కుట్రలో పావుగా వాడుకొని 5 ఏళ్లుగా రిమాండ్ ఖైదీగా ఎందుకుంచారో చెప్పగలరా? జగన్మోహన్ రెడ్డి విదేశాల్లో కూడా మనీ ల్యాడరింగ్ చేశారని లెటర్స్ ఆఫ్ లేబొరేటరీ 6 దేశాలు వర్జీనియా, మారిషస్, కౌలాలంపూర్ లాంటి 6 దేశాలకు పంపారు. ఈ 6 దేశాల్లో ఈ మనీ ల్యాండరింగ్ జరిగినట్లు సుస్పష్టంగా తేలింది. ఈ విషయంలో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలి. సోరెన్ అవినీతి కనిపించిన ఎన్ ఫోర్స్ మెంట్ కు జగన్ అవినీతి ఎందుకు కనబడలేదు? అంటూ ప్రశ్నలు సంధించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో బడా బడా పారిశ్రామిక వేత్తలకి ప్రభుత్వ పరంగా రాయితీలిచ్చారు. ఎకరం 50 లక్షలు చేసేదాన్ని ఎకరం 50 వేలకు ఇచ్చినట్లు ఆరోపణలున్నాయి. ఇలా వాన్ పిక్ కు 28 వేల ఎకరాలు ఇచ్చినట్లు రికార్డుల్లో ఉన్నాయి. ఈ 28 వేల ఎకరాలు స్వీకరించినవారు జగన్మోహన్ రెడ్డికి జగతి పబ్లికేషన్, సాక్షి పేపర్ లో 8 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడం వాస్తవం కాదా? ప్రపంచ వ్యాప్తంగా పత్రికా రంగం లాభసాటి వ్యాపారం కాదు, జగన్ ముఖ్యమంత్రి కాబట్టి ఆయనకు లాభసాటి అయింది. ఇంతకంటే రుజువులు ఏంకావాలి? కన్నతల్లిని సరిగా చూసుకోనివాడు, ప్టటెడన్నం పెట్టనివాడు పినతల్లికి బంగారు గాజులు పెడతానంటే ఎవరైనా నమ్మగలరా? జగన్ పరిస్థితి ఇందుకు అద్దం పడుతోంది. జగన్ రాజకీయాల్లో ఉండడానికి అనర్హులు. రాజకీయాలకు పనికిరారు. ఎప్పటికైనా జగన్ కేసులపై కోర్టుల్లో తీర్పు వస్తుంది. జగన్ కోర్టు కేసుల్లో హాజరు కావాలని సూచిస్తున్నాను. ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జగన్ పై వెంటనే చర్యలు తీసుకోవాలి. కోడికత్తి కేసులో జగన్ కోర్టుకు వచ్చి సాక్ష్యం చెబితే నిజా నిజాలు బయటపడతాయి. ఇప్పటికైనా జగన్ విపరీతమైన, విచిత్రమైన మనస్తత్వాన్ని వదలి తాము అడిగే ప్రశ్నలకన్నింటికి సమాధానాలు చెప్పాల్సిందిగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

# గన్నవరం ఎమ్మెల్యే వంశీకి కోర్టు షాక్

## నోటీసులకు స్పందించచకపోవడంతో వారెంట్

**విజయవాడ,ఫిబ్రవరి2 వెలుతురు:** గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి విజయవాడ ప్రతినిధుల కోర్టు షాకిచ్చింది. గతంలో ప్రసాదంపాడులో జరిగిన ఓ ఘటనపై కేసు నమోదైంది. అయితే, ఆ కేసుకు సంబంధించి విచారణకు హాజరు కావాలని కోర్టు పలుసార్లు వంశీకి నోటీసులు అందించినా రాకపోవటంతో తాజాగా.. వంశీకి అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రసాదంపాడులోని ఓ పోలింగ్ బూత్ వద్ద జరిగిన ఘటనలో మొత్తం 38 మందిపై పోలీసులు నాలుగు కేసులు నమోదు చేశారు. కేసు విచారణకు కోర్టుకు హాజరుకాకపోవటంతో వారెంట్ ను గత విచారణలోనే న్యాయస్థానం జారీ చేసింది. ఇవాళ్టి విచారణకూ వంశీ హాజరుకాకపోవటంతో వారెంట్ అమలు చేయాలని పోలీసులకు ఆదేశాలించింది.

గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున గెలిచిన వంశీ తర్వాత వైఎస్ఆర్‌సీపీలో చేరారు. టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేష్ తో పాటు ఆయన కుటుంబంపై దారుణమైన వ్యాఖ్యలు చేసి వివాదాస్పదంగా మారారు. అయితే ఆయన ఇటీవలి కాలంలో రాజకీయాల్లో అంత యాక్టివ్ గా లేరు. గత రెండు నెలలుగా ఆయన గన్నవరం నియోజవర్గానికి రాలేదని అనుచరులు చెబుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఆయన రాజకీయాలకు దూరంగా ఉండటంతో ఆయన ఎ÷-లాన్లు




ఏమిటో తెలియక అనుచరులు కూడా కంగారు పడుతున్నారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవసరమైన ఆర్థిక స్థోమత లేనందున పోటీ చేసేందుకు వెనుకడుగు వేస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. 2019 ఎన్నికల్లో వల్లభనేని వంశీ టీడీపీ తరపున పోటీ చేయగా.. వైసీపీ తరపున యార్లగడ్డ వెంకట్రావు పోటీ చేశారు. చాలా స్వల్ప తేడాతో గెలిచిన వంశీ పార్టీ మారిపోవడంతో వెంకట్రావు టీడీపీలో చేరిపోయారు. ఇప్పుడు ఆయన టీడీపీ తరపున పోటీ చేసేందుకు విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఆర్థికంగా కూడా బలమైన నేత కావడంతో వెంకట్రావు నియోజకవర్గం మొత్తం చుట్టేస్తున్నారు. మరో వైపు వైసీపీలో వంశీకి పూర్తి స్థాయిలో సహకారం లభించడం లేదు. ఆయన టీడీపీలో ఉన్నప్పుడు తమపై కేసులు పెట్టి వేధించారని ఎక్కువ మంది వైసీపీ నేతలు ఆయనతో సన్నిహితంగా లేరు. పార్టీ మారినప్పుడు ఆయనతో టీడీపీ నుంచి వెళ్లిన నేతల్లో కూడా కొంత మంది మళ్లీ వెనక్కి వెళ్లిపోయారు.. ఇలా నియోజకవర్గంలో అనేక రకాలుగా గడ్డు పరిస్థితి ఎదుర్కొంటూ ఉండటంతో వంశీ రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. అయన నియోజకవర్గంలో పర్యటించకపోయినా వైసీపీ పెద్దలు .. పట్టించుకోవడం లేదని అంటున్నారు. వంశీ పరిస్థితి బాగోలేదనే గతంలో పార్థసారథిని గన్నవరం నుంచి పోటీ చేయమని అడిగారని అంటున్నారు. అయితే అక్కడ పోటీ చేయడం ఇష్టం లేక పార్థసారథి వైసీపీకి దూరమయ్యారు.

# నాకు ప్రాణభయం ఉంది.. చంపుతామంటూ బెదిరిస్తున్నారు

## సైబర్ క్రైమ్ పోలీసులకు సునీత ఫిర్యాదు

**హైదరాబాద్,ఫిబ్రవరి2 వెలుతురు:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య అనంతరం న్యాయం కోసం కుమార్తె వైఎస్ సునీత చేస్తున్న పోరాటంలో కీలక మలుపు తిరిగింది. తనకు ప్రాణభయం ఉందంటూ ఆమె కోరారు. తండ్రిని చంపిన వారిని కఠినంగా శిక్షించాలంటూ హైకోర్టు, సుప్రీం కోర్టుల చుట్టూ సునీత తిరుగుతున్నారు. వైఎస్ వివేకా హత్య జరిగిన నాటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో బెదిరింపులు వచ్చినప్పటికీ సునీత వెనక్కి తగ్గలేదు. ఇటీవల తన సోదరి వైఎస్ షర్మిలను సునీత కలవడం, ఆమెతో పాటు ఇడుపులపాయకు వెళ్లడం ఏపీ రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఇప్పుడు అసలు విషయం ఏంటంటే.. 'చంపేస్తామంటూ' సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారంటూ సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు సునీత ఫిర్యాదు చేశారు. ఫేస్‌బుక్‌లో అసభ్యకరమైన పోస్టులతో పాటు తనను, వైఎస్ షర్మిలను 'లేపేస్తాం' అనే విధంగా బెదిరిస్తూ పోస్టులు పెడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. 'నా కుటుంబ సభ్యులు రాజకీయాల్లో ఉన్నప్పటికీ నేను నా వ్యక్తిగత జీవితాన్ని గడుపుతున్నాను. గత కొన్ని రోజులుగా వర్రా రవీంద్రారెడ్డి అనే వ్యక్తి తన ఫేస్‌బుక్ పేజీలో నా పైన, నా సోదరి షర్మిలపైన అసభ్యకరమైన పోస్టులు పెడుతున్నాడు. తీవ్ర అభ్యంతరకరమైన, అసహ్యకరమైన రీతిలో పోస్టులు ఉంటున్నాయి. వర్రా రవీంద్రారెడ్డి ఫేస్‌బుక్ పేజీలో మొత్తం షర్మిల, నాపై అనేక




అవమానకరమైన పోస్టులు ఉన్నాయి. వర్రా రవీంద్ర రెడ్డి పరిధి దాటి పోస్టులు పెడుతున్నాడు. వర్రా రవీంద్ర రెడ్డి పెట్టే పోస్టులు మా ప్రతిష్టను దిగజార్చే విధంగా ఉన్నాయి. జనవరి 29న నా సోదరి షర్మిలతో పాటు నేను ఇడుపులపాయ వెళ్లాను. అనంతరం వర్రా రవీందర్ రెడ్డి తన పేజీలో నన్ను చంపేయాలి అని అర్థం వచ్చేట్టు ఒక పోస్ట్ పెట్టాడు. 'అందుకే పెద్దలు అన్నారు శత్రు శేషం ఉండకూడదు లేపేయ్ అన్నాయ్ ఇద్దరినీ ఈ ఎన్నికలకు పనికి వస్తారు' అని ఫేస్‌బుక్‌లో పోస్ట్ పెట్టాడు. నా స్నేహితులు నాకు ఫేస్‌బుక్ లింక్ పంపారు. రవీందర్ రెడ్డి ఫేస్‌బుక్ పోస్టులు భయాందోళనకు గురిచేస్తున్నాయి. నా తండ్రి వివేకానంద రెడ్డి హత్య జరిగినప్పటి నుంచి పోరాటం చేస్తున్నాను. నాకు ప్రాణహాని ఉందని పోలీసులకు, సీబీఐ కూడా ఫిర్యాదు చేశాను. రవీందర్ రెడ్డి ఫేస్‌బుక్ పేజీలో మొత్తం నన్ను షర్మిలను, వైఎస్ విజయమ్మను కించపరుస్తూ పోస్టులు ఉన్నాయి. చంపేస్తామంటూ బెదిరింపులకు గురిచేసేలా పోస్టులు పెట్టే వారిపై తగిన చర్యలు తీసుకోండి' అంటూ వైఎస్ సునీత తన ఫిర్యాదులో పేర్కొన్నారు.డాక్టర్ వైఎస్ సునీత సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశారని సైబర్ క్రైమ్ డీసీపీ శిల్పవల్లి తెలిపారు. తనకు ప్రాణ హాని ఉందని ఫిర్యాదు చేశారన్నారు. ఈ మధ్యకాలంలో కొందరు ఫేస్‌బుక్‌లో చంపుతామని పోస్టులు పెడుతున్నారని ఫిర్యాదు చేశారన్నారు. పోస్టులు పెట్టిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారని.. లేపేస్తాం అని అర్థం వచ్చే విధంగా పోస్టులు ఉన్నాయని సునీత ఫిర్యాదు చేశారని అన్నారు. ఈ తరహా బెదిరింపులు ఎక్కువ అవుతున్నాయని చర్యలు తీసుకోవాల్సిందిగా సునీత కోరినట్లు శిల్పవల్లి వెల్లడించారు.

# మాజీ సిఎం హేమంత్ సోరెన్‌కు సుప్రీంలో చుక్కెదురు

## అరెస్ట్‌పై హైకోర్టును ఆశ్రయించాలని సూచన

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి2 వెలుతురు:**
మనీలాండరింగ్ కేసులో తన అరెస్టును సవాలు చేసిన జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్‌కు సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. ఆయన పిటిషన్‌ను కొట్టివేస్తూ శుక్రవారం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ సందర్భంగా ఈ అంశంలో తాము జోక్యం చేసుకోలేమని, హైకోర్టుకు వెళ్లాలని సూచించింది. మనీలాండరింగ్ కేసులో ఈడీ శుక్రవారం మధ్యాహ్నం ఆయన్ని అరెస్ట్ చేసింది. జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ అధికార దుర్వినియోగానికి పాల్పడి రూ.600 కోట్ల భూకుంభకోణానికి పాల్పడి అక్రమంగా సంపాదించిన డబ్బును విదేశాలకు తరలించినట్లు ఈడీ ఆరోపించింది. ఈ క్రమంలో ఆయనపై కేసు నమోదు చేసింది. అరెస్టు తప్పదని తేలడంతో రాజ్ భవన్‌లో ఆయన రెండు రోజుల క్రితం రాజీనామా చేశారు. అక్కడే ఉన్న ఈడీ అధికారులు ఆయన్ని అరెస్టు చేశారు. తొలుత హైకోర్టును ఆశ్రయించిన హేమంత్.. తరువాత పిటిషన్‌ని



వెనక్కి తీసుకుని సుప్రీం తలుపు తట్టారు.ఆయన పిటిషన్‌పై విచారించిన కోర్టు.. తీర్పు వెలువరించింది. ఈ అంశంపై హైకోర్టును ఆశ్రయించాలని సూచించింది. దీంతో సోరెన్‌కు గట్టి ఎదురు దెబ్బ తగిలినట్లైంది. ఇప్పటికే జేఎంఎం, కాంగ్రెస్‌కు చెందిన 43 మంది ఎమ్మెల్యేలు తమ తదుపరి సీఎంగా మంత్రి చంపయి సోరెన్‌కు మద్దతు తెలిపారు.
శుక్రవారం గవర్నర్ సమక్షంలో సీఎం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలుస్తోంది.

# తమిళనాట మరో ప్రాంతీయపార్టీ

### రాజకీయ అరంగేట్రం చేసిన హీరో విజయ్

### తమిళ వేట్రి కజగమ్ పేరుతో పార్టీ ప్రకటన

**చెన్నై,ఫిబ్రవరి 2 వెలుతురు:** తమిళనాట మరో సినీహీరో రాజకీయరంగ ప్రవేశం చేస్తున్నారు. ఏకంగా పార్టీని ప్రకటించి రాకీయాల్లోకి రాబోతున్నారు. తమిళగ వేట్రి కజగమ్ –టీవీపీ పేరుతో పార్టీని స్థాపిస్తున్నట్లు విజయ్ వెల్లడించారు. ఈ విషయాన్ని హీరో విజయ్ స్వయంగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఈ క్రమంలోనే తమిళగ వేట్రి కజగమ్ పార్టీ నేతలు.. విజయ్‌ని పార్టీ అధినేతగా ఎన్నుకున్నారు. తమిళగ వేట్రి కజగమ్ అంటే తమిళనాడు విజయ పార్టీ అని అర్థం.యితే తాము 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయడం లేదని విజయ్ స్పష్టం చేశారు. అంతే కాకుండా ఈ ఎన్నికల్లో ఏ పార్టీకి మద్దతు ప్రకటించేది లేదని తేల్చి చెప్పారు. ఈ నిర్ణయాన్ని తమ పార్టీ జనరల్ అండ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్నట్లు విజయ్ తెలిపారు. తమిళగ వేట్రి కజగమ్ పార్టీ ముఖ్య ఉద్దేశం 2026 లో తమిళనాడులో జరిగే అసెంబ్లీ ఎన్నికలే అని ఈ నిర్ణయంతో స్పష్టం అవుతోంది. అయితే హీరో విజయ్ పార్టీ పెట్టనున్నట్లు గత కొన్నేళ్లుగా ప్రచారం జరుగుతోంది. ఆ దిశగానే విజయ్ చేసిన కొన్ని ప్రకటనలు, చేసిన పనులు ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి రానున్నారనే వార్తలకు బలం చేకూర్చాయి. కానీ ఆయన మాత్రం ఎక్కడా బహిరంగంగా ప్రకటన చేయలేదు. ఈ క్రమంలోనే ఇటీవల తన అభిమానులు, సన్నిహితులు, ఇతర వర్గాల వారితో విజయ్ వరుస భేటీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే రాజకీయాల్లోకి విజయ్ అరంగేట్రం చేస్తారనే వార్తలు జోరందుకున్నాయి. ఈ క్రమంలోనే విజయ్ తాజాగా పార్టీ పేరును ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారు. రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి..



కొత్తగా పార్టీ పెట్టిన తమిళనాడు ఇళయ దళపతి హీరో విజయ్ దగ్గర ఎంత ఆస్తి ఉంది.. ఎంత డబ్బు ఉంది అనేది ఇప్పుడు చర్చనీయాం శం అయ్యింది. రాజకీయ పార్టీ పెట్టినట్లు ప్రకటించిన వెంటనే.. విజయ్ ఆస్తులు ఎంత అనే ప్రశ్నలను గూగుల్ లో తెగ వెతికేశారు నెటిజన్లు. హీరో విజయ్ ఆస్తులు.. 2023 జనవరి నాటికి.. గూగుల్ లో వివిధ కథనాల ప్రకారం స్థిరాస్తులు 445 కోట్లు.. అంటే ఇళ్లు, పొలాలు, స్థలాలు ఇలా.. స్థిరాస్థిగా ఆయన ఇన్ కం ట్యాక్స్ అధికారులకు చూపించింది 445 కోట్ల రూపాయలు. ఇది గవర్నమెంట్ వ్యాల్యూనే.. మార్కెట్ వ్యాల్యూ ఐదారు ఇంతలు ఉండొచ్చు.. ఇవన్నీ స్థిరాస్తులు.. మరి రాజకీయం చేయటానికి ఈ డబ్బు సరిపోతుందా అంటే.. సరిపోతుందని అభిమానులు అంటున్నారు. సినిమాల్లో రెమ్యునరేషన్ విషయానికి వస్తే.. సౌత్ ఇండియా ఫిల్మ్ ఇండస్ట్రీలోని బిగ్గెస్ట్ స్టార్స్‌లో విజయ్ ఒకరు. రజినీకాంత్, షారుఖ్, అక్షయ్ కుమార్ వంటి నటులకు సమానంగా రెమ్యునరేషన్ అందుకుంటున్నాడు. రీసెంట్‌గా జైలర్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్ డైరెక్షన్‌లో వచ్చిన బీస్ట్ సినిమాకు రూ.100 కోట్లు తీసుకున్నట్లు టాక్. వంశీ పైడిపల్లి తెరకెక్కించిన వారసుడు మూవీకి రూ.150 కోట్ల వరకు రెమ్యునరేషన్ రూపంలో ముట్టినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. విజయ్ ఇప్పటి వరకు 61 చిత్రాలలో నటించి.. ఎన్నో అవార్డ్స్‌తో పాటు పెద్ద ఎత్తున అభిమానులను సొంతం చేసుకున్నారు. విజయ్ కి అంతర్జాతీయ స్థాయిలో డై హార్డ్ ఫ్యాన్స్ ఉన్నారు. ఆయన మూడు తమిళనాడు స్టేట్ ఫిల్మ్ అవార్డ్స్, ఒక కాస్మోపోలిటన్ పురస్కారం, ఎనిమిది విజయ్ పురస్కారాలు, మూడు ఎడిసన్ పురస్కారాలు, రెండు వికటన్ అవార్డులు దక్కించుకున్నాడు. ఇప్పటివరకు తాను ఒప్పుకున్న సినిమాలను పూర్తి చేయాలని తాను నిర్ణయం తీసుకున్నట్లు విజయ్ వెల్లడించారు. అలా చేసినపుడే పార్టీ కార్యక్రమాల కోసం తన పూర్తి సమయాన్ని వెచ్చించే అవకాశం ఉంటుందని.. రాజకీయాల్లో ప్రజలకు సేవ చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. తమిళగ వేట్రి కజగమ్ పార్టీ పెట్టి రాజకీయాల్లోకి రావడం.. తమిళనాడు ప్రజలకు కృతజ్ఞతగా భావిస్తున్నానని తెలిపారు.

తమిళ సినిమాలో తర్వాతి రజినీకాంత్‌గా భావించే విజయ్.. ఇప్పటివరకు 68 సినిమాల్లో నటించారు. అయితే గత దశాబ్ద కాలంగా రాజకీయాల్లోకి రావాలని విజయ్ భావించినట్లు ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ఇందులో భాగంగానే పేదలకు ఉచిత భోజనం, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, లైబ్రరీలు, ట్యూషన్లు, న్యాయ సహాయం వంటి అనేక స్వచ్ఛంద, సంక్షేమ కార్యక్రమాల్లో విజయ్ అభిమాన సంఘాలు పాల్గొంటున్నాయి.

# ప్రజల భాగస్వామ్యంతోనే పర్యావరణ సమతుల్యత

### చిత్తడి నేలల పరిరక్షణకు చర్యలు : కొండా సురేఖ

**రంగారెడ్డి, ఫిబ్రవరి 2 వెలుతురు:**
ప్రభుత్వ కృషికి ప్రజల భాగస్వామ్యం తోడైతేనే పర్యావరణ సమతుల్యత సాధ్యపడుతుందని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.

శుక్రవారం రంగారెడ్డి జిల్లా నెక్నంపూర్ సరస్సు వద్ద నిర్వహించిన 'చిత్తడి నేలల పరిరక్షణ దినోత్సవం వేడుకలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటడంతో పాటు, చిత్తడి నేలలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ఎగ్జిబిషన్ స్టాళ్లను మంత్రి పరిశీలించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ, చిత్తడి నేలల సంరక్షణకు అనుసరించాల్సిన విధానాలపై మంత్రి సురేఖ మాట్లాడారు. పూర్వకాలంలో కాలుష్యం ఉండేది కాదన్నారు. జనాభా పెరుగుతున్నది కొద్దీ ప్రజలు అవగాహన లేమితో బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తుంటంతో కాలుష్యం






పెరుగుతున్నదన్నది పేర్కొన్నారు.


ఎలాస్టిక్ మానవాళి పట్ల శాపంగా మారిందని, సింగిల్ యూజ్ ఎలాస్టిక్ కవర్ల స్థానంలో పేపర్ బ్యాగులను వాడాలని ప్రజలకు మంత్రి పిలుపునిచ్చారు.పాఠశాలల ఉపాధ్యాయులు, యాజమాన్యాలు పర్యావరణ పరిరక్షణ దిశగా విద్యార్థులను ప్రోత్సాహించాలని సూచించారు.

చిత్తడి నేలల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, తెలంగాణ స్టేట్ బయోడైవర్సిటీ బోర్డ్ సెక్రటరీ ఖాళిచరణ్ ఎస్ ఖర్తడే, ఎం. సునీల, శిల్పా శర్మ పాల్గొన్నారు.

# అక్రమంగా గంజాయి తరలిస్తూ పట్టుబడ్డ ఎపి పోలీసులు

### ఇద్దరిని అరెస్ట్ చేసిన తెలంగాణ పోలీసులు

**హైదరాబాద్,ఫిబ్రవరి 2 వెలుతురు:**
తెలంగాణలో డ్రగ్స్, గంజాయి రవాణాను అడ్డుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతోంది. సీఎం రేవంత్ రెడ్డి సైతం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రగ్స్ రవాణాపై ఉక్కుపాదం మోపాలంటూ ఇప్పటికే పోలీసులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో పోలీసులు సోదాలు, తనిఖీలు నిర్వహిస్తూ డ్రగ్స్, గంజాయి రవాణాను అడ్డుకుంటున్నారు. తాజాగా గంజాయిని తరలిస్తూ ఏపీ పోలీసులు పట్టుబడటం కలకలం రేపుతోంది. ఏపీకి చెందిన ఇద్దరు కానిస్టేబుల్స్ గంజాయిని తరలిస్తూ బాలానగర్ టాస్క్ ఫోర్స్ పోలీసుల చేతికి చిక్కారు. గురువారం రాత్రి బాచుపల్లిలో గంజాయి అమ్మడానికి ఇద్దరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నట్లు బాలానగర్ ఎస్వోటీ పోలీసులకు సమాచారం అందింది. దీంతో సోదాలు చేపట్టిన పోలీసులు వాహనాన్ని ఆపి అందులో తనిఖీలు చేశారు. ఈ వాహనంలో 22 కేజీల గంజాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు ఎస్వోటీ పోలీసులు గుర్తించారు. మొత్తం 11 ప్యాకెట్లలో ఈ గంజాయిని ఉంచి తరలిస్తున్నట్లు గుర్తించారు. దీని విలువ సుమారు 8 లక్షల



వరకూ ఉండొచ్చని అంచనా. అయితే గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు.. వాహనంలోని వారిని విచారించగా షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. వాహనంలో గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు కాకినాడలోని మూడో బెటాలియన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్‌గా గుర్తించారు. నిందితులను ఏపీఎస్పీకి చెందిన సాగర్ పట్నాయక్, శ్రీనివాస్ అనే కానిస్టేబుళ్లుగా పోలీసులు తెలిపారు. గంజాయి సరఫరా ద్వారా పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించవచ్చనే ఆశతో.. డ్యూటీకి సెలవుపెట్టి మరీ గంజాయిని అక్రమంగా సరఫరా చేస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఆరోగ్యం బాగాలేదని సెలవుపెట్టి మరీ నర్సీపట్నం నుంచి బాచుపల్లికి గంజాయి తరలించినట్లు విచారణలో వెల్లడైంది. నిందితుల నుంచి మరింత సమాచారం రాబట్టేందుకు పోలీసులు విచారిస్తున్నారు. ఇదే మొదటిసారా లేక ఇంతకుముందు కూడా ఇలా అక్రమంగా రవాణా చేశారా అనే విషయాలను రాబట్టే పనిలో పడ్డారు. మరోవైపు గంజాయిని తరలిస్తూ హైదరాబాద్‌లో ఏపీ పోలీసులు పట్టుబడటంతో ఆంధ్రప్రదేశ్‌లోనూ రాజకీయంగా దుమారం రేపుతోంది. ఈ విషయంపై విపక్షాలు ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పిస్తున్నాయి.ఇద్దరు ఏపీ పోలీసులు.. రహస్యంగా గంజాయి తరలించేందుకు యత్నించి చివరకు తెలంగాణ పోలీసులకు చిక్కడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

# ఎపికి ప్రత్యేకహోదాకు మద్దతు ఇవ్వండి

### ఏచూరి, శరద్ పవార్‌లకు షర్మిల వినతి

### ధర్నాకు అనుమతి లేదన్న ఎపి భవన్ అధికారులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 వెలుతురు:** ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా, విభజన హామీలపై కేంద్రాన్ని నిలదీయాలని ఏపీసిసి చీఫ్ వైఎస్ షర్మిల సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరిని కోరారు. ఈ మేరకు ఢిల్లీలోని సిపిఎం కేంద్ర కార్యాలయంలో ఏచూరీని కలిసిన ఆమె వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ కాంగ్రెస్ నాయకులు కెవిపి రామచంద్రరావు, తులసీరెడ్డి, తదితర నేతలు పాల్గొన్నారు. ప్రత్యేకహోదా, విభజన హామీల గురించి ఎన్సీపీ అధినేత శరద్ పవార్ ను కూడా ఆమె కలిశారు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోసం ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఢిల్లీలో ధర్నాకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా షర్మిల ధర్నా కోసం ఏపీ భవన్‌లో ఏపీ కాంగ్రెస్ నేతలు ఏర్పాట్లు చేపట్టారు. అయితే ఆ ఏర్పాట్లను ఏపీ భవన్ భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. అనుమతి లేకుండా ధర్నా చేయడం కుదరదని వెల్లడించారు. దీంతో అధికారులతో ఏపీ కాంగ్రెస్ నేతలు వాగ్వాదానికి దిగారు. నేటి మధ్యాహ్నం 2 గంటలకు ఏపీ భవన్ వద్ద ధర్నా చేయాలని షర్మిల నిర్ణయించారు. షర్మిలతో పాటు ఏపీ కాంగ్రెస్ నేతలు, శ్రేణులు ధర్నాలో పాల్గొననున్నారు. అయితే ఏపీ భవన్ సిబ్బంది తీరుతో షర్మిల ధర్నాపై ఉత్కంఠ నెలకొంది. కాగా.. ఏపీకి స్పెషల్ స్టేషన్ కోరుతూ ఢిల్లీ గడ్డ మీద ధర్నాకు షర్మిల పూనుకున్నారు. పలు పార్టీల నేతలను కలిసి ప్రత్యేక హోదాకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరుతున్నారు.

శుక్రవారం ఉదయం నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) అధినేత శరద్ పవార్‌తో భేటీ అయ్యారు. అనంతరం ఉదయం 10.30 గంటలకు డీఎంకే ఎంపీ తిరుచి శివను.. మధ్యాహ్నం 12 గంటలకు సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరితో షర్మిల సమావేశమయ్యారు. ఏపీకి ప్రత్యేక హోదా కోసం మద్దతు ఇవ్వాలని ఆయా నేతలను షర్మిల కోరారు.

# శివబాలకృష్ణ బంధువుల పేరుమీద బినామీ లాకర్లు

### గుర్తించి గుట్టువిప్పే పనిలో ఎసిబి

**హైదరాబాద్,ఫిబ్రవరి2వెలుతురు:**
రెరా మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ ఆస్తుల చిట్టాను ఏసీబీ విప్పుతోంది. మూడో రోజు విచారణలో వెలుగులోకి ఆసక్తికర విషయాలు బయటకు వచ్చాయి. శివబాలకృష్ణ భార్య బంధువు భరత్ పేరుపై 3 లాకర్‌లు గుర్తించారు. ఆ మూడు లాకర్‌లను ఓపెన్ చేయనుంది ఏసీబీ. శివబాలకృష్ణ బినామీలకు 2 నెలల క్రితం హోండాసిటీ కార్లను గిఫ్ట్‌గా ఇచ్చినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఈ విషయంపై ఏసీబీ లోతుగా విచారిస్తోంది. వాస్తవానికి కస్టడీలో మొదటి రోజు ఏసీబీ అధికారులకు శివబాలకృష్ణ సహకరించలేదు. దీంతో తమ దగ్గర ఉన్న ఆధారాలను శివబాలకృష్ణ ముందు ఉంచి ప్రశ్నలవర్షం కురిపించింది ఏసీబీ. దీంతో రెండో రోజు శివబాలకృష్ణ నోరు విప్పాడు. అధికారులు అడిగిన ప్రశ్నలకు కొద్దికొద్దిగా సమాధానాలు చెబుతున్నాడు. శివబాలకృష్ణ బినామీలపై ఉన్న




ఆస్తుల గురించి ఆరాతీస్తోంది ఏసీబీ. రెండు ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థల్లో పెట్టుబడులతో పాటు బినామీల పేరు మీద పెద్ద మొత్తంలో ఆస్తులను కూడబెట్టినట్లు గుర్తించారు. శివబాలకృష్ణ ఇంట్లో దొరికిన డాక్యుమెంట్లపై ఆరా తీస్తున్నారు. శివబాలకృష్ణకు చెందిన 8 బ్యాంకు లాకర్లు, ఆయన బినామీలు, పెట్టుబడులపై ఆరా తీస్తోంది ఏసీబీ. ఇల్లీగల్ లేఅవుట్ అనుమతులు, టెక్నికల్ అనుమతులు, రియల్ ఎస్టేట్ సంస్థలకి పర్మిషన్స్ వంటి వాటిపై ఆరా తీస్తోంది. శివబాలకృష్ణకు రెండు ప్రముఖ ఇన్ఫ్రా కంపెనీలతో సంబంధాలు ఉన్నట్లు గుర్తించి వాటిపై ప్రశ్నల వర్షం కురిపిస్తోంది. సత్య / మూర్తితో ఉన్న లింక్స్ పై విచారిస్తోంది. శివ బాల కృష్ణ అవినీతిలో మరో కోణంపై అధికారులు కూపీ లాగుతున్నారు. ఈయన అవినీతి వెనక అధికారి పాత్ర ఉన్నట్లు ంఅః అనుమానం వ్యక్తం చేస్తోంది. దీనికి సంబంధించి వివరాలు సేకరించే పనిలో పడ్డారు దర్యాప్తు సంస్థ అధికారులు.

# దళితబంధు పేరుతో డబ్బులు వసూలు

### మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ఫామ్‌హౌజ్ ముట్టడి

### తమకు న్యాయం చేయాలంటూ బాధితుల ఆందోళన

**జనగామ,ఫిబ్రవరి 2 వెలుతురు:** మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డిపై ప్రజలు ఆందోళనకు దిగారు. తమకు దళితబంధు ఇప్పిస్తామని లక్ష చొప్పున వసూలు చేశారని ఆయన ఫామ్ హౌజ్‌ను ముట్టడంచారు. వివాదాలకు కేరాఫ్‌గా ఉన్న జనగామ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని తాజాగా మరో వివాదం చుట్టుముట్టింది. లోకి ఎంట్రీ ఇచ్చారు. దళితబందు ఇప్పిస్తానని 67 మంది దళితుల నుంచి ముత్తిరెడ్డి లక్ష రూపాయలు తీసుకున్నాడని ఆరోపిస్తూ నర్మెట్ట మండలంలోని ముత్తిరెడ్డి ఫాంహౌస్ ను బాధితులు ముట్టడించారు. జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి .. దళితబంధు ఇప్పిస్తానని చెప్పి డబ్బులు తీసుకుని మోసం చేశారంటూ ఆ నియోజకవర్గానికి చెందిన67మంది బాధితులు ఆరోపించారు. దళితబంధు రానందున తన డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే అనుచరులతో బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ మేరకు నర్మెట్ట మండలంలోని ముత్తిరెడ్డి ఫాం హౌస్ ను బాధితులు ముట్టడించారు. ఒకరిద్దరికే దళితబంధు మంజూరైందని, ఆ డబ్బులు రావాలంటే లక్ష రూపాయిలు తమకు ఇవ్వాలని అప్పటి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి డిమాండ్ చేశారని బాధితులు తెలిపారు. దీంతో తాము నర్మెట్ట మండలంలోని మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ఫాంహౌస్‌ను ముట్టడించారు. బాధితులను పోలీసులు అడ్డుకున్నారు.లిఖిత పూర్వకరంగా ఫిర్యాదుచేస్తే న్యాయం చేస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో బాధితులు ఆందోళనను విరమించారు. అయితే ఇప్పుడు ప్రభుత్వం మారడంతో తనకు దళితబంధు ఇప్పిస్తారా.. అని అడిగితే ప్రభుత్వం మారిందని, మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినప్పుడే తీసుకోవాలని ముత్తిరెడ్డి బదులిచ్చారని తెలిపారు. ఇక దళితబంధు రాదని గ్రహించి తన డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరామని బాధితులు తెలిపారు.

# పార్టీ మారుతానంటూ దుష్ప్రచారం

### మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

**నాగర్‌కర్నూల్,ఫిబ్రవరి 2 వెలుతురు:** తను బీఆర్ఎస్ పార్టీ మారుతున్నట్లు వస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తమని, అదంతా మీడియాలో తప్పుడు ప్రచారమని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాగర్‌కర్నూల్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. నాకు దైవసామానులు కేసీఆర్‌కు చెప్పకుండా నేను ఏ నిర్ణయం తీసుకోను అని స్పష్టం చేశారు.మల్కాజిగిరి పార్లమెంటుకు పోటీ చేయాలని అన్ని పార్టీల వారు అడుగుతున్నారు. ఇదంతా మీడియా సఅష్టించిన గ్లోబల్ ప్రచారం మాత్రమేనని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. నేను ఎప్పుడు ఎక్కడ ఎవరితో పార్టీ మారతానని ఇప్పటివరకు చెప్పలేదని గుర్తు చేశారు. నాకున్న డబ్బులతో పేద ప్రజల బాగు కోసం ఉపయోగిస్తాను కానీ, పార్టీ పనులకు ఉపయోగించనని తెలిపారు. నేను ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధిష్ఠానంతో మాట్లాడినట్టు రుజువు చేస్తే దేనికైనా సిద్ధమేనని సవాల్ విసిరారు.

# ఎపికి ప్రత్యేకహోదా కల్పించాల్సిందే

### లోక్‌సభలో వైసిపి డిమాండ్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 2 వెలుతురు:** ఏపీకి ప్రత్యేక హోదా కల్పించాలని.. విభజన చట్టంలోని హామీలన్నీ నెరవేర్చాలని వైఎస్సార్‌సీపీ ఎంపీ సత్యవతి డిమాండ్ చేశారు. రాష్ట్రపతి ప్రసంగంపై లోక్‌సభ చర్చలో వైఎస్సార్‌సీపీ తరపున ఆమె మాట్లాడారు. నీతి ఆయోగ్ సిఫారసుల మేరకు ఏపీలో జాతీయ ఆహార భద్రత రేషన్ కార్డుల కవరేజ్ పెంచాలని విజ్ఞప్తి చేశారు. తుపాన్లతో ఏపీ తరచూ తీవ్రంగా నష్టపోతోందని, తుపానుల నుంచి ఏపీని ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం శాశ్వత నిధిని ఏర్పాటు చేయాలని ఎంపీ కోరారు. విద్యారంగంలో, సులభతర వాణిజ్యం, మత్స్య రంగంలో ఏపీ నంబర్‌వన్‌గా ఉందని ఎంపీ సత్యవతి పేర్కొన్నారు.

# రథసప్తమికి తిరుమలలో భారీగా ఏర్పాట్లు

### కనువిందు చేయనున్న సూర్యప్రభ, గరుడ వాహన సేవలు

**తిరుమల,ఫిబ్రవరి2 (వెలుతురు):** ఏటా తిరుమలలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. ఇందుకోసం భారీగా ఏర్పాట్లు చేస్తుంటారు. ఈ నెల 16న తిరుమలలో రథసప్తమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహిస్తామని టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి అన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. రథసప్తమి సందర్భంగా శ్రీ మలయప్పస్వామివారు ఒకేరోజు సూర్యప్రభ, చిన్నశేష, గరుడ, హనుమంత, కల్పవృక్ష, సర్వభూపాల, చంద్రప్రభ వాహనాలపై ఆలయ మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిస్తారని చెప్పారు. వాహనసేవలను వీక్షించేందుకు మాఢ వీధుల్లోని గ్యాలరీల్లో వేచి ఉండే భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. హైందవ ధర్మాన్ని, శ్రీవారి వైభవాన్ని మరింతగా వ్యాప్తి చేసేందుకు, మతాంతీకరణకు అడ్డుకట్ట వేసేందుకు, చిన్నవయసు నుంచే పిల్లల్లో మానవతా విలువలను పెంపొందించేందుకు తిరుమల ఆస్థాన మండపంలో ఫిబ్రవరి 3 నుంచి 5 వరకు ధార్మిక సదస్సును నిర్వహించనున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుంచి 57 మంది పీఠాధిపతులు, మఠాధిపతులు విచ్చేయనున్నారని తెలిపారు. పీఠాధిపతులు, మఠాధిపతుల సూచనలు స్వీకరించి మరింతగా ధర్మప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు. శ్రీవారి భక్తులు నకిలీ వెబ్‌సైట్ల కారణంగా మోసపోకూడదని ఈవో సూచించారు. టీటీడీ ఐటీ విభాగం 52 నకిలీ వెబ్‌సైట్లను, 13 నకిలీ మొబైల్ యాప్‌లను గుర్తించిందని, పోలీసులకు కూడా ఫిర్యాదు చేశామని చెప్పారు. టీటీడీ అధికారిక వెబ్‌సైట్ లో మాత్రమే ఆర్జితసేవలు, దర్శనం, విరాళాలు, వసతి బుక్ చేసుకోవాలని భక్తులకు సూచించారు.



# మోసపూరిత హామీలతో అధికారం

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మల్లారెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి 2 వెలుతురు:** కాంగ్రెస్ మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిందని, కేంద్రంలో అధికారంలోకి వస్తే అరు గ్యారేంటీలను అమలు చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి అనడం సిగ్గు చేటని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి అన్నారు. 30 ఏళ్ల నుంచి ఎంతో మంది లీడర్లను చూడవచ్చు కానీ తనలాంటి నాయకుణ్ణి చూడలేదని మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం ఘట్కేసర్ మండలం, చౌదరి గూడలో మేడ్చల్ కృతజ్ఞత సభ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఘట్కేసర్‌లో రైల్వే బ్రిడ్జికి మోక్షం కల్పించామన్నారు. భారత్ జోడో న్యాయ యాత్ర చోడో యాత్ర అయిందని ఎద్దేవా చేశారు. ఇండియా కూటమి నుంచి అందరూ వెళ్ళిపోయారన్నారు. రాష్ట్రంలో 46 వేల చెరువులు నిండు కుండలా ఉన్నాయని, అప్పు చేసి అయినా పేద ప్రజలకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలని సూచించారు. లంకె బిందెలు ఉంటే పంచుకుందామని కాంగ్రెస్ నాయకులు వచ్చారని, అభివృద్ధి చేసినవారిని బొంద పెడతా అంటారా? అని అయ్యారు. కేసులకు భయపడేది లేదని, ప్రజలకు అండగా ఉంటానని మల్లారెడ్డి స్పష్టం చేశారు. దేశంలోనే అతి పెద్ద నియోజక వర్గం మేడ్చల్ అని, కేసీఆర్ ఆశీర్వాదంతో మంత్రిని అయ్యానని, కరోనా సమయంలో ప్రజలందరినీ ఆదుకున్నామని మల్లారెడ్డి పేర్కొన్నారు. 61 గ్రామాల్లో సొంత నిధులతో రోడ్లు వేసామని, 125 ఆలయాలను నిర్మించామని, ఓటు అడుగక ముందే అన్ని హామీలు నెరవేర్చి ఓటు అడిగామని అన్నారు. మేడ్చల్ నియోజకవర్గం ప్రజలకు సేవ చేయడానికే తానున్నానని, రాజకీయాల కోసం, సినిమా డైలాగులు చెప్పడం లేదని మల్లారెడ్డి స్పష్టం చేశారు.

# పుస్తక ప్రదర్శన వేదికకు గద్దర్ పేరు

**హైదరాబాద్,ఫిబ్రవరి2 వెలుతురు:** గద్దర్‌కు పుస్తక ప్రదర్శన కూడా నివాళి అర్పించ బోతున్నది. ఆయన పేరుతో వేదికను ఏర్పాటు చేయబోతోంది. సాహిత్యకారులు, పుస్తక ప్రియులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న పుస్తకాల జాతర మరో వారంలో ప్రారంభం కానుంది. ఎన్టీఆర్ స్టేడియం వేదికగా ఈ నెల 9 నుంచి 19 వరకు 36వ హైదరాబాద్ జాతీయ పుస్తక మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు పుస్తక ప్రదర్శన పోస్టర్‌ను గురువారం విడుదల చేశారు. పుస్తక ప్రదర్శన నిర్వహణకు ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. సొసైటీ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్ మాట్లాడుతూ పుస్తకాల పండుగ ప్రాంగణానికి ప్రజా యుద్ధనౌక గద్దర్ పేరును, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాల వేది కకు ఆధునిక తెలుగు నిఘంటుకర్త ఆచార్య రవ్వా శ్రీహరి పేరు పెట్టనున్నట్లు తెలిపారు. దీంతో ఇప్పుడు గద్దర్ అభిమానులు అభినందిస్తున్నారు.




## 'హీరో హీరోయిన్' ఫస్ట్‌లుక్‌కి భారీ రెస్పాన్స్

హైదరాబాద్ వెలుతురు 02 ఫిబ్రవరి 2024: దివ్యా ఖోస్లా కుమార్ యొక్క తదుపరి తెలుగు, హిందీ చిత్రం ' హీరో హీరోయిన్' , ప్రకటన నాటి నుండే అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. కొన్ని రోజుల క్రితం విడుదలైన ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ కు అపూర్వమైన స్పందన లభించింది. త్వరలోనే పెద్ద స్క్రీన్‌లపై ఈ చిత్రాన్ని చూడటానికి ఆసక్తిని కనబరుస్తున్నారు. మేకర్స్ దివ్య 2 వ లుక్ పోస్టర్‌ను విడుదల చేయడంతో పాటు హైదరాబాద్‌లో ఈ చిత్రం యొక్క మొదటి షెడ్యూల్ షూటింగ్‌ను ప్రారంభించారు.

'టాయిలెట్: ఏక్ ప్రేమ్ కథ,' 'ప్యాడ్‌మాన్,' మరియు 'పరి' వంటి విప్లవాత్మక చిత్రాల రూపకల్పన ద్వారా పేరుగాంచిన ప్రముఖ నిర్మాత ప్రేరణ అరోరా 'హీరో హీరోయిన్,' ఈ తెలుగు-హిందీ చిత్రం రూపొందిస్తున్నారు. సురేష్ కృష్ణ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆన్-స్క్రీన్ రొమాన్స్ నిజ జీవిత ప్రేమగా మారే స్క్రిప్ట్ లేని ప్రయాణాన్ని అన్వేషిస్తుంది.

కొన్ని రోజుల క్రితం సూపర్ గ్లామరస్ దివ్యా ఖోస్లా కుమార్‌తో కూడిన మొదటి పోస్టర్‌ను విడుదల చేయడంతో అభిమానులు మరియు పరిశ్రమలో ఉత్సాహం స్పష్టంగా కనిపించింది! దివ్య యొక్క ఫస్ట్ లుక్ చిక్ మరియు క్లాస్సి దివాను అందించగా, రెండవ పోస్టర్ మనలను మీనా కుమారి మరియు వైజయంతిమాల యుగంలో పూర్తి గాంభీర్యంతో వెనక్కి తీసుకువెళ్లడం ఖాయం, ముగుస్తున్న కథనంతో గ్లామర్‌ను సజావుగా మిళితం చేసే విజువల్ ట్రీట్‌ను వాగ్దానం చేస్తుంది.

దివ్యా ఖోస్లా కుమార్ మాట్లాడుతూ , "ఇది నేను ఇప్పటివరకు పోషించిన అత్యుత్తమ పాత్రలలో ఒకటి. 'హీరో హీరోయిన్' ప్రపంచంలోకి అడుగు పెట్టడం నాలో ఎప్పటికీ నిలిచిపోయే ఆనందకరమైన అనుభవం. ఈ ప్రాజెక్ట్‌లో భాగమైనందుకు నేను థ్రిల్‌గా ఉన్నాను. ఈ చిత్రం మీ మనసును కదిలించే అనేక అంశాలను కలిగి ఉంది "అని అన్నారు.

సినిమా దృశ్యం వెనుక ఉన్న సృజనాత్మక శక్తి ప్రేరణా అరోరా మాట్లాడుతూ "ఇప్పటి వరకు వచ్చిన స్పందన పట్ల సంతోషంగా వున్నాము. ఇది నా హృదయానికి చాలా దగ్గరగా ఉన్న చిత్రం. ఈ ప్రేమ కథ మిమ్మల్ని మీ సీట్ల అంచున నిలబెడుతుంది హామీ ఇస్తున్నాను.
ఈ చిత్రం ఆధునిక ప్రేమ యొక్క వేడుక. నా గత చిత్రాల మాదిరిగానే ఈ చిత్రం కూడా అపూర్వ ఆదరణ పొందుతుందని ఆశిస్తున్నాను" అని అన్నారు.
మరింత సమాచారం కోసం, దయచేసి సంప్రదించండి: శివ చిట్లు: 9849282502

# బలగం తరవాత మరో గ్రామీణ నేపథ్యం

## ప్రజలకు దగ్గరగా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్

యువ నటుడు సుహాస్ ఇంతకు ముందు 'కలర్ ఫోటో' సినిమాతో వచ్చీరాగానే జాతీయ అవార్డు గెలుచుకుంది. తరువాత 'రైటర్ పద్మభూషణ్' అనే సినిమాలో కూడా కథానాయకుడిగా చేసాడు, ఆ సినిమాకి మిశ్రమ స్పందన వచ్చింది, కానీ నిర్మాతకి డబ్బులు వచ్చాయి అన్నారు. ఇప్పుడు అదే సుహాస్ 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఇంతకు ముందు అతని రెండు సినిమాలకి ఇద్దరు కొత్త దర్శకులు పరిచయం అయితే, ఈ సినిమాతో దుష్యంత్ అనే ఇంకో దర్శకుడు పరిచయం అయ్యాడు. ఈ సినిమాకి గీత ఆర్ట్స్ లాంటి పెద్ద సంస్థ వెనకాల నిలుచుంది. ధీరజ్ మొగిలినేని ఈ సినిమాకి నిర్మాత. ప్రముఖ నిర్మాత గీత ఆర్ట్స్ బన్నీ వాస్, దర్శక నిర్మాత వెంకటేష్ మహాలు ఈ సినిమాకి సమర్పకులుగా వున్నారు. ఈ సినిమా కథా నేపథ్యం దర్శకుడు దుశ్యంత్ తన స్వీయ అనుభవాలు, అలాగే తన ఊర్లో జరిగిన కొన్ని నిజ సంఘటనల ఆధారంగా తీశానని విడుదలకి ముందు చెప్పారు. నటి శరణ్య ఇందులో ఇంకో ప్రధాన పాత్ర పోషించింది. ఈ కథ ఒక పీరియడ్ డ్రామా అంటే 2007 ప్రాంతంలో అంబాజిపేట అనే గ్రామంలో జరిగినది. ఆ ఊర్లో పెద్ద మనిషిగా వున్న వెంకట్ (నితిన్ ప్రసన్న), అదే వూర్లో చాలామందికి అప్పులు ఇచ్చి వడ్డీలు వసూలు చేసుకుంటూ ఉంటాడు. ఆలా వూర్లో చాలామందిని తన గుప్పిట్లో పెట్టుకుంటాడు. అతని దగ్గర డబ్బులు తీసుకున్న ఆ ఊరి గ్రామస్థులు కొందరు అతను అసలు డబ్బులు ఎప్పుడు కట్టమంటాడా అని అతనికి భయపడుతూ బతుకుతూ ఉంటారు. అదే గ్రామంలో మల్లి (సుహాస్) తన కులవృత్తిని చేసుకుంటూనే మ్యారేజి బ్యాండులో పని చేస్తుంటాడు. అతను అక్క పద్మ (శరణ్య) కవలలు, పద్మ చదువుకున్నది, అందుకని అదే ఊర్లో వున్న స్కూల్ లో ఉపాధ్యాయురాలిగా పని చేస్తుంటుంది. పద్మకు వుద్యోగం ఇప్పించింది వెంకట్ అని, అతనికి పద్మకి మధ్య ఏదో సంబంధం ఉందని ఊరంతా పుకార్లు నడుస్తుంటాయి. ఇదిలా ఉండగా మల్లి, వెంకట్ చెల్లి లక్ష్మి (శివానీ) ని ప్రేమిస్తాడు, ఆమెకి కూడా మల్లి అంటే ఇష్టం. మల్లి, పద్మ ల పుట్టినరోజు నాడు ఒక సంఘటన జరుగుతుంది, అది ఇంకో సంఘటనకి దారితీస్తుంది. ఇక ఇక్కడ నుండి కథ మొదలవుతుంది. ఆరోజు ఏమైంది, డబ్బు, పరపతి, అధికులం అనుకున్న వెంకట్ ఏమి చేసాడు, అతను చేసిన పనికి మల్లి, పద్మలు ఎలా ప్రతిస్పందించారు, లక్ష్మి, మల్లిల ప్రేమ సఫలం అయిందా, చివరకి ఈ సంఘటనలు అన్నీ ఎటు దారితీసాయి అనేది సినిమా కథ. ఈమధ్య కాలంలో 'బలగం' తరువాత సహజసిద్ధమైన కథతో, సన్నివేశాలతో, తెరమీద నటులు కాకుండా ఆయా పాత్రలు మాత్రమే కనపడే సినిమా ఏదైనా వచ్చింది అంటే అది ఈ 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' మాత్రమే అని చెప్పొచ్చు.




దర్శకుడు దుష్యంత్ ఒక చిన్న సంఘటన ఆధారంగా రాసుకున్న కథ వెండితెర మీద అంతే సహజంగా చూపించడంలో సఫలం అయ్యాడు. ఈ సినిమాతో పరిశ్రమకి ఇంకో కొత్త యువ దర్శకుడు పరిచయం అయ్యాడు అనే చెప్పాలి. సమాజంలో అధికులం, డబ్బు, పరపతి, అహంకారంతో విర్రవీగే ఊరి పెద్దమనిషిగా చెలామణి అయ్యే అతనిని బయపడి బతుకుతున్న ఆ ఊరి ప్రజలు, ఓపిక నశించిపోయి ఎదురుతిరిగే కొంతమంది యువకులు, ఇలాంటి కథలు ఎన్నో గ్రామాల్లో జరిగాయి. విన్నాం కూడా. ఈ 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' కథ కూడా అటువంటిదే, కొత్తదేమీ కాదు, కానీ దర్శకుడు ఈ కథని చాలా సహజంగా కొత్తగా చూపించాడు. ఇది ఒక ప్రేమ కథ అనుకుంటే పొరపాటే, ఒక యువతి తన ఆత్మభిమానం కోసం పోరాటం చేసే కథ. దర్శకుడు ప్రతీ సన్నివేశాన్నీ ఎక్కడ నాన్చకుండా చాలా చక్కగా సహజంగా చూపించాడు. ముఖ్యంగా రెండో సగంలో భావోద్వేగాలు చాలా ఎక్కువగా ఉంటాయి, ప్రేక్షకుల హృదయాల్ని కట్టి పడేస్తాయి. ఇక ఈ సినిమాకి సంగీతం ఇచ్చిన శేఖర్ చంద్ర చాలా అద్భుతమైన నేపధ్య సంగీతం సమకూర్చాడు అనే చెప్పాలి. కొన్ని సన్నివేశాలకి ప్రేక్షకులు చప్పట్లు కొట్టారంటే దానికి ఒక ప్రధాన కారణం శేఖర్ చంద్ర ఇచ్చిన సంగీతం అనే చెప్పాలి. పాటలు, నేపధ్య సంగీతం రెండూ బాగుంటాయి. అలాగే ఛాయాగ్రహణం ఈ సినిమా కథకి అనుగుణంగా ఉంటుంది, ఆ వూరు, ప్రజలు, సన్నివేశాలు సహజంగా కనపడటానికి ఛాయాగ్రహణం ఎంతో ఉపయోగపడింది. పద్మకి రాసిన మాటలు హత్తుకుంటాయి, ఆలోచింపచేస్తాయి. గ్రామీణ వాతావరణంలో వచ్చిన సినిమాలు వున్నా, ఒక మహిళా పాత్రని ఇంత బలంగా చూపించడం ఈమధ్య కాలంలో ఈ సినిమాలోనే చూపించాడు దర్శకుడు. పతాక సన్నివేశాలు కూడా వైవిధ్యంగా ఉంటాయి, ఒకరికొకరు చంపుకోవటం కాదు పరిష్కారం, మనం చంపితే హంతకుడు అంటారు అనే మాటతో బాగా చూపించాడు. 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' సినిమా ఎంతో సహజ సిద్ధంగా, ఎక్కడో ఇలా జరిగే ఉంటుంది అని అనుకునే సంఘటనలతో రాసిన కథ. దర్శకుడు దుష్యంత్ కి పూర్తి మార్కులు, అలాగే నటీనటులు అందరూ ఎంతో సహజంగా నటిస్తూ, ప్రతి సన్నివేశాన్ని ఆకట్టుకునేట్టు చేశారు. ముఖ్యంగా శరణ్య పాత్రకి ఈలలు చెప్పట్లు, సుహాస్ మరో అద్భుతమైన పాత్ర పోషించాడు.

మన చుట్టుపక్కల జరిగే సంఘటనలతో మన తెలుగు కథని, భావోద్వేగమైన సన్నివేశాలతో ఎలా ప్రేక్షకుల మెప్పు పొందాలో చూపించిన సినిమా ఇది.

## తమిళంలో అడుగు పెట్టిన నీహారిక

మెగా ఫ్యామిలీ నుంచి హీరోయిన్ గా వచ్చిన ఒకే ఒక్క నటి నిహారిక కొణిదెల. ఇటీవలే నిహారిక తన భర్త చైతన్యతో విడాకులు తీసుకుంది. విడాకుల తర్వాత నిహారికా చాలా యాక్టవ్ అయ్యింది. సోషల్ మీడియాలో ఈ అమ్మడు రెగ్యులర్ ఫోటోలు షేర్ చేస్తూ.. అభిమానులకు టచ్ లోనే ఉంటుంది. అయితే హీరోయిన్ గా నిహారిక ఎక్కువ సినిమాల్లో నటించలేదు. ఆమె తిరిగి సినిమాల్లో హీరోయిన్ గా నటించాలని మెగా ఫ్యాన్స్ ఎప్పటినుంచో కోరుకుంటున్నారు. ఎట్టకేలకు ఇప్పుడు నిహారిక సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇస్తుంది. దాదాపు ఐదేళ్ల తర్వాత నిహారిక సినిమాలో నటించనుంది. నిహారిక 2016లో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. 'ఒక మనసు' సినిమాతో హీరోయిన్ గా మారింది నిహారిక. ఈ సినిమాలో నాగ శౌర్య హీరోగా నటించాడు. అయితే ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. ఆతర్వాత ఒకటి రెండు సినిమాల్లో నటించింది. మెల్లగా సినిమాలకు దూరమైన ఈ చిన్నది యూట్యూబ్ వీడియోలు చేస్తూ బిజీ అయ్యింది. ఆ తర్వాత నిర్మాణరంగం వైపు అడుగులేసింది. ఇన్నాళ్లకు మళ్లీ నటనతో ఆకట్టుకోవడానికి రెడీ అవుతుంది నిహారిక. తమిళంలో నిహారిక కొత్త సినిమా రెడీ అవుతోంది. ఈ చిత్రానికి 'మద్రాస్కరణ్' అనే టైటిల్ ను ఖరారు చేశారు. మలయాళ నటుడు షేన్ నిగమ్‌తో కలిసి నిహారిక స్క్రీన్‌ను పంచుకుంటుంది. షేన్‌కి ఇదే తొలి తమిళ సినిమా. నిహారికకు ఇది రెండో తమిళ చిత్రం. గతంలో నిహారిక 'ఒరు నల్ల బల్ పాతు సోల్రన్' అనే తమిళ సినిమాలో నటించింది. తాజాగా ఈ సినిమా నుంచి నిహారిక పోస్టర్ ను రిలీజ్ చేశారు.




## ఆర్కే నాయుడు ద 100



మొగలిరేకులు సీరియల్‌లో ఆర్కే నాయుడుగా బుల్లితెర ప్రేక్షకులకు అలరించిన టాలీవుడ్ నటుడు ఆర్కే సాగర్. 'సిద్దార్థ' అనే సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చి, ప్రభాస్ 'మిస్టర్ ఫర్‌ఫెక్ట్', 'షాదీ ముబారక్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక చాలా గ్యాప్ తర్వాత ఆర్కే సాగర్ నటిస్తున్న తాజా చిత్రం 'ద 100' . ఈ సినిమాకు రాఘవ్ ఓంకార్ శశిధర్ దర్శకత్వం వహిస్తున్నాడు. గతంలో దర్శకుడు రాఘవ్ ఓంకార్ డైరెక్ట్ చేసిన ఇండిపెండెంట్ ఫిలిమ్స్ కు చాల అంతర్జాతీయ అవార్డ్స్ వచ్చాయి. ఈ నేపథ్యంలో 'ద 100' సినిమాతో దర్శకుడిగా వెండితెరకు పరిచయం అవుతున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఇక ఈ పోస్టర్ చూస్తుంటే సాగర్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడు. ఈ సినిమాపై దర్శకుడు రాఘవ్ ఓంకార్ మాట్లాడుతూ.. ఈ చిత్రంలో సాగర్ విక్రాంత అనే ఐపిఎస్ అధికారి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలిపాడు. ఇక 'ద 100' చిత్రంలో తన పాత్ర కోసం ఆర్కే సాగర్ ఫిట్నెస్ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు ఈ పోస్టర్ చూస్తే అర్థం అవుతుంది. టైటిల్ పోస్టర్ లో పంచింగ్ హ్యాండ్ ని గమనిస్తే.. ఇది ఒక ఇంట్రెస్టింగ్ కాన్సెప్ట్ తో మంచి యాక్షన్ ఎంతటైనర్ గా రాబోతుందని అర్థమవుతుంది. విక్రాంత్ ఐపిఎస్ పాత్రలో ఆర్కే సాగర్ ఇంప్రెస్ చేయనున్నాడు, ఇదొక ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ అలాగే కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండబోతున్నాయని, ఇంట్రెస్టింగ్ స్క్రీన్ ప్లే తో ఈ సినిమా ఉంటుందని ఈ చిత్రం నిర్మాతలు తెలిపాడు. ఈ సినిమాకు శ్యామ్ కె నాయుడు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. అర్జున్ రెడ్డి, యానిమల్ ఫేమ్ హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు.

## చిరంజీవికి చిన్ని కృష్ణ క్షమాపణలు

టాలీవుడ్ ప్రముఖ సినీ రచయిత చిన్నికృష్ణ.. పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవికి క్షమాపణలు చెప్పారు. 'ఇంద్ర'లాంటి బ్లాక్‌బస్టర్ హిట్ ఇచ్చినా తనను చిరంజీవి ఇంటికి పిలిచి భోజనం కూడా పెట్టలేదని అప్పట్లో చిన్నికృష్ణ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అంతే కాకుండా చిరంజీవిని దుర్భాషలాడుతూ మాట్లాడారు. అయితే తాజాగా ఈ వ్యాఖ్యలపై చిరంజీవికి క్షమాపణలు చెబుతూ ఎమోషనల్ వీడియో విడుదల చేశాడు.



చిరంజీవికి పద్మవిభూషణ్ వచ్చిందని తెలిసి చాలా సంతోషించా. ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపాను. ఈ భూమ్మీద పుట్టిన అందరూ అనను కానీ కొందరు తప్పులు చేస్తారు. తప్పులు మాట్లాడతారు అన్నది నగ్నసత్యం. నా మీద నమ్మకంతో నన్ను పిలిచి ఇంద్ర సినిమా ఇచ్చిన చిరంజీవిగారిని నాకు బ్యాడ్ టైమ్ నడుస్తున్న సమయంలో పేర్లు చెప్పను కానీ కొందరి ప్రభావం వల్ల అన్నయ్యపై పలు వ్యాఖ్యలు చేశాను. నోటికొచ్చినట్లు మాట్లాడాను. ఇష్యూ జరిగినప్పటి నుంచి ఇప్పటిదాకా చిరంజీవిగారికి ఎదుటపడలేదు. ఆయనకు పద్మ విభూషణ్ వచ్చిందని విష్ చేయడానికి ఇంటికివెళితే ఆయన నన్ను రిసీవ్ చేసుకున్న విధానం, నా భార్యబిడ్డలు, వారి బాగోగులు గురించి అడిగిన తీరు చూసి నాలో నేనే బాధ పడ్డాను. 'ఇలాంటి వ్యక్తినా నా నోటితో తప్పుగా మాట్లాడాను' అని నా తప్పు తెలుసుకుని క్షమించమని అన్నయ్యను అడిగాను. ఎంతో ఆప్యాయంగా మాట్లాడారు. అన్నయ్య మనసారా మాట్లాడటమే కాకుండా 'కలిసి పని చేద్దాం.. మంచి కథ చూడు' అన్నారు. ఈసారి మీతో చేయబోయే సినిమా దేశమంతా గుర్తుంచుకునేలా ఉంటుంది అన్నయ్య. అంత గొప్ప కథ రాస్తాను. అంటూ అన్నయ్యకు తెలిపాను. మళ్లీ జన్మంటూ ఉంటే ఆయనకు సోదరుడిగా పుట్టాలని కోరుకుంటున్నాను అంటూ చిన్నికృష్ణ చెప్పుకోచ్చాడు.

# నటి పూనమ్ పాండే హఠాన్మరణం


## గర్భాశయ క్యాన్సర్‌తో మరణించినట్లు వెల్లడి

బాలీవుడ్ మోడల్, హీరోయిన్ పూనమ్‌పాండే శుక్రవారం హఠాన్మరణం చెందారు. కొన్నాళ్లుగా గర్భాశయ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆమె ఉదయం తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆమె సిబ్బంది సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. పూనమ్ మరణించే సమయానికి క్యాన్సర్ ఫైనల్ స్టేజ్‌లో ఉందని, ఉత్తర ప్రదేశలోని తన స్వగృహంలోనే ఆమె కన్ను మూసిందని మేనేజర్ పారుల్ వెల్లడించారు. ఇంటర్ చదువుతుండగా మోడలింగ్‌లోకి వచ్చిన పూనమ్ నషా చిత్రంతో బాలీవుడ్‌కి హీరోయినగా ఎంట్రీ ఇచ్చింది. అర్ధ నగ్న ఫొటోలతో కుర్రకారుకి నిద్ర లేకుండా చేసేది. అందాల ప్రదర్శనే ఆమెను అనేక వివాదాల్లోకి లాగింది. విమర్శలకు గురి చేసింది. హీరోయినగా కంటే ఆమె వివాదాలతోనే ఎక్కువ పాపులారిటీ సంపాదించింది.



గర్భాశయ క్యాన్సర్‌తో పూనమ్ మృతి చెందిందనట్లు పూనమ్ పాండే రియల్ అనే ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వార్త విన్న పూనమ్ అభిమానులు షాక్‌కు గురవుతున్నారు. 'ఈ ఉదయం మాకు చాలా కఠినమైనది. గర్భాశయ క్యాన్సర్‌తో పూనమ్ పాండే మరణించారని తెలియజేయడానికి చాలా బాధపడుతున్నాను. ఈ దుఃఖ సమయంలో ఆమెను గుర్తుచేసుకోవాల్సి ఉంది' అని ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పేర్కొన్నారు. కాన్పూర్‌లో జన్మించిన పూనమ్ పాండే మోడల్‌గా కెరీర్ ప్రారంభించింది. తొలుత ఓ షార్ట్ ఫిల్మ్‌లో నటించి 2013లో 'నషాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టి తొలి చిత్రంతోనే హాట్‌బ్యూటీగా గుర్తింపు తెచ్చుకుంది. హిందీతోపాటు కన్నడ, తెలుగు, బోజ్‌పురి భాషల్లో నటించింది. తెలుగులో మాలిని అండ్ కో చిత్రంలో నటించింది. ఆమె నటించిన చివరి చిత్రం ద జర్నీ ఆఫ్ కర్మ. అయితే సినిమాల కన్నా ఆమె వివాదస్పద వ్యాఖ్యలతోనే ఫేమస్ అయింది. సెమీ న్యూడ్ ఫొటోలతో సోషల్ మీడియాను హీటెక్కించేది. అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠ రోజున జై శ్రీరామ్ అంటూ ఇనస్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది పూనమ్. ఇంటిపై హనుమాన జెండా ఎగురవేసింది. తులసి మొక్క ముందు దీపారాధన చేసిన ఫొటోలను షేర్ చేసింది. అయితే ఆ ఫొటోలో ఆమె కనిపించలేదు. ఆ తదుపరి మూడు రోజుల క్రితం ఓ క్రూజ్ షిప్‌లో తన సిబ్బందితో ప్రయాణిస్తున్న వీడియో షేర్ చేసింది. ఆ వీడియోలో చాలా ఆరోగ్యంగా ఉన్నట్లు కనిపించింది. 2011 వరల్డ్ కప్ సమయంలో ఇండియా గెలిస్తే నగ్న ప్రదర్శన చేస్తానని ఓ వీడియో ద్వారా తెలిపి జనాలకు షాక్ ఇచ్చింది పూనమ్. బీసీసీఐ అందుకు అంగీకరించకపోవడంతో పాటు ఆమెపై మండిపడటంతో వెనకడుగు వేసింది. 2020లో సామ్ బాంబేని పెళ్లి చేసుకుంది. కొన్ని రోజులకే ఇద్దరి మధ్య వివాదాలు తలెత్తాయి. శారీరక, మానసిక వేధింపులకు గురి చేస్తున్నాడని ఓ సందర్భంలో ఆరోపించింది. హనీమూన్ కోసం గోవా వెళ్లిన సందర్భంలో ఇద్దరి మధ్య మరోసారి గొడవ జరగడంతో గోవా పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనపై దాడికి దిగాడని ఫిర్యాదులో పేర్కొంది. తర్వాత ఆమె సామ్‌కు విడాకులిచ్చింది. అప్పటి నుంచి పూనమ్ ఒంటరిగానే ఉంటోంది. 2014లో తన వ్యక్తిగత వెబ్‌సైట్‌లో అసభ్యకర వీడియోలు పోస్ట్ చేసినందుకు గానూ అనేక విమర్శలు ఎదుర్కొంది. 2019లో పూనమ్ బోల్డ్ కంటెంట్, హాట్ ఫొటోలు, వీడియోలతో ఓ యాప్ డెవలప్ చేయించింది. దానిని లాంచ్ చేయడానికి ప్రయత్నించగా అది పాలసీలకు వ్యతిరేకంగా ఉందని గూగుల్ ప్లే స్టోర్‌లో తిరస్కరించింది. ఆ యాప్‌ను కొంతకాలం తన పర్సనల్ వెబ్‌సైట్‌లో ఉంచింది. తర్వాత ఆ సైట్ నుంచి కూడా ఆ కంటెంట్‌ను తొలగించారు. లాక్ డౌన్ సమయంలో కొవిడ్ నిబంధనలను ఉల్లంఘించినందుకు ముంబై పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. కరోనా- లాక్ డౌన్ లో వీధుల్లో తిరగడానికి అనుమతి లేని సమయంలో నిబంధనలు లెక్క చేయకుండా భర్తతో కలిసి వీధుల్లో విహరిస్తుండగా పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. అంతేకాదు సోషల్ మీడియా నుంచి కూడా ఆమెకు విమర్శలు ఎదురయ్యాయి.





# యథారాజా తథా ప్రజా

### జగన్ బాటలో పోలీసులు: లోకేశ్

**అమరావతి,ఫిబ్రవరి2వెలుతురు:** ఆర్థిక నేరాల్లో ఆరితేరిన జగన్ ముఖ్యమంత్రి కావడంతో కొంతమంది పోలీసులు స్మగ్లర్లు, కిడ్నాపర్లు, దొంగలుగా మారుతున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. 22 కిలోల గంజాయితో కాకినాడ ఏపీఎస్పీ 3వ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్, మరో కానిస్టేబుల్ హైదరాబాద్ పోలీసులకు చిక్కడం ఏపీలో పోలీసులే గంజాయి స్మగ్లర్లుగా మారిన దుస్థితిని వెల్లడిస్తోందని ఆయన పేర్కొన్నారు. జగన్ పాలనలో రాష్ట్రంలోని వనరులన్నీ దోపిడీకి గురై అరాచకం రాజ్యమేలుతోందని మండిపడ్డారు. రాజకీయ కక్ష సాధింపుల కోసం జగన్ ఖాకీలను ప్రైవేటు ఫ్యాక్షన్ సైన్యాలుగా వాడటంతో వారికీ నేరాలు అలవాటైపోయాయని ఆయన ఆగ్రహించారు. సీఐడీని కిడ్నాప్‌లు, బెదిరింపులకి పాలకులే వినియోగిస్తుండడంతో తాము ఏం చేసినా అడిగేవారు లేరని పోలీసులు ముఠాలుగా ఏర్పడి స్మగ్లింగ్, కిడ్నాపులకు పాల్పడడం పోలీసు వ్యవస్థ గౌరవాన్ని మంటగలిపిందని పేర్కొన్నారు. కర్నూల్ డీఐజీ ఆఫీసులో ఎస్సైగా పని చేస్తున్న సుజన్ ఓ ముఠాని ఏర్పాటు చేసి ఏపీ సీఐడీ బృందం పేరుతో ఐటీ కంపెనీ యజమానిని కిడ్నాప్ చేసి హైదరాబాద్ పోలీసులకి చిక్కిన ఘటన ఆందోళన కలిగిస్తోందన్నారు. గంజాయి మాఫియాకి ఏపీ సర్కారు పెద్దల అండదండలున్నాయని తెలిసిన పోలీసులు గంజాయి స్మగ్లర్ల అవతారం ఎత్తారని ఎద్దేవ చేశారు.

## ఫాస్టాగ్ కెవైసి నెలాఖరు వరకు పొడిగింపు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి2వెలుతురు:** ఈ – కేవైసీ పూర్తి చేసేందుకు గడువును మరో నెల రోజులు పొడిగిస్తూ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 29




వరకు ఈ ప్రక్రియ పూర్తి చేసేందుకు అనుమతిస్తున్నట్లు తెలిపింది. గడువు తేదీ తర్వాత కేవైసీ చేయని వాటిని డీయాక్టివేట్ చేస్తామని స్పష్టం చేసింది. ఫాస్టాగ్ వెబ్‌సైట్‌తో పాటు నేషనల్ ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ వెబ్‌సైట్ ద్వారా కేవైసీ చేసుకోవచ్చని తెలిపింది. అంతకుముందు జనవరి 31 వరకు గడువు విధించిన సంగతి తెలిసిందే.

## అబ్ కీ బార్, 400 పార్' అంటే ఖర్గే వ్యాఖ్యలు

### వైరల్‌గా మారిన వీడియో

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి2వెలుతురు:** కేంద్ర బడ్జెట్ సమావేశాల్లో భాగంగా శుక్రవారంనాడు పార్లమెంటులో ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. బడ్జెట్‌పై జరుగుతున్న చర్చలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బీజేపీని పరోక్షంగా ప్రస్తావిస్తూ 'అబ్ కీ బార్, 400 పార్' అంటూ వ్యాఖ్యానించడంతో ఒక్కసారిగా అధికార పార్టీ సభ్యుల్లో నవ్వులు వెల్లివిరిసాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం చిరునవ్వులు చిందించారు. ఇందుకు సంబధించిన వీడియో 'క్లిప్'ను బీజేపీ అధికారికి 'ఎక్స్' ఖాతాలో షేర్ చేసింది. దీంతో ఆ వీడియో ఒక్కసారిగా వైరల్ అవుతోంది.మీకు 330-334 సీట్లతో మెజారిటీ ఉంది. ఈసారి, అది 400కు పైనే కావొచ్చు' అంటూ ఖర్గే పేర్కొనడం ఈ వీడియో క్లిప్‌లో కనిపిస్తోంది. 2019లో 303 సీట్లు గెలుచుకున్న బీజేపీ 2024 లోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్లకు పైగా గెలుచుకోవాలని టా÷-గ్గ్ం÷ట్‌గా పెట్టుకుంది. ఎన్డీయే ప్రభుత్వం సాధించిన విజయాలను హైలైట్ చేస్తూ ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా ఇప్పటికే ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## మీడియాను మేనేజ్ చేయడంలో బాబు : వైవి

**విశాఖపట్నం,ఫిబ్రవరి2 వెలుతురు:** వ్యవస్థలను మేనేజ్ చేయడంలో చంద్రబాబు దిట్ట అంటూ వైఎస్సార్‌సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తప్పుడు రాతలతోబాబు అనుకూల పత్రిక పబ్బం గడుపుతున్నాడని మండిపడ్డారు. మార్గదర్శి కేసు విచారణ జరిగితే శిక్ష తప్పదని రామోజీ భయపడుతున్నాడని వ్యాఖ్యానించారు. విచారిస్తే బెడ్ మీద పడుకొని యాక్టింగ్ చేస్తారంటూ ఎద్దేవా చేశారు. న్యాయస్థానంపై తమకు నమ్మకం ఉందని వైవీ సుబ్బారెడ్డి అన్నారు. కాగా, సుప్రీంకోర్టులో మార్గదర్శికి బిగ్ షాక్ తగిలింది. మార్గదర్శి చిట్‌ఫండ్స్‌కు సంబంధించిన కేసులను తెలంగాణకు బదిలీ చేయాలన్న అభ్యర్థనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఏపీలో నమోదైన కేసులను బదిలీ చేయడానికి తగిన కారణాలేవీ కనిపించడం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## భారత్ జోడో యాత్రతో ఉపయోగం లేదు

### వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ వ్యాఖ్యలు

**కోల్‌కతా,ఫిబ్రవరి2 వెలుతురు:**
దేశవ్యాప్తంగా వాడీవేడిగా పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన వాతావరణం నెలకొన్న ప్రస్తుత సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో న్యాయ యాత్ర' వల్ల ఉపయోగం లేదని ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ విమర్శలు గుప్పించారు. శుక్రవారం ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రశాంత్ కిషోర్ రాహుల్ యాత్రపై స్పందించారు. రాహుల్



గాంధీ యాత్ర తనకు ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఇలా యాత్ర చేయమని ఏ ఎన్నికల వ్యూహకర్త చెప్పారని విమర్శించారు. ఢిల్లీలోని కేంద్ర పార్టీ కార్యాలయంలో ఉండాల్సిన రాహుల్.. ఎన్నికల సమయంలో ఇలా యాత్ర చేయటం ఒక చెత్త నిర్ణయమని అన్నారు. ఈ సమయంలో యాత్ర చేపట్టడం సరికాదన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు సుమారు ఆరు నెలల ముందు ఇటువంటి యాత్ర నిర్వహించాల్సి ఉండేదన్నారు. యాత్ర కాకుండా.. బహిరంగ సభలు, అభ్యర్థుల ఎంపిక ఖరారు, భాగస్వామ్య పక్షాలు కలుపుకుపోవటం, ఎన్నికల కోసం వనరుల సేకరణ, రోజువారి సమస్యల పరిష్కారాలు కసరత్తు చేయాల్సిందన్నారు. కానీ యాత్ర చేయటంలో లాజిక్ ఏం లేదన్నారు.
ప్రస్తుతం ఢిల్లీలోని కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం, క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి. కానీ, యాత్ర చేయమని సలహా ఇచ్చింది ఎవరని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష 'ఇండియా కూటమి'లో నితీష్ కుమార్ వంటి కీలక నేతలు చేజారుతూ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేలో చేరుతుంటే.. రాహుల్ గాంధీ మాత్రం ఈశాన్య భారతంలో యాత్రలో ఉన్నారని ఎద్దేవా చేశారు.దేశంలోని పలు ప్రాంతాల్లో పర్యటించటం కొంతమేరకు మంచిదే అయినప్పటికీ ఢిల్లీలోకి కాంగ్రెస్ కేంద్ర కార్యాలయాన్ని వదలటం తెలివైన పని కాదని అన్నారు. రాహుల్ ఇటువంటి చెత్త సలహాలు ఎవరు ఇస్తున్నారో తనకు తెలియటం లేదని అన్నారు. జనవరి 14న మణిపూర్ ప్రారంభమైన రాహుల్ గాంధీ 'భారత్ జోడో న్యాయ యాత్ర' మణిపూర్‌లో పారంభమై.. మార్చి 20న ముంబైలో ముగియనుంది. ప్రస్తుతం యాత్ర పశ్చిమ బెంగాల్‌లో కొనసాగుతోంది.

# పదేళ్లయినా హోదాలేదు..ప్యాకేజీ రాలేదు

### విభజన హామీలను నెరవేర్చడంలో విఫలం

### ఢిల్లీ ఎపి భవన్ వద్ద షర్మిల ధర్నా

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి2వెలుతురు:**
ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన హామీల అమలులో కేంద్రం పూర్తిగా విఫలం అయ్యిందని వైఎస్ షర్మిల విమర్శించారు. ప్రత్యేకహోదా కోరుతూ ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల దిల్లీలో దీక్ష చేపట్టారు. ఏపీ భవన్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట రాష్ట్ర కాంగ్రెస్ నేతలతో కలిసి దీక్ష చేశారు. ఈ సందర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడారు. 'ఏపీకి పదేళ్ల పాటు ప్రత్యేక హోదా కొనసాగిస్తామన్నారు. తిరుపతిలో జరిగిన సభలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ మాట చెప్పారు. విభజన చట్టంలోని హామీలను ఎందుకు ఇప్పటికీ నెరవేర్చలేదు' అని ప్రశ్నించారు. 'దుగరాజపట్నం పోర్టు నిర్మిస్తామన్నారు. సీమాంధ్రను స్వర్ణాంధ్ర చేస్తామని ప్రధాని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రజలకు మాటిచ్చారు. ఇచ్చిన హామీలన్నీ ఏమయ్యాయని కాంగ్రెస్ పార్టీ, ఏపీ ప్రజల తరఫున నేను అడుగుతున్నా. ఇవాళ రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిపోయింది. కేవలం ఓటు బ్యాంకు కోసం ఏవేవో మాయమాటలు చెప్పి.. వాటిలో ఏ ఒక్కటీ నెరవేర్చలేదు. చివరకు విశాఖ స్టీల్‌ను ప్రైవేటీకరించాలని ప్రయత్నిస్తూ మరోసారి ఏపీ ప్రజలకు ద్రోహం చేయాలని చూస్తున్నారు' అని షర్మిల విమర్శించారు.




'ఏపీలో.. భాజపా ఒక్క ఎంపీ, ఒక్క ఎమ్మెల్యే స్థానంలో గెలవలేదు. అయినా ఆ పార్టీయే రాష్ట్రంలో రాజ్యమేలుతోంది. సీఎం జగన్ భాజపాకు గులాంగిరి చేస్తున్నారు. ఏపీ ప్రజలను మోదీకి బానిసలుగా చేసే ప్రయత్నం జరుగుతోంది. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట తప్పితే ద్రోహం చేసిన వారు అవుతారు. కచ్చితంగా ఈ విషయంలో ప్రజలకు మీరు సమాధానం చెప్పాలి. కేంద్రంలో ఉన్న భాజపా ఏపీ ప్రజలను పట్టించుకోవడం లేదు. అయినప్పటికీ వైకాపా ఎంపీలు ఏమీ చేయలేకపోతున్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఎంత ముఖ్యమో అందరికీ తెలుసు. అయినా సరే అన్ని అంశాల్లో భాజపాకే మద్దతు ప్రకటిస్తున్నారు. మీ మధ్య ఉన్న ఒప్పందం ఏమిటో ప్రజలకు చెప్పాలి' అని షర్మిల డిమాండ్ చేశారు.

# అయోధ్య రాముడికి కానుకల వెల్లువ

### వెండి చీపురు బహుకరించిన భక్తబృందం

**అయోధ్య,ఫిబ్రవరి2వెలుతురు:** బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ అనంతరం ఆలయానికి కానుకలు వెలువెత్తుతున్నాయి. తాజాగా ఓ భక్త బృందం వెండి చీపురును కానుకగా ఇచ్చింది. గర్భగుడిని శుభ్రపరిచేందుకు రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టుకు అఖిల్ భారతీయ మాంగ్ సమాజ్‌కు చెందిన రామభక్తులు 1.75 కిలోల వెండి చీపురును కానుకగా అందజేశారు.అయోధ్య రామ మందిర ప్రతిష్ఠాపన తర్వాత, రాముడి దర్శనం కోసం భక్తులు నిరంతరం వేల సంఖ్యలో ఆలయానికి చేరుకుంటున్నారు. రోజకు 3, 4 లక్షల మంది భక్తులు అయోధ్యకు చేరుకుని రాముల వారిని దర్శించుకుంటున్నారని ఆలయ అధికారులు చెబుతున్నారు. మరికొందరు భక్తులు రామాలయానికి చేరుకుని కానుకలు సమర్పించి భావోద్వేగానికి గురవుతున్నారు. భక్త సమాఖ్య బహుకరించారు. చీపురు పైభాగంలో లక్ష్మీదేవి ఉంటుంది. ఈ చీపురు తయారు చేయడానికి 11 రోజులు పట్టిందని చెప్పారు. రామాలయానికి వచ్చిన భక్తులు ఈ చీపురుతో గర్భగుడిని శుభ్రం చేయాలని కోరారు. వెండి చీపురుతో అయోధ్యకు చేరుకున్న భక్తులు జనవరి 22 ప్రారంభోత్సవ వేడుక రోజు రద్దీని తట్టుకోవడం కష్టమని ఆ తరువాతి రోజుల్లో స్వామి వారికి బహుకరించారు. చీపురు లక్ష్మీదేవి స్వరూపమని, అందుకే అఖిల భారతీయ మాంగ్ సమాజ్ వెండి చీపురును శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టుకు బహూకరించిందన్నారు. చీపురు చుట్టూ అందమైన చెక్కడాలు ఉన్నాయి, చీపురులో 108 వెండి కడ్డీలు అమర్చారు. ఆలయాన్ని శుభ్రంచేసేందుకు వీలుగా రూపొందించారు. కాగా దీని బరువు 1.751 కిలోలు అని తయారు చేయించిన వారు వివరించారు.. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.



రామమందిరానికి వెండి చీపురుని కానుకగా ఇచ్చారు. అఖిల్ భారతీయ మాంగ్ సమాజ్ సభ్యులు రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు 1.75 కిలోల బరువున్న వెండి చీపురును

# ఆసక్తికరంగా నెల్లూరు రాజకీయం

### నెల్లూరు సిటీలో అనిల్ స్థానంపై చర్చ

### వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని దింపుతారన్న ప్రచారం

**నెల్లూరు,ఫిబ్రవరి2, వెలుతురు:** ఎపిలో సిఎం జగన్ అభ్యర్థుల మార్పుతో చేస్తున్న కసరత్తు ఏ మేరకు ఫలిస్తుందన్న ఎన్నికల్లో వచ్చే ఫలితాలతోనే అంచనావేయగలం. అయితే అభ్యర్థులను మార్చకపోవడం వల్లనే ఓటమి పాలయ్యామన్న తెలంగాణ అనుభవాన్ని జగన్ బాగా వంటబట్టించుకుని ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో అనేకమంది ఎమ్మెల్యేల సీట్లను మార్చారు. అలాగే ఎంపి సీట్లను మారుస్తున్నారు. జిల్లాలకు జిల్లాలను మార్చేస్తున్నారు. ఈ క్రమంలో చేస్తున్న విన్యాసాలతో అనేకమంది పార్టీని వీడిపోతున్నారు. కొందరు ఎదురుతిరుగుతున్నారు. తాజాగా మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్‌ను నెల్లూరు నుంచి నరసరావుపేట ఎంపి స్థానానికి మార్చారు. అలాగే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఒంగోలుకు షిఫ్ట్ చేశారు. అనిల్ కుమార్ యాదవ్ నెల్లూరు సిటీ నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా కూడా పనిచేశారు.. అయితే ఈ ఎన్నికల్లో నరసారావుపేట ఎంపీగా బరిలోకి దిగబోతున్నారు. ఇటీవల వైసీపీ ప్రకటించిన జాబితాతో ఇది తేలిపోయింది. ఇప్పుడు నెల్లూరులో అనిల్ స్థానంలో ఎవరు పోటీ చేయబోతున్నారు..? సీఎం జగన్ రెడ్డి మనసులో ఎవరున్నారనే చర్చ నెల్లూరు సిటీలో జరుగుతున్నది. ఇక్కడ్నుంచి పోటీ చేయడానికి ఎవరెవరు రంగం సిద్ధం చేసుకున్నారు..? జగన్ పరిశీలనలో ఎవరెవరున్నారు..అన్నది ఆసక్తిగా మారింది. నెల్లూరు సిటీలో మొదట్నుంచీ రెడ్డి సామాజిక వర్గానిదే పైచేయి. 1972 నుంచీ ఇక్కడ ఆ సామాజిక వర్గానిదే పెత్తనం. 2014, 2019 ఎన్నికల్లో మాత్రమే సీన్ మారింది. వైసీపీ తరపున రెండుసార్లు అనిల్ కుమార్ యాదవ్ పోటీచేసి గెలుపొందారు. బీసీ సామాజిక వర్గం, యూత్‌లో మంచి



ఫాలోయింగ్ ఉండటంతో దీన్ని క్యాష్ చేసుకున్న జగన్ రెండు పర్యాయాలు సీటిచ్చి అనిల్‌ను గెలిపించుకున్నారు కానీ.. 2024లో మాత్రం పరిస్థితి లేదని తెలుస్తోంది. ఎలాగో గెలిచే సీటే కదా అని అతిగా ఆలోచించి అనిల్‌కు స్థానం చలనం చేసిందో లేకుంటే.. మరొకటి ఆశించి హైకమాండ్ ముందుకెళ్లిందో తెలియట్లేదు. ఈసారి టీడీపీ తరఫున మాజీ మంత్రి నారాయణ పోటీచేస్తున్నారు. ఇక వైసీపీ నుంచి ఎవరు బరిలోకి దిగుతున్నారన్నది పెద్ద ప్రశ్నార్థకంగా మారింది. అనిల్‌ను అధిష్టానం సైడ్ చేయడంతో పక్కా సీటు తమదేనని టీడీపీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వైసీపీ ఓడిపోయే మొదటి సీటు సిటీయేనని సోషల్ మీడియాలో పెద్ద చర్చే నడుస్తోంది. నారాయణ.. ఆర్థికంగా, రాజకీయంగా అంతకుమించి మంచి పేరున్న వ్యక్తి. దీంతో ఇక్కడ్నుంచి ఎవర్ని బరిలోకి దింపితే బాగుంటుందని వైసీపీ హైకమాండ్ సర్వేలు చేయించిందని అంటున్నారు. ఇవన్నీ నిశితంగా పరిశీలించిన తర్వాత రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వాలని జగన్ నిర్ణయించారని ప్రచారం సాగుతోంది. రాజ్యసభ సభ్యుడిగా ఉన్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి భార్య వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేరును జగన్ రెడ్డి పరిశీలిస్తున్నట్లు సమాచారం. వేమిరెడ్డి కుటుంబానికి జిల్లాలో కాస్తో కూస్తో పేరుండటం, సేవా కార్యక్రమాలతో ప్రజల్లో ఉండటం, ఆర్థిక నేపథ్యాన్ని పరిగణనలోనికి తీసుకుని ఆమెకు టికెట్ కేటాయించడానికి హైకమాండ్ రంగం సిద్ధం చేసిందని అంటున్నారు. ఎందుకంటే.. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాజ్యసభ పదవీకాలం రెండు, మూడు నెలల్లో ముగియనుంది. ఆయన నెల్లూరు లోక్‌సభ నుంచి పోటీచేస్తున్నారు. దీంతో అదే పార్లమెంట్ పరిధిలోకి వచ్చే నెల్లూరు సిటీ నుంచి ప్రశాంతిని నిలబెడితే గెలుపు అవకాశాలు మెండుగా ఉన్నాయని అధిష్టానం యోచిస్తోందని ప్రచారం సాగుతోంది.

# ఎన్నికల ముందు నిరుద్యోగులకు టోపీ

### డిఎస్సీ పేరుతో మరోమారు వంచన

### నియామకాలపై ఐదేళ్లుగా కాలయాపన

**అమరావతి,ఫిబ్రవరి2 వెలుతురు:**
ఎన్నికల ముందు డీఎస్సీని వంటి ఉద్యోగాల కల్పనపై ఇప్పుడు సర్వత్రా విమర్శలు వస్తున్నాయి,. ఇదంతా జగన్ ఎన్నికల ఎత్తుగడగా విమర్శలు చేస్తున్నారు. తాము అధికారంలోకి రాకమునుపు, చంద్రబాబు ఏలుబడిలో రాష్ట్రం ఉన్నప్పుడు- ఉద్యోగ, నిరుద్యోగ బృందాల ఆకట్టుకునేలా జగన్ ప్రకటన చేశారు రాష్ట్రంలో 23 వేల ఉపాధ్యాయ ఖాళీలు ఉండగా, వాటిని భర్తీ చేయకుండా చంద్రబాబు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నలు గుప్పించారు. తాము అధికారంలోకి వచ్చీ రాగానే మెగా డీఎస్సీని ప్రకటించి, అటు పాఠశాల విద్యను, ఇటు ఉపాధ్యాయ అభ్యర్థుల జీవితాలను ఉద్ధరిస్తామని హామీలు గుప్పించారు. కానీ, పీఠం ఎక్కాక ఆ విషయం పూర్తిగా మర్చిపోయారు. ఎన్నికల ఢంకా మోగనున్న నేపథ్యంలో బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఎంపిక ప్రక్రియను ప్రకటించింది. మొత్తం 6,100 పోస్టులను భర్తీ చేస్తామని, దశల వారీగా టెట్, ఆ తదుపరి డీఎస్సీ నిర్వహిస్తామని, ఒకట్రెండు రోజుల్లోనే నోటిఫికేషన్ వెలువరిస్తామని తెలిపింది. ఎన్నేళ్లుగానో ఎదురుచూస్తున్న ఉపాధ్యాయ అభ్యర్థులకు ఈ వార్త గొప్ప ఉత్సాహాన్ని కలిగించాలి. కానీ, అందుకు బదులు భారీ ఆశల మీద నీళ్లు కుమ్మరించిన నిరాశా భావన వారిని ఆవరించింది. అభ్యర్థుల ఆశలకు తగ్గట్టుగా కాక అధికార పార్టీ ఎన్నికల అవసరాలకు తగ్గట్టుగా, తూతూమంత్రంగా ఈ ప్రకటన ఉండటమే అందుకు కారణం.ఏదో ఒక విధంగా నిరుద్యోగులను మభ్యపెట్టటమే జగన్ ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తోంది. అదే సమయంలో 2025 జూన్ నుంచి అంతర్జాతీయ స్థాయి బోధన అందిస్తున్నామంటూ ఇంటర్నేషనల్ బాకలారియట్ (ఐబి) ప్రతినిధులతో ఒప్పందం చేసుకోవడం ప్రభుత్వ విద్యారంగం లోకి ప్రయివేటును చొప్పించటమే అవుతుంది. ఇప్పటికే బైజూస్‌తో ఒప్పందం ఉండనే ఉంది. ఒకవైపు ప్రభుత్వ ఉపా



ధ్యాయులను కుదించటం, మరోవైపు ప్రభుత్వ విద్యాసంస్థల్లోకి కార్పొరేట్లను చొప్పించటం ఆందోళన కలిగించే అంశం. వివిధ వృత్తివిద్యల్లో శిక్షణ పొందిన వారు, ఉన్నత విద్యార్హతలు ఉన్నవారూ అందుకు తగిన ఉద్యోగాల్లో చేరి, స్థిరపడాలనుకోవడం సహజం. కానీ, అందరికీ, అన్నిటికీ సచివాలయ ఉద్యోగ కల్పనే గొప్ప ఘనతగా రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోంది. గ్రామ సచివాలయాల్లో లక్షా 34 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకుంటోంది. గతేడాది జరిగిన వైజాగ్ సమ్మిట్లో 13 లక్షల కోట్ల పెట్టుబడులతో, 6 లక్షల ఉద్యోగాలను కల్పించే 340 ఒప్పందాలు జరిగాయని సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రే అప్పట్లో గొప్పగా చెప్పారు. ఏడాది కాలం గడిచినా అందులో నాలుగో వంతు అయినా అమల్లోకి రాలేదు. ఒకపక్క పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు ఎదురు చూస్తున్నప్పుడు చేయాల్సింది చేయకుండా తాము చేసిందే గొప్పన్నట్టు టాం టాం వేసుకోవడం అర్థరహితం, మోసపూరిత అని నిరుద్యోగులు విమర్శలు చేస్తున్నారు. పాఠశాల విద్యలో పెను మార్పులు తెస్తున్నామంటూ హడావిడి చేయటం నిత్యకృత్యంగా పెట్టుకున్నారు. విలీనం పేరుతో వేలాది పాఠశాలలను మూసేసి, పోస్టులను కుదించారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన, పాఠశాలలకు హంగులూ అలంకరణ ? ఇత్యాది అంశాలపై ప్రచారార్భాటం చేశారు. బోధనకు అవసరమైన పోస్టుల భర్తీని మాత్రం సంపూర్ణంగా విస్మరించారు. దీంతో, ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఐదారు లక్షల మంది ఉపాధ్యాయ అభ్యర్థు లకు మరో ఐదేళ్ల వయసు మీరింది. ప్రభుత్వ ఉద్యోగం పొందగలమన్న ఆత్మవిశ్వాసం వారిలో రోజురోజుకూ సన్నగిల్లుతోంది. ఈ దశలో ప్రభుత్వం ఉన్న ఖాళీలను దాచిపెట్టి, కంటితుడుపు చర్యగా పోస్టుల భర్తీని ప్రకటించటం నిరుద్యోగులను మోసగించటమే! పైగా చంద్ర బాబు హయాంలో మొదలు పెట్టిన అరకొర జీతపు రెండేళ్ల అప్రంటిస్ పద్ధతిని మళ్లీ తీసుకురావడం మరీ అన్యాయం. ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల పోరాటంతో 2010లో రద్దు చేయబడ్డ ఆ విధానాన్ని మళ్లీ అమలు చేయబూనటం ఘోరం. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పిన మోడీ, ప్రతి ఏటా జనవరిలో జాబ్ కేలండరు అని ఊరించిన జగనూ మాట మీద నిలబడలేక పోయారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com